RNI NO.TELTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

జనంసాక్షి

www.janamsakshi.org

గురువారం 20.03.2025 | సంపుటి : 11 సంచిక : 246 | పేజీలు : 12 వెల: రూ. 4/-

తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

వాస్తవ బడ్జెట్

అభివృద్ధి,సంక్షేమం,ఆరుగ్యారెంటీలు, వ్యవసాయానికి పెద్దపీట | అభివృద్ధి,సంక్షేమం జోడు గుర్రాలు

గత బడ్జెట్ కంటే రూ.14వేల కోట్లే ఎక్కువ • అవాస్తవ లెక్కలు చూపలేదు

మొత్తం బడ్జెట్ పద్దు
రూ.3,04,965 కోట్లు

తలసరి ఆదాయం
రూ.3,79,751 కోట్లు

రెవెన్యూ వ్యయం
రూ.2,26,982 కోట్లు

మూల వ్యయం
రూ.36,504 కోట్లు

- ఇసుక, జీఎస్టీ,మద్యం తదితరాలపై రాబడి పెంచుకుంటాం.. ప్రజలపై భారం మోపం
- పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యం
- ఆరు గ్యారెంటీల అమలే లక్ష్యంగా బడ్జెట్
- ప్రతీ మండలంలో మహిళలతో రైస్ మిల్లులు, మినీ గోదాములు ఏర్పాటు చేయిస్తాం
- బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క

అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు మెగా మాస్టర్ ప్లాన్ 2050

హైదరాబాద్(జనంసాక్షి): ఆరు గ్యారెంటీలకు భారీగా కేటాయింపులు చేస్తూనే అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా భట్టి బడ్జెట్‌ను వండి వార్చారు. ఆయా రంగాలకు ఉన్నంతలో కేటాయింపులు చేశా రు. ప్రధానంగా కేటాయింపుల్లో మహిళలకు పెద్దపీట వేశారు. రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు మెగా మాస్టర్ ప్లాన్ 2050 రూపొందించాం. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా కార్యాచరణ చేపడుతున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించాలనుకుంటున్న ఫ్యూచర్ సిటీకి మాత్రం కేవలం వంద కోట్లే కేటాయిచడం విశేషం. దీంతో ఎలా ముందుకు పోతారో చెప్పలేక పోయారు. ఇకపోతే ఆదాయంలో ప్రధాన వనరు మద్యం అమ్మకాలే కావడం విశేషం. తెలంగాణ బడ్జెట్ రూ.3,04,965 కోట్లు- కాగా.. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు ఉందన్నారు.

మిగతా 2లో..

తెలంగాణ ప్రజలు మమ్మల్ని నమ్మి అధికారం కట్టబెట్టారు. ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటూ పాలన సాగిస్తున్నాం. గత ప్రభుత్వ పాలనలో ఛిద్రమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం. తాత్కాలిక, దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పనిచేస్తున్నాం. కొందరు దుష్ప్రచారమే పనిగా పెట్టుకున్నారు. ప్రభుత్వ ప్రతి చర్యనూనిందిస్తూ ఆరోపణలు చేస్తున్నారు. రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు 'మెగా మాస్టర్ ప్లాన్ 2050' రూపొందించాం. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా కార్యాచరణ చేపడుతున్నాం. చైనాప్లస్‌వన్ వ్యూహంతో గ్లోబల్ తయారీ కేంద్రంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తాం. ప్రతి మండలంలో మహిళలతో రైస్ మిల్లులు, మినీ గోదాములు ఏర్పాటు చేస్తాం. ఐకేపీ కేంద్రా ల్లో కొన్న ధాన్యాన్ని మహిళా రైస్ మిల్లుల్లో మిల్లింగ్ చేయిస్తాం. మండల మహిళా సమాఖ్యల ద్వారా ఆర్టీసీకి అద్దెకు 600 బస్సులు కేటాయిస్తాం. ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చట్టాన్ని అమలు చేస్తున్న మొదటి రాష్ట్రం తెలంగాణ.

– అసెంబ్లీ బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి

బడ్జెట్ కేటాయింపులు

పంచాయతీరాజ్ : రూ.31,605 కోట్లు	పరిశ్రమలశాఖ : రూ.3,527 కోట్లు
వ్యవసాయం : రూ.24,439 కోట్లు	ఐటీ రంగం : రూ.774 కోట్లు
విద్యాశాఖ :రూ.23,108కోట్లు	విద్యుత్ రంగం : రూ.21,221 కోట్లు
మహిళా శిశుసంక్షేమం : రూ.2,862 కోట్లు	వైద్య రంగం : రూ.12,393 కోట్లు
పశు సంవర్ధకశాఖ :రూ.1,674 కోట్లు	పురపాలక రంగం : రూ.17,677 కోట్లు
పౌరసరఫరాల శాఖ:రూ.5,734కోట్లు	నీటి పారుదలశాఖ : రూ.23,373 కోట్లు
కార్మికశాఖ:రూ.900 కోట్లు	రోడ్లు, భవనాలు : రూ.5,907 కోట్లు
ఎస్సీ సంక్షేమం : రూ40,232 కోట్లు	పర్యాటక రంగం : రూ.775 కోట్లు
ఎస్టీ సంక్షేమం : రూ.17,169 కోట్లు	అటవీ, పర్యావరణం : రూ.1,023 కోట్లు
బీసీ సంక్షేమం : 11,405 కోట్లు	దేవాదాయశాఖ : రూ.190 కోట్లు
చేనేత రంగానికి : రూ.371 కోట్లు	
మైనార్టీ సంక్షేమం : రూ.3,591 కోట్లు	

ఆరు గ్యారంటీలు : రూ.56,084 కోట్లు	
రైతు భరోసా : రూ.18వేల కోట్లు	
చేయూత పింఛన్లు : రూ.14,861 కోట్లు	
ఇందిరమ్మ ఇళ్లు : రూ.12,571 కోట్లు	
మహాలక్ష్మి పథకానికి : రూ.4,305 కోట్లు	
గృహజ్యోతి : రూ.2,080 కోట్లు	
సన్నాలకు బోనస్ : రూ.1,800 కోట్లు	
రాజీవ్ ఆరోగ్యశ్రీ : రూ.1,143 కోట్లు	
గ్యాస్ సిలిండర్ రాయితీ : రూ.723 కోట్లు	
ఇందిరమ్మ ఆత్మీయ భరోసా : రూ.600 కోట్లు	
రాజీవ్ యువ వికాసం : రూ.6వేలకోట్లు	
ఫ్యూచర్ సిటీ అభివృద్ధి : రూ.100 కోట్లు	

ఢిల్లీకి మూటలు పంపేలా బడ్జెట్

నెగిటివ్ పాలిటిక్స్ వల్ల రాష్ట్ర ఆదాయం గణనీయంగా తగ్గిపోయింది : కేటీఆర్

హైదరాబాద్(జనంసాక్షి): ఒక్క మాటలో ఈ బడ్జెట్ గురించి చెప్పాలంటే.. ఢిల్లీకి మూటలు పంపే బడ్జెట్‌లా ఉందని అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు గుప్పించారు. నీ తెలివి తక్కువ తనం వల్ల, నెగిటివ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం తగ్గిపోయిందని సిఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి నేరుగా విమర్శలు చేశారు. మీడియా ముందు రంకెలు వేయడం కాదు.. అంకెలు ఎందుకు ఆగమాయ్యాయో చెప్పు.

మిగతా 2లో..

అంకెల గారడీ

ప్రజలను మరోసారి మోసం చేసేలా బడ్జెట్ : కిషన్‌రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): అట్టహాసంగా ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలుపై ప్రజలు ఆశలు వదులుకునేలా పద్దుల రూపకల్పన జరిగిందని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన తెలంగాణ బడ్జెట్‌పై కిషన్‌రెడ్డి స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంకెల గారడీతో తెలంగాణ ప్రజలను మరోసారి మోసం చేసిందన్నారు. "పదేళ్లపాటు భారాస రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అగాధంలోకి నెట్టేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు రాష్ట్రాన్ని పెనంపై నుంచి పొయ్యిలోకి

మిగతా 2లో..

అనాదిగా ఎస్సీలకు జరుగుతున్న అన్యాయాన్ని

సరిదిద్దుతున్నాం

సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరపున బలంగా వాదనలు వినిపించాం

మందకృష్ణతో ఎలాంటి విభేదాలు లేవు : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్(జనంసాక్షి): ఎస్సీలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఎస్సీ వర్గీకరణపై హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరపున బలంగా వాదనలు వినిపించాం. ఏళ్లుగా వాయిదా పడుతున్న కేసులో బలమైన వాదనలతో అత్యున్నత న్యాయస్థానాన్ని మెప్పించాం. భాజపా ప్రభుత్వాలు ఉన్న చోట కూడా ఎస్సీ వర్గీకరణ అమలు చేయలేదు. ఎస్సీ వర్గాలకు నేను సీఎంగా ఉన్నప్పుడైనా న్యాయం చేయాలని బలంగా నమ్మాను. సమన్వయం చేసుకుంటూ శాసనసభలో అందరినీ కూడగట్టాం. బిల్లును ఎవరూ వ్యతిరేకించే సాహసం చేయలేదు. ఎస్సీ వర్గీకరణలో భాగంగా 15 శాతం రిజర్వేషన్లు కేటాయించాం. ఎస్సీల్లో గ్రూప్-1కు ఒక శాతం, గ్రూప్-2కు 9 శాతం, గ్రూప్-3కు 5 శాతం రిజర్వేషన్లు కల్పించాం. అతి తక్కువ జనాభా కలిగి అభివృద్ధి ఫలాలు ఆశించిన వారిని గ్రూప్-1లో ఉంచాం.ఎస్సీ వర్గీకరణ తీర్మానం పెట్టాలని 2014లో తెలంగాణ ఏర్పాడ్డాక అసెంబ్లీలో చెప్పా. దీనిపై కేంద్రానికి తీర్మానం పంపాలని కోరాం. తీర్మానం ప్రవేశపెడితే నాతో పాటు సంద్ర వెంకట వీరయ్య, సంపత్ ను

సభ నుంచి బహిష్కరించారు. మేం పెట్టిన తీర్మానాన్ని విధిలేని పరిస్థితుల్లో ఆనాడు సభ ఏకగ్రీవంగా ఆమోదించాల్సి వచ్చింది. అఖిలప క్షాన్ని దిల్లీకి తీసుకెళ్తానని ఏనాడూ తీసుకెళ్లలేదు. మందకృష్ణతో ఎలాంటి విభేదాలు లేవు. వ్యక్తి గతంగా మంచి సంబంధాలు ఉన్నాయి. నాకంటే మోదీ, కిషన్‌రెడ్డిని ఆయన ఎక్కువగా నమ్ముతున్నారు. భాజపా ప్రభుత్వాలు ఉన్న చోట ఎస్సీ వర్గీకరణ అమలు చేయలేదు" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

ఎస్సీలకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం.భాజపా ప్రభుత్వాలు ఉన్న చోట కూడా ఎస్సీ వర్గీకరణ అమలు చేయలేదు.మందకృష్ణతో ఎలాంటి విభేదాలు లేవు. వ్యక్తి గతంగా మంచి సంబంధాలు ఉన్నాయి. నాకంటే మోదీ, కిషన్‌రెడ్డిని ఆయన ఎక్కువగా నమ్ముతున్నారు. భాజపా ప్రభుత్వాలు ఉన్న చోట ఎస్సీ వర్గీకరణ అమలు చేయలేదు" - సీఎం రేవంత్‌రెడ్డి

పెద్దల భవనాలపై ఉదాసీనత ఎందుకు?

నిబంధనలకు విరుద్ధంగా ఉంటే వాటిని కూడా కూల్చేయాలి

కేవలం పేదల ఇళ్లే తొలగించడం సరికాదు

హైడ్రాపై హైకోర్టు మరోసారి ఆగ్రహం

హైదరాబాద్(జనంసాక్షి): హైడ్రాపై తెలంగాణ హైకోర్టు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఉంటే కేవలం పేదల ఇళ్లే కాకుండా పెద్దలవి కూడా కూల్చాలని హైకోర్టు వ్యాఖ్యానించింది. పెద్దల భవనాలను కూల్చినప్పుడే ప్రభుత్వ భూములను రక్షించినట్లు అవుతుందని పేర్కొంది. మీరాలం ట్యాంకు పరిసరాల్లో ఇళ్ల యజమానులకు రాజేంద్రనగర్ తహసీల్దార్ ఇచ్చిన నోటీసులపై హైకోర్టులో పిటిషన్ చేశారు. విచారణ చేపట్టిన జస్టిస్ సీవీ భాస్కర్ రెడ్డి ధర్మాసనం.. దుర్గం చెరువు, మియాపూర్ చెరువుల్లోని ఆక్రమణలను ఎందుకు తొలగించడం లేదని హైడ్రాను ఉన్నత

మిగతా 2లో..

ఇది రైతు ప్రభుత్వం

రూ.23,373 కోట్ల కేటాయింపుతో పటిష్టం కానున్న నీటిపారుదల రంగం

సంక్షేమం, పౌర సరఫరాలకు పెద్ద ఎత్తున కేటాయింపులు : మంత్రి ఉత్తమ్

హైదరాబాద్(జనంసాక్షి):కాంగ్రెస్ ప్రభుత్వం రైతుపక్షపాతి అని మరోసారి రుజువు అయిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.రైతాంగం అభివృద్ధి ప్రజల సంక్షేమాన్ని సమపాళ్లలో రంగరించి రూపొందించిన బడ్జెట్ ఇదని ఆయన అభివర్ణించారు బుదవారం రాష్ట్ర శాసనసభలో ఆర్థిక,విద్యుత్ శాఖామంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్‌ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్వాగతించారు బడ్జెట్ ప్రసంగం పై ఆయన ఒక ప్రకటనలో స్పందిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ సాదికారత, ఆహార భద్రత,స్థిరమైన అభివృద్ధి లతో పాటు నీటిపారుదల, పౌర సరఫరాలను పతిష్టవంతంగా మార్చేందుకు ఈ బడ్జెట్ ప్రతిబింబింప చేస్తుందన్నారు కాంగ్రెస్ పార్టీకి రైతాంగంపై మక్కువ ఎక్కువ అని చెప్పడానికి నీటి పారుదల రంగానికి 23 వేల 373 కోట్ల కేటాయింపు నిదర్శనమన్నారు. నల్గొండ జిల్లాలో లక్ష ఎకరాలకు నీరందించేందుకు గాను ఉదయ సముద్రం నుండి బ్రహ్మణ వెళ్ళేంల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులను పూర్తి చేయడంతో పాటు నల్లగొండ, యాదాద్రి భోనగిరి జిల్లాలోని 107 ఫ్లోరైడ్

ప్రభావిత గ్రామాలకు ఫ్లోరోసిస్ రహిత త్రాగు నీరు అందించే ప్రాజెక్టు పూర్తికి కృషి చేస్తామన్నారు అంతే గాకుండా మూసి ప్రాజెక్టు పరివాహక ప్రాంతంలోనీ బునాదిగాని కాలువ పునరుద్ధరణ కోసం 266.65 కోట్లు కేటాయించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ తద్వారా యాదాద్రి జిల్లాలో పంటలు సస్యశ్యామలంగా మారనున్నాయన్నారు కృష్ణా గోదావరి నదుల నీటి వాటాను తెలంగాణాకు సాదించేందుకు గాను ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందిస్తూనే బి.ఆర్.ఎస్

మిగతా 2లో..

జన్వాడలో డ్రోన్ ఎగురవేత..

సీఎం రేవంత్‌పై కేసు కొట్టివేత

కేటీఆర్‌పై కేసు కూడా..

ఇరువురి కేసులు రద్దు చేసిన హైకోర్టు ధర్మాసనం

హైదరాబాద్(జనంసాక్షి): సీఎం రేవంత్‌రెడ్డిపై నమోదైన కేసును హైకోర్టు కొట్టేసింది. జన్వాడలో డ్రోన్ ఎగురవేసిన ఘటనకు సంబంధించి ఆయనపై కేసు నమోదైంది. దీంతో రేవంత్‌రెడ్డిని అప్పట్లో నార్సింగి పోలీసులు రిమాండ్‌కు తరలించారు. ఈక్రమంలో ఎఫ్ఐఆర్‌ను క్వాష్ చేయాలని ఆయన హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జన్వాడ నిషిద్ధ ప్రాంతమేమీ కాదని రేవంత్‌రెడ్డి తరఫు న్యాయవాది పేర్కొన్నారు. తప్పుడు సెక్షన్లు నమోదు చేశారని చెప్పారు. మరోవైపు సైఫాబాద్ పీఎస్‌లో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై నమోదైన కేసును తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. సీఎం రేవంత్‌రెడ్డిని కించపర్చే విధంగా మాట్లాడారని.. ఎంపీ అనిల్ ఇచ్చిన

మిగతా 2లో..

రష్యా దాడులు ఆపడం లేదు

ట్రంప్- పుతిన్ చర్చల్లో ఏం జరిగిందనేది తెలుసుకుంటాను

ఈ విషయమైన అమెరికా అధ్యక్షుడుతో త్వరలో భేటి అవుతాను:జెలెన్‌స్కీ



కీవ్(జనంసాక్షి): రష్యా- ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం ముగింపునకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ఫోన్‌లో మాట్లాడిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో ఉక్రెయిన్ ఇంధన, మౌలిక సదుపాయాలపై నెల రోజులు పాటు దాడులు నిలిపివేసేలా యూఎస్, మాస్కోల మధ్య అంగీకారం కుదిరింది. అయితే, తాజాగా ఈ ఒప్పందం ఉల్లంఘనకు గురైందంటూ ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపించారు. తమ భూభాగంలోని మౌలిక సదుపాయాలే లక్ష్యంగా మాస్కో దళాలు దాడులు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈమేరకు ఆయన ఎక్స్ వేదికగా సుదర్ఘమైన పోస్ట్ పెట్టారు.'నిజంగా

మిగతా 2లో..

వైద్యుల పర్యవేక్షణలోనే సునీతా విలియమ్స్

ఎక్కువ రోజుల పాటు అంతరిక్షంలో గడపడంతో బలహీనంగా మారిన వ్యోమగాములు

ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా సునీతాను వైట్‌హౌస్‌కు పిలవలేదు: ట్రంప్

2లో

త్వరలోనే సునీత భారత్‌కు వస్తుంది

కుటుంబసభ్యుల వెల్లడి

కండరాల క్షీణత, సరిగా నిలబడలేక బ్యాలెన్స్ కోల్పోవడం వంటి సమస్యలు ఉన్నాయన్న నిపుణులు

ఫ్లోరిడా(జనంసాక్షి):ఇన్నాళ్లుగా యావత్ ప్రపంచం ఎదుర్కొన్న ఉత్కంఠకు శుభం కార్డు పడింది. 9 నెలలుగా అంతరిక్షంలో చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ సురక్షితంగా భూమి మీద దిగారు. భారత కాలమానం ప్రకారం తెల్లవారుజామున 3.27 గంటల సమయంలో వారు ప్రయాణిస్తున్న డ్రాగన్ క్రూ కాప్సూల్ ఫ్లోరిడా తీరానికి సమీపంలోని సముద్రజలాల్లో పారాషూట్‌ల సాయంతో సురక్షితంగా దిగింది. సునీతా, బుచ్‌లతో పాటు మరో ఇద్దరు వ్యోమగాములు కూడా వచ్చారు తొలుత సునీతా, బుచ్‌ను నాసా సిబ్బంది జాగ్రత్తగా క్యాప్సూల్ నుంచి బయటకు

మిగతా 2లో..

పాడిపరిశ్రమకు పెద్దపీట

గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల కేటాయింపు

అసోంలో రూ. 10,601 కోట్ల పెట్టుబడితోయూరియా కాంప్లెక్స్

మహారాష్ట్రలో ఆరులేన్ల గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ • కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు

న్యూఢిల్లీ(జనంసాక్షి):పాడి రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దేశంలో పాల ఉత్పత్తిని, దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల నిధులను కేటాయించింది. ప్రధాని మోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాటుగా మరి కొన్ని నిర్ణయాలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. పాడి పరిశ్రమ, ఎరువుల పరిశ్రమలను బలోపేతం చేయడంతో పాటు- డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి రూ.16,000 కోట్లకు పైగా పెట్టుబడులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. దేశంలో పాల ఉత్పత్తిని

మిగతా 9లో..

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
20.03.2025

మణిపూర్‌లో మళ్లీ ఘర్షణలు

చురాచంద్‌పూర్ జిల్లాలో పరస్పరం రాళ్లు రువ్వుకున్న ఇరువర్గాలు

ఇంఫాల్(జనంసాక్షి):మణిపూర్‌లో ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా చురాచంద్‌పూర్ జిల్లాలో ఇరు వర్గాలు రాళ్లు రువ్వుకున్నాయి. కాల్పులకు దిగాయి. వారిని చెదరగొట్టేందుకు పోలీసులు టియర్ గ్యాస్‌ను ప్రయోగించడంతో పాటు- గాల్లోకి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో పలువురికి తీవ్రగాయాలైనట్లు- సీనియర్ అధికారి ఒకరు బుధవారం తెలిపారు. మణిపూర్‌లోని చురాచంద్‌పూర్ జిల్లాలో మంగళవారం రాత్రి జోమి కౌన్సిల్ మరియు హ్మార్ ఇన్పురు తెగల మధ్య శాంతి ఒప్పందం కుదిరిన కొన్నిగంటల తర్వాత .. ఇరు వర్గాల మధ్య ఘర్షణ నెలకొంది. జోమి సంస్థకు చెందిన జెండాను కొందరు దుండగులు కూల్చివేసేందుకు యత్నించారు. ఆగ్రహించిన జోమి వర్గం హ్మార్ వర్గంపై కర్రలతో దాడికి దిగింది. దీంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. కొంతమంది వ్యక్తులు ప్రత్యర్థులపై కాల్పులు జరపడంతో పాటు- ఆస్తులను కూడా ధ్వంసం చేశాయని సీనియర్ అధికారి తెలిపారు. ఇరు వర్గాలను నియంత్రించేందుకు భద్రతా దళాలు గాల్లోకి కాల్పులు జరిపాయని అన్నారు. అయితే ఎవరు ఎవరిపై కాల్పులు జరిపారో స్పష్టంగా తెలియలేదని అన్నారు. జోమి స్టూడెంట్స్ ఫెడరేషన్ జిల్లాలో బంద్‌కు పిలుపునిచ్చింది.

గ్రామీణ రోడ్లకు టోల్‌చార్జీలు..?

హైదరాబాద్(జనంసాక్షి): హైవేలపై ప్రయాణించేటప్పుడు వసూలు చేసే టోల్ ఛార్జీని.. ఇక నుంచి గ్రామీణ ప్రాంతాల్లో కూడా వసూలు చేసే అవకాశం ఉంది. ఎందుకంటే.. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను చూస్తే అర్థమవుతుంది. రాష్ట్రంలోని రహదారులను హైబ్రిడ్ అన్యూటీ మోడల్ ద్వారా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు భట్టి విక్రమార్క తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఈ మోడల్లో 40 శాతం ప్రభుత్వ నిధులతో, 60 శాతం ప్రైవేట్ డెవలపర్ల పెట్టుబడితో గ్రామీణ రహదారులను అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటించారు. హైబ్రిడ్ అన్యూటీ మోడల్‌లో 2028 వరకు 17 వేల కిలోమీటర్ల గ్రామీణ రహదారులను సుమారు రూ. 28 వేల కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా 769.35 కిలోమీటర్ల పొడవు కలిగిన రహదారుల నిర్మాణానికి రూ. 3,725.22 కోట్ల మేర పరిపాలనా అనుమతులు జారీ చేసింది. వీటిలో 55 కి.మీ. పొడవు కలిగిన రహదారులు, 9 వంతెనల నిర్మాణం ఇప్పటికే పూర్తయిందని తెలిపారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాల అనుసంధానానికి వీలుగా, ప్రతి పంచాయతీకి బీటీ రోడ్డు ఉండేలా రోడ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పాడైపోయిన రహదారుల మరమ్మతులు పెద్ద ఎత్తున చేపట్టడం జరిగింది అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

త్వరలో స్మితా సభర్వాల్‌కు నోటీసులు

ఇచ్చేందుకు సిద్ధమైన ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ వర్సిటీ

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణ పర్యాటకశాఖ కార్యదర్శి స్మితా సభర్వాల్‌కు నోటీసులు జారీ చేసేందుకు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ వర్సిటీ రంగం సిద్ధం చేస్తోంది. ఇన్నోవా వాహనం అద్దె కింద తీసుకున్న నిధులు తిరిగి యూనివర్సిటీకి చెల్లించాలంటూ ఆ నోటీసుల్లో పేర్కొనుంది. ఒకటి రెండు రోజుల్లో ఆమెకు నోటీసులు జారీ చేయనున్నట్లు తెలుస్తోంది. గతంలో సీఎంఓలో అదనపు కార్యదర్శి హోదాలో ఉన్న స్మితా సభర్వాల్ లేఖ మేరకు 2016 అక్టోబరు నుంచి 2024 మార్చి వరకు.. నెలకు రూ.63 వేల చొప్పున అద్దె రూపంలో యూనివర్సిటీ నుంచి తీసుకున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనం అద్దె పేరిట 90 నెలలకు రూ.61 లక్షలు తీసుకోవడాన్ని ఆడిట్ శాఖ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేసింది.స్మితా సభర్వాల్ అద్దెకు తీసుకున్న టీఎస్ 08 ఈసీ 6345 వాహనం నాన్ టాక్స్ కాదు, ఎల్లో ప్లేట్ వాహనం కాదు. ప్రైవేటు వ్యక్తిగత వాహనం పవన్‌కుమార్ పేరిట ఉన్నట్లు ఆడిట్ విచారణలో వెల్లడైంది. సీఎంవో స్మితా సభర్వాల్ కార్యాలయం నుంచి ప్రతి నెలా వాహనం అద్దె రశీదులు రావడంతో యూనివర్సిటీ యాజమాన్యం డబ్బులు చెల్లించినట్లు తేల్చింది. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ పనితీరుపై ఇటీవల ఏజీ జరిపిన విచారణలో కొన్ని తీవ్రమైన అవకతవకలు ఉన్నట్లు వెల్లడయ్యాయి. అందులో ఈ అంశం కూడా ఉంది. ఈ విషయంపై వివరణ కోరగా... స్మితా సభర్వాల్ వాహన అద్దెపై ఆడిట్ అభ్యంతరం నిజమేనని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అల్దాస్ జానయ్య అన్నారు.ఏజీ ఆడిట్ ఆధారంగా అంతర్గత విచారణ, విశ్లేషణ జరిపించామని స్పష్టం చేశారు. విశ్వవిద్యాలయం పాలకవర్గం దృష్టికి తీసుకురావడం ద్వారా సమావేశంలో కూడా విస్తృతంగా చర్చించామని, ఈ విషయంపై సమగ్ర నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించనున్నామని తెలిపారు. ప్రభుత్వ పెద్దలు, న్యాయనిపుణుల సూచనల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని వర్సిటీ వీసీ పేర్కొన్నారు.

రైళ్లపై దాడుల్లో 7,971 కేసులు నమోదు

ధర్మపురి అర్వింద్ ప్రశ్నకు అశ్వినీ వైష్ణవ్ జవాబు

న్యూఢిల్లీ(జనంసాక్షి):వందేభారత్ సహా ఇతర రైళ్లపై రాళ్ల దాడులకు సంబంధించి 2023 నుంచి ఫిబ్రవరి 2025 వరకు మొత్తం 7,971 కేసులు నమోదైనట్లు- రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. వీటికి సంబంధించి 4,549 మందిని అరెస్టు చేశామని చెప్పారు. రాళ్ల దాడుల ఘటనల వెనక ఉన్న కారణాలను తెలుసుకోవడం కోసం నిజనిర్ధరణ కమిటీ నుంచి నివేదిక కోరిందా? అని భాజపా ఎంపీ ధర్మపురి అర్వింద్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి ఈ సమాధానం ఇచ్చారు. ఫిబ్రవరి 2025 వరకు వందేభారత్ సహా వివిధ రైళ్లపై 7,971 రాళ్ల దాడుల ఘటనలు చోటుచేసుకున్నాయి. నిబంధనల ప్రకారం ప్రతికేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నాం. ఈ ఘటనలకు పాల్పడిన వారిలో ఇప్పటివరకు 4,549 మందిని అరెస్టు చేశాం' అని రైల్వే మంత్రి వెల్లడించారు. ఈ దాడుల వల్ల దెబ్బతిన్న రైళ్ల మరమ్మతుల కోసం రూ.5.79 కోట్లు- ఖర్చు చేశామన్నారు. ఈ తరహా ఘటనలు నియంత్రించేందుకు జీఆర్పీ, జిల్లా పోలీసులు, స్థానిక అధికారులతో కలిసి ఆర్పీఎఫ్ పని చేస్తోందని రైల్వే మంత్రి పేర్కొన్నారు. రాళ్ల దాడుల వల్ల కలిగే పర్యవసానాలను తెలియజేస్తూ ట్రాకులకు సమీపంలోని నివాస ప్రాంతాల్లో అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు.

వాస్తవ బడ్జెట్

ఇక, మూలధన వ్యయం రూ.36,504 కోట్లుగా ఉందని పేర్కొన్నారు. బడ్జెట్ ప్రవేశ పెడుతూ..డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అన్నింటిలో మహిళకు తొలి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. మహాలక్ష్మీ పథకం కింద బస్సులో ఉచిత ప్రయాణానికి రాష్ట్ర మహిళలకు రూ.5,005 కోట్లు- ఆదా అవుతుందని చెప్పుకొచ్చారు. అలాగే, ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా 433 కోట్ల రూపాయలను మహిళలు ఆదా చేసుకుంటు న్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అంతేగాక ఇందిరమ్మ ఇళ్లు మహిళల పేరుపై మంజూరుకు తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని చెప్పుకొచ్చారు. ఇక, మహిళలకు ఉద్యోగ అవకాశాల్లో కూడా దేశంలోనే అత్యధిక శాతం మన రాష్ట్రమే అవకాశాలు కల్పిస్తున్నదని వెల్లడించారు. తెలంగాణ ప్రజలు మమ్మల్ని నమ్మి అధికారం కట్టబెట్టారు. ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటూ పాలన సాగిస్తున్నాం. గత ప్రభుత్వ పాలనలో ఛిద్రమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం. తాత్కాలిక, దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పనిచేస్తున్నాం. కొందరు దుష్ప్రచారమే పనిగా పెట్టుకున్నారు. ప్రభుత్వ ప్రతి చర్యనూ నిందిస్తూ ఆరోపణలు చేస్తున్నారు. గత ప్రభుత్వం 2 పడక గదుల ఇళ్లు ఇస్తామని ప్రజలకు నిరాశ మిగిల్చింది. చైనా ప్లస్ వన్ వ్యూహంతో రాష్ట్రాన్నిగ్లోబల్ తయారీ కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. ప్రతి మండలంలో మహిళలతో రైస్ మిల్లులు, మినీ గోదాములు ఏర్పాటు- చేస్తాం. ఐకేపీ కేంద్రాల్లో కొన్న ధాన్యాన్ని మహిళా రైస్ మిల్లుల్లో మిల్లింగ్ చేయిస్తాం. ఆ బియ్యాన్ని ఎఫ్‌సీఐకి సరఫరా చేసే బాధ్యతను మహిళా స్వయం సహాయక సంఘాలకు అప్పగిస్తాం. మండల మహిళా సమాఖ్యల ద్వారా ఆర్టీసీకి అద్దెకు 600 బస్సులు కేటాయిస్తాం. ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చట్టాన్ని అమలు చేస్తున్న మొదటి రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఓఆర్ఆర్ ఫేజ్-2 నీటి సరఫరా ప్రాజెక్టు చివరి దశకు చేరుకుంది. ఫేజ్-2 ద్వారా హెచ్ఎండీఏలో విస్తరించిన ప్రాంతాలకు తాగునీరు అందిస్తాం. హైదరాబాద్‌లో సమగ్ర వరద నీటిపారుదల ప్రాజెక్టుకు రూ.5,942 కోట్లు- కేటాయిస్తాం. దేశానికి తలమానికంగా ఉండేలా ఫ్యూచర్ సిటీని రూపొందిస్తున్నాం. శ్రీశైలం- నాగార్జునసాగర్ రహదారుల మధ్య ఇది ఉంటుంది. 56 గ్రామాలు, 765 చదరపు కి.మీ విస్తీర్ణంలో దీన్ని ఏర్పాటు చేస్తున్నాం. ఫ్యూచర్ సిటీ-లో ఏఐ సిటీ-, ఫార్మా హబ్, స్పోర్ట్స్ సిటీ-, క్లీన్ ఎనర్జీ, ఇన్నోవేషన్ జోన్లు, మల్టీ మోడల్ కనెక్టివిటీ-, ఎలక్ట్రిక్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ ఉంటాయి. ఈ ప్రాజెక్టును ఎఫ్‌సీడీఏ పర్యవేక్షిస్తుందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బడ్జెట్‌లో వివిధ రంగాలకు కేటాయింపులిలా ఉన్నాయి. పంచాయతీరాజ్ శాఖ- రూ.31,605 కోట్లు, వ్యవసాయశాఖ- రూ.24,439 కోట్లు, విద్యాశాఖ- రూ.23,108కోట్లు,మహిళా శిశుసంక్షేమశాకు రూ.2,862 కోట్లు,పశు సంవర్ధకశాఖ- రూ.1,674 కోట్లు,పౌరసరఫరాల శాఖ- రూ.5,734కోట్లు, కార్మికశాఖకు రూ.900 కోట్లు,ఎస్సీ సంక్షేమం: రూ40,232 కోట్లు,ఎస్టీ సంక్షేమం- రూ.17,169 కోట్లు, బీసీ సంక్షేమం కోసం 11,405 కోట్లు కేటాయించారు. ఇకపోతే చేనేత రంగానికి- రూ.371 కోట్లు, మైనార్టీ సంక్షేమశాఖ- రూ.3,591 కోట్లు, పరిశ్రమలశాఖ- రూ.3,527 కోట్లు, ఐటీ- రంగం- రూ.774 కోట్లు, విద్యుత్ రంగం- రూ.21,221 కోట్లు, వైద్య రంగం- రూ.12,393 కోట్లు,పురపాలక రంగం- రూ.17,677 కోట్లు,నీటి పారుదలశాఖ- రూ.23,373 కోట్లు,రోడ్లు, భవనాల శాఖ- రూ.5,907 కోట్లు,పర్యాటక రంగం- రూ.775 కోట్లు,క్రీడలు- రూ.465 కోట్లు,అటవీ, పర్యావరణం- రూ.1,023 కోట్లు, దేవాదాయశాఖ- రూ.190 కోట్లు కేటాయించారు. గ్యారంటీలకు- రూ.56,084 కోట్లు, రైతు భరోసా- రూ.18వేల కోట్లు,చేయూత పింఛన్లు రూ.14,861 కోట్లు, ఇందిరమ్మ ఇళ్లు రూ.12,571 కోట్లు, మహాలక్ష్మి పథకానికి రూ.4,305 కోట్లు,గృహజ్యోతి- రూ.2,080 కోట్లు,సన్నాలకు బోనస్ రూ.1,800 కోట్లు, ఆరోగ్యశ్రీ- రూ.1,143 కోట్లు,గ్యాస్ సిలిండర్ రాయితీ- రూ.723 కోట్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా- రూ. 600 కోట్లు, రాజీవ్ యువ వికాసం- రూ.6వేల కోట్లు,ఫ్యూచర్ సిటీ రూ.100 కోట్లు కేటాయించారు.

బీఆర్ఎస్ పాలనలో ఆర్థిక వ్యవస్థ భ్రష్టుపట్టింది : భట్టి

ప్రజా ప్రయోజనాలే ధ్యేయంగా.. పారదర్శకత, జవాబుదారీతనంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సారానికి బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. సంక్షేమం, అభివృద్ధిని సమపాలల్లో రంగరించి జోడు గుర్రాల తరహాలో సుపరిపాలన రథాన్ని పరుగులు పెట్టించడంతో సఫలీకృతమయ్యామన్నారు. అంబేద్కర్ సూచనలను అనుసరిస్తూ ప్రజాపాలన చేస్తున్నామన్నారు. అధికారాన్ని హోదాగా భావించకుండా ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. గత పదేళ్లలో విధ్వంస పాలన సాగిందని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో ఆర్థిక వ్యవస్థను భ్రష్టుపట్టించారని మండిపడ్డారు. తమ ప్రభుత్వంపై నిరాధార విమర్శలు చేస్తున్నారన్నారు.

అంకెల గారడీ

పడేసినట్టు చేసింది. గతేడాది బడ్జెట్ పెట్టినప్పుడు తొలి ఏడాదే కదా అని తప్పించుకున్నారు. 15 నెలలు పాలించిన తర్వాత కూడా ఆరు గ్యారంటీలు, 420 వాగ్దానాల అమలును పూర్తిగా విస్మరించారు. వివిధ ప్రాజెక్టులకు భారీగా ప్రకటనలు చేసినా.. కేటాయింపులు, ఆచరణ శూన్యమని ఈ బడ్జెట్ ద్వారా స్పష్టమైంది. అంకెల గారడీ ద్వారా మరోసారి తెలంగాణ ప్రజలను నిట్టనిలువునా మోసం చేసిన బడ్జెట్ ఇది. ఎన్నికల హామీలపై ప్రజలు ఆశలు వదులుకోవాలని బడ్జెట్ నిరూపిం చింది. ప్రభుత్వ ఆదాయం, రాబడిపై కనీస అవగాహన లేకుండా అంచనాలు రూపొందించారు" అని కిషన్‌రెడ్డి విమర్శించారు.

ఢిల్లీకి మూటలు పంపేలా బడ్జెట్

గత బడ్జెట్ సందర్భంగా చెప్పినట్లు మీ బడ్జెట్ అంచనాలకు ఎందుకు చేరుకోలేకపోయింది. నమ్మి ఓట్లేసిన పాపానికి 4 కోట్ల మందిని ముంచిన బడ్జెట్ ఇది అంటూ విమర్శలు చేశారు.. పదేండ్ల ప్రగతి రథచక్రానికి పంక్చర్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇది. రేవంత్ రెడ్డి అసమర్థతకు, చేతగానితనానికి నిలువుటద్దం ఈ బడ్జెట్. వీరి అసమర్థతత, చేతకాని తనం వల్ల ఆకాశం నుంచి పాతాళం వైపు ఆర్థిక వ్యవస్థ పోతున్నదంటే కచ్చితంగా బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకోవాలి. కేసీఆర్ ఏడాదికి రూ. 40 వేల కోట్ల అప్పు జేస్తే రంకెలు వేశారు. కానీ ఇవాళ ఒక్క ఏడాదికి లక్షా 60 వేల కోట్లు- అప్పు చేసి కొత్త ప్రాజెక్టు కట్టలేదు. ఒక్క ఇటు-క పేర్చలేదు. ఒక్క గ్యారెంటీ- కూడా పూర్తిగా అమలుకు నోచుకోలేదు. ఈ బడ్జెట్‌ను చూస్తుంటే లక్షల కోట్ల అప్పు టార్గెట్ కనబడుతున్నట్టు- ఉందని కేటీ-ఆర్ పేర్కొన్నారు. తొండ ముదిరితే ఊరసవెల్లి అవుతదని పెద్దలు చెబుతారు. కానీ ఊరసవెల్లి ముదిరితే రేవంత్ రెడ్డి అయితడని ఈబడ్జెట్ చూసిన తర్వాత అర్థమవుతుంది. సంక్షేమానికి సమాధి.. అభివృద్ధికి అడ్రస్ గల్లంతు.. ప్రజలకు ఇచ్చిన హామీలకు ఘోరీ కట్టి.. పార్టీ కార్యకర్తలకు మాత్రం వీళ్ల అబ్బ సొత్తు.. పప్పుబెల్లం లాగా 6 వేల కోట్లు- పంచి పెడుతారట. కార్యకర్తలకు ఇస్తామంటే చూస్తూ ఊరుకోవడానికి ఈ రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరు. పప్పుబెల్లంలాగా పంచి పెడుతామంటే.. అది యువ వికాసం కాదు కాంగ్రెస్ వికాసం అయితది అని కేటీఆర్ మండిపడ్డారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌పై బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ విమర్శలు గుప్పించారు. బడ్జెట్‌లో తెలంగాణ ఆడబిడ్డకు తీరని అన్యాయం చేశారని ఆయన అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన ఆయన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ-లు గోవిందా అని అర్థమైందని పేర్కొన్నారు. ఏడాది దాటిన ఉద్యోగాల ఊసే లేదని.. బిఆర్ఎస్ హయాంలో వచ్చిన నోటిఫికేషన్లు తామే ఇచ్చినట్లు- కాంగ్రెస్ నేతలు చెప్పుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన తులం బంగారం, మహిళలకు నెలకు రూ.2వేలు, రూ.4వేలు పెన్షన్లు ఇస్తామన్న పాతరేశారని మండిపడ్డారు. కులగణన సర్వే పేరుతో వెనుకబడిన వర్గాలకు తీరని అన్యాయం జరిగిందన్నారు.

పెద్దల భవనాలపై ఉదాసీనత ఎందుకు?

న్యాయస్థానం ప్రశ్నించింది. చెరువుల పరిరక్షణ మంచి విషయమే అయినా చట్టం దృష్టిలో అందరూ సమానమేనని తెలిపింది. మీరాలం ట్యాంకు చెరువు పరిసరాల్లో నిర్మాణాలు ప్రభుత్వ స్థలంలో ఉంటే తగిన చర్యలు తీసుకోవాలని న్యాయస్థానం ఆదేశించింది.

సీఎం రేవంత్‌రెడ్డిపై కేసు కొట్టివే త

ఫిర్యాదు మేరకు సైఫాబాద్ పోలీసులు గతంలో కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో కేసును కొట్టేయాలని కేటీఆర్ పిటిషన్ దాఖలు చేశారు.వాదనల సందర్భంగా.. బాధ్యత గల హోదాలో ఉన్న కేటీఆర్ ఇష్టారీతిన మాట్లాడారని పీపీ చెప్పారు. సీఎంను కించపరిచే విధంగా మాట్లాడారని పేర్కొన్నారు. మరోవైపు రాజకీయ కక్షలతో కేసు నమోదు చేశారని కేటీఆర్ తరపు న్యాయవాది అన్నారు. ఇరువైపులా వాదనలను పరిగణనలోకి తీసుకున్న ఉన్నత న్యాయస్థానం ఎఫ్ఐఆర్‌ను కొట్టేసింది.

హైడ్రా పేరుతో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

కమిషనర్ రంగనాథ్

హైదరాబాద్(జనంసాక్షి): హైడ్రా పేరిట ఎవరైనా లావాదేవీలు చేసినా, అవకతవకలకు పాల్పడినా కఠిన చర్యలుంటాయని రంగనాథ్ హెచ్చరిం చారు. ఆధారాలుంటే తన దృష్టికి తీసుకురావాలని, నిరూపణ అయిన పక్షంలో హైడ్రా ఉద్యోగులైతే సస్పెండ్ చేయడంతోపాటు కఠిన చర్యలుంటాయన్నారు. ఏసీబీ, విజిలెన్స్, స్థానిక పోలీస్ స్టేషన్లలోనూ ఫిర్యాదు చేయవచ్చన్నారు.

ఇది రైతు పక్షపాత ప్రభుత్వం

పాలనలో జరిగిన అక్రమ కేటాయింపులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కఠినంగా వ్యహరిస్తూనే బ్రజేశ్ కుమార్ ట్రిబ్యునల్ ముందు రాష్ట్ర హక్కులను బలంగా వాదించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు ప్రధానంగా ఉభయ తెలుగు రాష్ట్రాలు నీటి వనరుల వినియోగాన్ని గుర్తించేందుకు వీలుగా టెలిమెట్రీ పరికరాలను అమర్చడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తునే దీని ద్వారా నీటి కేటాయింపులలో పారదర్శకంగా ఉండొచ్చన్నారు నీటిపారుదల రంగానికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి రైతాంగానికి వెన్నుదన్నుగా నిలిచిన రాష్ట్ర ప్రభుత్వం అదే సమయంలో సంక్షేమ రంగానికి సైతం బడ్జెట్ కేటాయింపులలో సముచిత స్థానం వేసి ప్రజల సంక్షేమం పట్ల తమకున్న చిత్తశుద్ధిని చాటుకుందన్నారు.అందులో ముఖ్యంగా పేద ప్రజలకు నేరుగా కనెక్టివిటీ ఉన్న పౌర సరఫరాల శాఖకు ఏకంగా 5,734 కోట్లు కేటాయించడం మహాదానందంగా ఉందన్నారు.తద్వారా లక్షలాది కుటుంబాలకు ఆహార భద్రత కల్పించినట్లైందన్నారు అంతే గాకుండా ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన విదంగా గృహజ్యోతి పథకంలో 50 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరాకు 1,775.15 కోట్లు కేటాయింపు ప్రభుత్వ దార్శనికతకు నిదర్శనమన్నారు.ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పెట్టుకున్న పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా 4.5 లక్షల ఇళ్ల నిర్మాణాలకు 22,500 కేటాయించిన ప్రభుత్వం పేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న మక్కువను చాటుకుం దన్నారు. అభయహస్తం పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కల్పించిన ఉచిత బస్ ప్రయాణం, మహాలక్ష్మి పథకం కింద 500 కే గ్యాస్ సిలిండర్ లతో పాటు కొత్తగా తెల్ల రేషన్ కార్డుల పంపిణీ వంటి పథకాలు ఆర్థికంగా బలహీన వర్గాల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారుఅన్నింటికీ మించి సన్నాల ప్రోత్సాహనికి గాను ప్రభుత్వం ప్రకటించిన 500 బోనస్ అద్భుతమైన ఫలితాలు నమోదు చేసిందన్నారు.బోనస్ ప్రకటనతో సన్నాల సాగు 25 లక్షల నుండి 40 లక్షలకు చేరుకోవడం రాష్ట్ర ప్రభుత్వం సాధించిన ఘనత గా ఆయన అభివర్ణించారురైతు భరోసా పథకం క్రింద రైతాంగానికి ప్రతి సంవత్సరం ఎకరానికి 12,000 అందించేందుకు గాను బడ్జెట్ లో 18,000 కోట్లు కేటాయించడాన్ని ఆయన స్వాగతిస్తూ తద్వారా రైతాంగం ఆర్థిక స్థిరత్వం సాధించడంతో పాటు ధాన్యం దిగుబడి పెరిగేందుకు దోహద పడుతుందన్నారు.సామాజిక న్యాయానికి సహజంగానే కట్టుబడి ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు అనుగుణంగా బడ్జెట్ లో కేటాయింపులు ఉండడాన్ని ఆయన బలంగా సమర్దించారు.దళిత సంక్షేమానికి 40,232 కోట్లు,గిరిజన సంక్షేమానికి 17,169 కోట్లు,బి. సి సంక్షేమానికి 11,405 కోట్లు,గ్రామీణాభివృద్ధికీ 31,605 కోట్లు,ప్రజా ఆరోగ్యానికి12,393 కోట్లు,మైనారిటీ సంక్షేమానికి 3,591 కోట్లు కేటాయించిన ప్రభుత్వం మొత్తంగా 3.04 లక్షల కోట్లతో ప్రవేశ పెట్టిన విజనరీ రోడ్ మ్యాప్ గా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అభివర్ణించారు.

వైద్యుల పర్యవేక్షణలోనే సునీతా విలియమ్స్

తీసుకొచ్చారు. అనంతరం వారిని వైద్య పరీక్షల కోసం స్ట్రెచ్చర్లపై తరలించారు. ఐఎస్ఎస్‌లోని సూక్ష్మస్తాయి గురుత్వాకర్షణ శక్తిలో ఎక్కువ సమయం గడిపినందుకు ఇద్దరు వ్యోమగాములు బలహీనంగా మారారని నిపుణులు చెబుతున్నారు. కండరాలు క్షీణించడం, సరిగా నిలబడలేక బ్యాలెన్స్ కోల్పోవడం వంటి సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. సునీతా విలియమ్స్ ల్యాండింగ్‌కు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. ఇక సునీతా విలియమ్స్ ల్యాండింగ్‌కు సంబంధించి 2013లో వచ్చిన హాలీవుడ్ మూవీ గ్రావిటీ- సినిమాకు గుర్తుకుతెచ్చింది. 2013లో హాలీవుడ్ నుంచి వచ్చిన సైన్స్ ఫిక్షన్ చిత్రం గ్రావిటీ. ఈ సినిమాలో హాలీవుడ్ హీరోయిన్ సాండ్రా బుల్లక్ కథానాయికగా నటించగా.. అల్ఫోన్సో కారోన్ దర్శకత్వం వహించాడు. అయితే ఈ సినిమా క్లైమాక్స్‌లో సాండ్రా బుల్లక్ అంతరిక్షం నుంచి భుమికి ల్యాండ్ అయిన సన్నివేశం ప్రస్తుతం సునీత విలియమ్స్ ల్యాండింగ్‌ను గుర్తుకుతెస్తుందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఇక ప్రాథమిక వైద్య పరీక్షల అనంతరం వారిని హ్యూస్టన్‌లోని జాన్సన్ స్పేస్ సెంటర్‌కు తరలిస్తారు. అక్కడ కొన్ని రోజుల పాటు వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులు నిశితంగా గమనిస్తారు. వ్యోమగాముల ఆరోగ్య పరిస్థితిని నానా వైద్యులు క్షుణ్ణంగా పరిశీలించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాకే కుటుంబ సభ్యులు వారిని కలుసుకునేందుకు అనుమతిస్తారు. ఇక అంతరిక్షంలో వ్యోమగాముల అనుభవాలను కూడా నాసా రికార్డు చేయనుంది. సుదీర్ఘకాలం అంతరిక్షంలో ఉన్న సమయంలో ఎదురైన సవాళ్లు, అనుభవాలు వంటివన్నీ తెలుసుకుని నాసా అధికారులు రికార్డు చేసుకుంటారు. చివరిగా వ్యోమగాములను తమ కుటుంబసభ్యులను కలుసుకునేందుకు అనుమతి ఇస్తారు. భూమ్మీదకు వచ్చాక తాను ముందుగా కుటుంబసభ్యులతో పాటు పెంపుడు శునకాలను కూడా చూడాలనుకుంటున్నట్టు- సునీతా విలియమ్స్ ఇటీవల పేర్కొన్నారు. గతేడాది బోయింగ్ స్టార్‌లైనర్ వ్యోమనౌకలో ఎనిమిది రోజుల అంతరిక్ష యాత్ర కోసం వెళ్లిన ఇద్దరు వ్యోమగాముల సాంకేతిక సమస్యల కారణంగా అక్కడే తొమ్మిది నెలల పాటు- చిక్కుకుపోయిన విషయం తెలిసిందే.

ఆరోగ్య పరిస్థితుల దృష్టా సునీతాను వైట్‌హౌస్‌కు పిలవలేదు: ట్రంప్

న్యూయార్క్(జనంసాక్షి):సుదీర్ఘ నిరీక్షణ ఫలించి ఎట్టకేలకు అంతరిక్షం నుంచి పుడమికి చేరుకున్నారు భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్ మరో వ్యోమగామి బుచ్ విల్మోర్. వీరిని రోదసి నుంచి తీసుకొచ్చిన స్పేస్‌ఎక్స్ వ్యోమనౌక బుధవారం తెల్లవారుజామున సురక్షితంగా భూమికి చేరింది. దీంతో యావత్ ప్రపంచం వీరికి సాదర స్వాగతం పలికింది. వీరి రాకపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. వ్యోమగాములను వైట్‌హౌస్‌కు ఎప్పుడు పిలుస్తారన్న ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు.''వారు ఇన్నాళ్లూ అంతరిక్షంలో ఉన్నారు. అక్కడ మన శారీరక స్థితిలో చాలా మార్పులు ఉంటాయి. శరీరం తేలికగా మారుతుంది. గురుత్వాకర్షణ శక్తి ఉండదు. ఆ పరిస్థితుల నుంచి భూమికి చేరుకున్నారు. ఇక్కడి వాతావరణానికి మళ్లీ అలవాటుపడటం అంత సులువు కాదు. అందుకే వారిని ఇప్పుడే శ్వేతసౌధానికి ఆహ్వానించలేదు. ఇంకా చాలా సమయం ఉంది. వాళ్ల పరిస్థితి మెరుగుపడిన తర్వాత ఓ

అభివృద్ధి, సంక్షేమ, సేవారంగ
ప్రగతిశీల బడ్జెట్

- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ.చిన్నారెడ్డి

హైదరాబాద్, మార్చి 19 (జనంసాక్షి) : రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క బుధవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ అభివృద్ధి, సంక్షేమ, సేవారంగా, ప్రగతిశీల బడ్జెట్ అని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి అన్నారు. బుధవారం డా. బీ ఆర్ అంబేద్కర్ సచివాలయం మీడియా సెంటర్ లో చిన్నారెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్ ప్రగతికి బాటలు వేస్తుందని, అభివృద్ధి, సంక్షేమ రంగాలకు సమపాళ్ళలో నిధుల కేటాయింపులు జరిగాయని చిన్నారెడ్డి పేర్కొన్నారు. సేవారంగానికి సింహ భాగం ఇచ్చిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి దక్కుతుందని, వృద్ధి రేటు గణనీయంగా సాధించామని, తలసరి ఆదాయం 1.8 శాతం పెరిగిందని చిన్నారెడ్డి అన్నారు. విద్యా, వైద్యం, వ్యవసాయం, నీటి పారుదల, విద్యుత్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, పట్టణాభివృద్ధి రంగాలకు బడ్జెట్ లో పెద్ద పీట వేషారని చిన్నారెడ్డి పేర్కొన్నారు. జీ ఎస్ డీ పీ 10.1 శాతం నమోదు కావడం గొప్ప విషయం అని అన్నారు. బడ్జెట్ ను విశ్లేషణ చేస్తే ఫ్యూచర్ సిటీ, మూసి సుందరీకరణ, హైదరాబాద్ మహా నగరంగా అభివృద్ధి చెందడం ఖాయమని చిన్నారెడ్డి తెలిపారు.

గుండెపోటుతో పదో తరగతి విద్యార్థి మృతి

చెన్నారావుపేట, మార్చి 19 (జనం సాక్షి): గుండెపోటుతో పదో తరగతి విద్యార్థి మృతి చెందిన సంఘటన మండలంలోని జల్లి గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. ఇదే గ్రామానికి చెందిన పింగిలి రజనీకర్ రెడ్డి-నవతల ఏకైక కుమారుడు పింగిలి అశ్వంత్ రెడ్డి(15) నర్సంపేటలోని మదర్స్ ల్యాండ్ స్కూల్ లో 10వ తరగతి చదువుతున్నాడు. ఈనెల 21న జరిగే పరీక్షల లో పదవ తరగతి పరీక్ష రాసి ఉత్తీర్ణత పొందాల్సిన విద్యార్థి బుధవారం ఉదయం 10 గంటల సమయంలో గుండెపోటు రావడంతో చికిత్స నిమిత్తం నర్సంపేట ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఒక్కగానొక్క కుమారుడు గుండెపోటుతో మృతి చెందడంతో తల్లిదండ్రులు రోదిస్తున్న తీరు పలువుని కంటతడి పెట్టించింది. మృతుడి కుటుంబాన్ని మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి పరమార్శించారు. విద్యార్థి మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు.

అర్ధరాత్రి బాలికల హాస్టల్లో అలజడి

- గోడ దూకి లోపలికి వచ్చిన స్కూల్ అటెండర్
- పట్టుకొని పోలీసులకు అప్పగించిన హాస్టల్ సిబ్బంది

ఖమ్మం, (జనం సాక్షి): ఖమ్మం నగరంలోని ఎన్ఎస్పీ క్యాంపు లో ఉన్న ఎస్సీ బాలికల వసతి గృహం (బి) లో మంగళవారం అర్ధరాత్రి అలజడి చెలరేగింది. ఓ యువకుడు రాత్రి 11 గంటల సమయం తర్వాత బాలికలు బస చేస్తున్న వసతి గృహం లోకి దర్జాగా గేటు దూకి చొరబడ్డాడు. దీంతో వసతి గృహంలో విద్యార్థినిలు భయాందోళనకు లోనయ్యారు. హాస్టల్లో రాత్రి విధులు నిర్వహించే సిబ్బంది ఆ యువకుడిని పట్టుకున్నారు.

ఇదీ జరిగింది..

ఎన్ఎస్పి క్యాంపులో ఎస్సీ బాలికల వసతిగృహాలు మూడు ఉన్నాయి. వీటిలో బస చేసే విద్యార్థినిలు పక్కనే ఉన్న ఎన్ఎస్పి ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తుంటారు. పాఠశాలలో మంగళవారం జరిగిన ఓ కార్యక్రమం తర్వాత అదే పాఠశాలలో అటెండర్ గా పనిచేస్తున్న యువకుడు అర్ధరాత్రి 11 గంటలు దాటిన తర్వాత వసతి గృహానికి చేరుకొని గేటు దూకి లోపలికి ప్రవేశించాడు. ఈ విషయాన్ని గుర్తించిన హాస్టల్ సిబ్బంది అతన్ని పట్టుకొని విచారించగా ఎన్ఎస్పి క్యాంపు లోని పాఠశాలలో అటెండర్ గా పనిచేస్తున్న యువకుడిగా ఒప్పుకున్నాడు. దీంతో సిబ్బంది పోలీసులకు సమాచారం అందించగా టూ టౌన్ పోలీసులు హాస్టల్ కు చేరుకొని జరిగిన సంఘటనపై విచారించారు. ఆ యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. బిర్యానీ తీసుకుని హాస్టల్ గేటు దూకి హాస్టల్లోకి ప్రవేశించినట్లు ఆ యువకుడు ఒప్పుకున్నాడు. అర్ధరాత్రి అంత అలజడి జరిగినా, విద్యార్థినిలు భయభ్రాంతులకు లోనైనా బుధవారం సాయంత్రం నాటికి కూడా వసతి గృహ సంక్షేమ అధికారి పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడం గమనార్హం. ఖమ్మం టూ టౌన్ సిఐ బాలకృష్ణ ను జనం సాక్షి ప్రతినిధి సంప్రదించగా తనకు ఘటనకు సంబంధించి ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు. జరిగిన ఘటన పై వివరాలు తెలుసుకునేందుకు స్వస్థత గృహ సంక్షేమ అధికారిని ఫోన్లో సంప్రదించే ప్రయత్నం చేయగా, ఫోన్ లిఫ్ట్ చేయలేదు. వసతిలో ఎటువంటి ఘటన జరిగిన అందుబాటులో ఉంటూ పరిస్థితిని సమీక్షించి చక్కదిద్దాల్సిన ఇన్చార్జి ఏ ఎస్ సి డి వో హైదరాబాదులో హాస్పిటల్ కు వెళ్ళినట్లు చెప్పాడు. జరిగిన సంఘటనపై ఎస్సీ డిడి కస్తాల సత్యనారాయణను వివరణ కోరగా, విషయాన్ని తనకు వసతి గృహ సంక్షేమ అధికారి ఘటన జరిగిన వెంటనే సమాచారం అందించారని తెలిపారు. గత వారం రోజులుగా వార్డెన్ కు అనుమానం వచ్చి నిఘా పెట్టారని, వార్డెన్ డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించినట్లు తెలిపారు. అర్ధరాత్రి బాలికల హాస్టల్ లో ఇంత అలజడి జరిగినప్పటికీ, ఖమ్మంలోని నివాసముండే డీడీ గాని, ఏఎస్సిడివో గాని హాస్టల్ కు చేరుకొని విద్యార్థులకు ధైర్యం చెప్పే ప్రయత్నం చేయకపోవడం విచారకరం. బుధవారం సాయంత్రం 6:00 తర్వాత డిడి సత్యనారాయణ వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులతో మాట్లాడటం గమనార్హం.

అండగా ఉంటాం

- టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్
- హస్తినాపురం కార్పొరేటర్ సుజాతా నాయక్‌కు భరోసా

హైదరాబాద్, మార్చి 19 (జనంసాక్షి) : హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ ఆదివాసి గిరిజన కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్‌తో కలిసి టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను కలిశారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి .. తనపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వివరించారు. తనకు జరిగిన అవమానంపై పార్టీ పరంగా అండగా నిలబడాలని కోరారు. స్పందించిన మహేష్ కుమార్ గారు.. సుధీర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఇప్పటికే పార్టీ సీరియస్ గా ఉందని, సీఎం గారు కూడా ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారని వివరించారు. పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని సూచించారు. బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ.. గిరిజన మహిళను ఇలా అవమానించడం దారుణమని పేర్కొన్నారు. ఈ సమస్యపై మీరు ఒంటరి అని అనుకోవద్దని, మేమంతా అండగా ఉంటామని పేర్కొన్నారు. సీఎం ఘటన విషయం మీకు అండగా ఉన్నారని భరోసా కల్పించారు. ఎఐసిసి సెక్రెటరీ చల్లా వంశీచందర్ రెడ్డి, ఎమ్మెల్సీ కె శంకర్ నాయక్‌ను, సాంస్కృతిక సారధి చైర్పర్సన్ వెన్నెల గద్దర్‌ను కూడా కలిశారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, కుట్ల నర్సింహా యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్ ,నేలపాటి రామారావు, గణేష్ నాయక్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జానకిరామ్, ఓరుగంటి నరేష్, తొకటి కిరణ్, మహిళా నాయకురాలు పుష్పలీల, లతా గౌడ్, గౌరీ, అనసూయ తదితరులు ఉన్నారు.

15 నెలలు దాటినా హామీల అమలులో విఫలం : కేటీఆర్

హైదరాబాద్, మార్చి 19 (జనంసాక్షి) : ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని మాజీమంత్రి కేటీఆర్ మండిపడ్డారు. సన్నబియ్యం కొంటామని చెప్పి ఇప్పటి వరకు ఆ ఊసే లేదని అన్నారు. ప్రజలకు రేషన్ బియ్యం ఇవ్వడంలో కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ఇచ్చిన హామీల్లో ఏదీ కూడా అమలు జరగడంలేదని.. అన్నింటిలో కటాఫ్‌లే అంటూ ఫైర్ అయ్యారు. సన్న బియ్యం అంటూ ఊదరగొట్టి ఉన్న బియ్యం కూడా ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం అంటూ మాజీ మంత్రి ఎక్స్ వేదికగా మరోసారి మాటల తూటాలు పేల్చారు. కొండనాలికకు మందేస్తే ఉన్న నాలిక ఊడింది అన్నట్టు - సన్నబియ్యం కోసం చూస్తే దొడ్డుబియ్యం కూడా ఇయ్యలే అంటూ ఫైర్ అయ్యారు. రైతుల నుంచి సన్నాలు కొన్నది లేదని.. సన్నాలకు బోనస్ రూ.500 ధర ఇచ్చింది లేదన్నారు. మార్చి నుంచి పేదలకు సన్నబియ్యం అని ప్రకటనలు ఇచ్చి.. పదో తేదీ దాటినా పేదలకు రేషన్ బియ్యం కూడా ఇవ్వని అసమర్థ ప్రభుత్వం అని అన్నారు. గురుకులాల్లో విద్యార్థులకు బుక్కెడు బువ్వ పెట్టని కాంగ్రెస్ సర్కార్.. సామాన్యులకు రేషన్ బియ్యం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తోందని విరుచుకుపడ్డారు. లక్ష 54 వేల మెట్రిక్ టన్నులకు గాను రేషన్ దుకాణాలకు కేవలం 62 వేల మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరా చేసి ఇందిరమ్మ ప్రభుత్వ చేతులు దులుపుకుందన్నారు. కొత్త ఏడాది ఉగాదికి సన్నబియ్యం అని సన్నాయి నొక్కులు నొక్కి ఉన్న బియ్యం ఊడబీకింది కాంగ్రెస్ ప్రభుత్వమంటూ మండిపడ్డారు. ప్రజాపాలన అంటే పస్తులేనా అని.. ఇందిరమ్మ రాజ్యం అంటే రేషన్ బియ్యం ఎగ్గొట్టుడేనా అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశ్నల వర్షం కురిపించారు.

ప్రవచనాలు ఎక్కువ.. పైసలు తక్కువ

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శలు

హైదరాబాద్, మార్చి19 (జనంసాక్షి) : తెలంగాణ బడ్జెట్ లో ప్రవచనాలు ఎక్కువ పైసలు తక్కువ ఉన్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. చెప్పిన మాటలే చెప్పడం తప్ప.. అందులో ఎలాంటి నిజాలు లేవన్నారు. ప్రభుత్వం కట్టిన అప్పు 30 వేల కోట్ల రూపాయలు మాత్రమే.. కానీ, లక్ష 40,000 కోట్లు- అప్పు కట్టినమని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారు.. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి 4, 37,000 కోట్ల రూపాయల అప్పు ఉంది.. కానీ, ఏడు లక్షల కోట్ల అప్పు అని కేసీఆర్ ప్రభుత్వంపై నిందలు వేశారు.. బడ్జెట్ బుక్ లో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినవన్నీ అబద్ధాలని తేలింది అని కవిత మండిపడ్డారు. ఇక, బడ్జెట్ లో ఆత్మస్తుతి, పరనింద తప్ప ఏం లేదని మండలి విపక్ష నేత మధుసూదనాచారి తెలిపారు. శుష్క ప్రియాలు, శూన్య హస్తాలే కనిపించాయి.. ఎన్నో హామీలను ఇచ్చి.. అన్ని తుంగలో తొక్కి.. ఆశల మీద నీళ్లు చల్లారు అని ఆరోపించారు. వైద్య, విద్య, మహిళ సంక్షేమంలో సరైన న్యాయం జరగలేదు.. రాష్ట్రాన్ని ఛిద్రం చేసి ఇబ్బందుల్లోకి నెట్టారు.. ఇది తిరోగమన బడ్జెట్ అని ఆయన పేర్కొన్నారు. కాగా, గత పదేళ్లలో కావాల్సిన నిధులు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం మాత్రమేనని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రాజెక్టులను నిర్మించింది కేసీఆర్ ప్రభుత్వం.. అవగాహన రాహిత్యం వల్ల కాంగ్రెస్ చేతగాని తనం వల్ల ప్రజలు నష్టపోతున్నారు అని మండిపడ్డారు. ఎండిపోయిన లక్ష ఎకరాలకు నష్ట పరిహారం ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.

రెండు రోజులపాటు యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్
యూనియన్స్ ఆందోళనా కార్యక్రమాలు

హైదరాబాద్, మార్చి 19 (జనంసాక్షి) : యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ 2 రోజుల (48 గంటలు) ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చింది. మార్చి 23 అర్ధరాత్రి నుండి 2025 మార్చి 25 అర్ధరాత్రి వరకు ఈ కింది డిమాండ్లు, అంశాలపై నిరంతర సమ్మె కొనసాగనుందని తెలిపాయి. అన్ని కేడర్లలో తగినంత నియామకాలు, అన్ని తాత్కాలిక ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశాయి. అన్నీ బ్యాంకుల శాఖలలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని, ఉద్యోగులు సంతృప్తికరమైన కస్టమర్ సేవలను విస్తరించలేకపోతున్నారని పేర్కొన్నాయి. ప్రభుత్వ రంగ బ్యాంకులు ప్రభుత్వ పథకాలన్నింటినీ అమలు చేస్తున్నాయని, పీఎస్‌బీలకు కస్టమర్లకు సేవ చేయడానికి తగినంత సిబ్బందిని అందించడం లేదని, ప్రభుత్వ రంగ బ్యాంకులు తగినంత సిబ్బందిని ఎలా కోల్పోతున్నాయో వివరించాయి. 2013 నుంచి 2024 వరకు ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో 1.39 లక్షల మంది ఉద్యోగుల సంఖ్య తగ్గిపోయిందని తెలిపాయి. ఇదే సమయంలో ప్రైవేట్ బ్యాంకుల్లో ఉద్యోగుల సంఖ్య 2,29,124 నుంచి 8,46,530కి పెరిగిందని పేర్కొన్నాయి. సంతృప్తికరమైన కస్టమర్ సేవలను విస్తరించడానికి, ఉన్న సిబ్బందిపై అనవసరమైన పనిభారాన్ని తగ్గించడానికి అన్ని శాఖలలో తగినంత సిబ్బందిని అందించడానికి తగినంత నియామకాలు చేయాలని డిమాండ్ చేశాయి. బ్యాంకింగ్ పరిశ్రమలో వారానికి 5 రోజుల పనిని అమలు చేయాలని డిమాండ్ చేశాయి. ఆర్బీఐ, బీమా కంపెనీలు మొదలైన వాటితో సహా మొత్తం ఆర్థిక రంగంలో, వారు వారానికి 5 రోజుల పని విధానాన్ని అనుసరిస్తున్నారని, ప్రభుత్వంలో కూడా ఇది 5 రోజుల పని విధానమని, ఐటీ రంగం సహా అనేక ప్రైవేట్ రంగాలలో కూడా, ఇది వారానికి 5 రోజుల పని విధానమని పేర్కొన్నాయి. యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ అనేది ప్రభుత్వ రంగ బ్యాంకులు, ప్రైవేట్ రంగ బ్యాంకులు, విదేశీ బ్యాంకులు, సహకార బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులలోని 8 లక్షలకు పైగా ఉద్యోగులు, అధికారులను సూచించే కింది 9 బ్యాంకు సంఘాల ఉమ్మడి సమన్వయ సంస్థ విడుదల చేసిన ప్రకటనలో డిమాండ్ చేశాయి. ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఏఐబీఈఏ), ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ కాన్ఫెడరేషన్ (ఏఐబీఓసీ), నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (ఎన్‌సీబీఈ), ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ (ఏఐబీఓఏ), బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బీఈఎఫ్ఐ), ఇండియన్ నేషనల్ బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (ఐఎన్‌బీఈఎఫ్), ఇండియన్ నేషనల్ బ్యాంక్ ఆఫీసర్స్ కాంగ్రెస్ (ఐఎన్‌బీఓసీ), నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ బ్యాంక్ వర్కర్స్ (ఎన్ఓబీడబ్ల్యూ), నేషనల్ ఆర్గనైజేషన్ ఆఫ్ బ్యాంక్ ఆఫీసర్స్ (ఎన్‌వోబీవో) బ్యాంకులు ఈ ప్రకటన విడుదల చేశాయి.

సిబ్బంది సమస్యల పరిష్కారానికే 'పోలీస్ దర్బార్'

- విధుల్లో నిర్లక్ష్యం వద్దు...అందరం సమన్వయంతో కలిసి పని చేద్దాం
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

(ప్రత్యేక ప్రతినిధి/ జనం సాక్షి)

సిబ్బంది సమస్యల పరిష్కారానికే పోలీసు దర్బార్ నిర్వహిస్తున్నట్టు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. రామగుండం కమిషనరేట్ హెడ్ క్వార్టర్స్ లో "దర్బార్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీ హాజరై ఏఆర్ పోలీస్ అధికారులు, సిబ్బంది తో మాట్లాడి సమస్యలను, వినతిలను ఒక్కొక్కరిని అడిగి తెలుసుకొని సమస్యలను వెంటనే పరిష్కరించే విధముగా చూస్తాం అన్నారు. ఏలాంటి సమస్య ఉన్న దర్బార్ లో చెప్పడం ఇబ్బందిగా ఉంటే ఆఫీస్ కి వచ్చి నేరుగా కలిసి చెప్పవచ్చన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ మనమందరం ఒక కుటుంబం. అందరం సమన్వయంతో క్రమ శిక్షణ, ప్రణాళికబద్ధంగా డ్యూటీ లను నిర్వర్తించాలని రామగుండం కమిషనరేట్ కి, తెలంగాణ పోలిస్ మంచిపేరు తీసుకురావాలన్నారు. సిబ్బంది క్రమశిక్షణతో, మంచిప్రవర్తన తో విధులు నిర్వర్తించినప్పుడు అదికారులు తమ వెంట ఉంటామన్నారు. సిబ్బందికి చేయవలసిన విధులు, చేయకూడని పనుల గురించి పలు సూచనలు, ఆదేశాలు చేయడం జరిగింది. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి, విధులలో నిర్లక్ష్యం వహించినట్లైతే, పోలీస్ శాఖ ప్రతిష్ట కి భంగం కలిగించే విధంగా ప్రవర్తించిన శాఖ పరమైన చర్య తీసుకొవడం జరుగుతుందన్నారు. పోలీస్ శాఖ మరియు యూనిఫామ్ మీద గౌరవం ఉంటే చట్ట వ్యతిరేకమైన పనుల మీద ఆలోచన రాదు అన్నారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ ఉండాలి క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోండి. మానసిక శారీర ఒత్తిడి నుండి దూరం కావచ్చు అన్నారు. వ్యక్తిగత కారణాలతో ఎదురయ్యే మానసిక ఒత్తిళ్లు చాలా ప్రమాదకరమని కొన్ని సందర్భాల్లో ఈ ఒత్తిళ్ల కారణంగా ఆరోగ్య సమస్యలు ఎదుర్కోనాల్సి వస్తుంది. కొన్ని సందర్భాల్లో ఒత్తిళ్లు తట్టుకోలేక క్షణికావేశంలో లో తప్పుడు నిర్ణయాలు తీసుకునే ముందు మీ కుటుంబ గురించి ఆలోచించాలని సూచించారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి మెడికల్ క్యాంపు నిర్వహించి సిబ్బంది అధికారులు మరియు వారి కుటుంబ సభ్యులకు హెల్త్ చెకప్ చేయించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ సీ. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఆర్ఐ లు దామోదర్,వామన మూర్తి, సంపత్, ఆర్ ఎస్ఐ లు, సిబ్బంది పాల్గొన్నారు.

గల్ఫ్ కార్మికులను, ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

- ఎన్నారై బీఆర్ఎస్ బహ్రెయిన్ శాఖ అధ్యక్షులు రాధారపు సతీష్ కుమార్

హైదరాబాద్, మార్చి 19 (జనంసాక్షి) : కాంగ్రెస్ ప్రభుత్వం నేడు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో గల్ఫ్ కార్మికుల కు మల్లి మొండి చేయి చూపించి మోసం చేసిందని ఎన్నారై బీఆర్ఎస్ బహ్రెయిన్ శాఖ అధ్యక్షులు రాధారపు సతీష్ కుమార్ విమర్శించారు. ఎన్నికల కంటే ముందు గల్ఫ్ సంక్షేమానికి నిధులు, ప్రత్యేక ప్యాకేజీని కేటాయిస్తామని మేనిఫెస్టోలో చెప్పిన కాంగ్రెస్ పార్టీ బడ్జెట్‌లో మాత్రం నిధులు చేటాయించ లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో గల్ఫ్ వలసలు తగ్గితే మల్లి కాంగ్రెస్ ప్రభుత్వం లో గల్ఫ్ వలసలు పెరిగాయని, ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు బడ్జెట్లో భరోసా దక్కలేదు, ఆశించిన స్థాయిలో నిధులు దక్కలేవు. అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేసింది. రైతులకు సరిగా పంటలకు సాగు నీరు ఇవ్వక పంటలు ఎండి పోవడంతో మల్లి గల్ఫ్ వలసలు మొదలయ్యాయి . కాంగ్రెస్ ప్రభుత్వం లో నాటి ఉమ్మడి పాలనా పరిస్థితి కన్పిస్తున్నదని, ప్రజా పాలనా అంటూ ఆరు గ్యారెంటీలు ఇస్తామని చెప్పి వారెంటీ లేని గ్యారెంటీలు ప్రజలను నిండు మోసం చేసిందికాంగ్రెస్ ప్రభుత్వం. ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపించారు. కాంగ్రెస్ ప్రజా పాలనా అంటేనే అబద్దాల పార్టీ అయిందని ప్రజలకు అర్థమైంది అని అన్నారు. గల్ఫ్ కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకునేది కేసీఆర్ మాత్రమేనని స్పష్టం చేశారు. తెలంగాణ ఏర్పడక ముందు సరైనా ఉపాధి గల్ఫ్ దేశాలకు వలసలు పోవడానికి ప్రధాన కారణం కాంగ్రెస్, బీజేపీ పార్టీలేనని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమాన్ని ఆర్థికాభివృద్ధిని కాంక్షించి అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా తెలంగాణకి ఒక్క రూపాయి ఇవ్వకపోడం సరికాదన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో ఆ రెండు పార్టీ నాయకులని ప్రజలు ఊర్లో తిరిగే పరిస్థితి లేకుండా చేస్తారన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
20 ఫిబ్రవరి 2025
తెలంగాణ

పిచ్చుక కిచ కీచలు ఏవి?

(నేడు ప్రపంచ పిచ్చుకల దినోత్సవం సందర్భంగా)

పిచ్చుకల కిచకిచలు, కిటకిటలు ఏవి ? మాస్‌గా వందల సంఖ్యలో కనిపించి అలరించిన,పర్యావరణ పరిరక్షణ కోసం ఉపయోగపడ్డా ఊర పిచ్చుకలు ఇప్పుడు అదృశ్యం అవుతున్నాయి .మనిషి వాటిని దూరం అయ్యాడు!మనిషి విధానాలు పక్షి జాతిని దూరం చేసుకుంటున్నాడు! మనిషి కక్కుర్తి అలా చేసింది. కొందరు మనుషులు నేటికీ వాటి పరి రక్షణ కోసం కృషి చేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం పిచ్చుకల రక్షించే పనిలో ఉన్నారు.

పిచ్చుకల కోసం ధాన్యం గుత్తులు

ఆయన పేరు పోలివర్తి గాలి నాయుడు. ఆయన రిటైర్డ్ టీచర్ పక్షులంటే ఆయనకు ఎంతో ప్రేమ. ఆయన తన పెన్షన్ డబ్బులు నుంచి లక్ష రూపాయలు ఖర్చు చేసి ప్రతి సంవత్స రం తనకున్న పొలంలోని ఒక ఎకరంలో ధాన్యం పండించి, మరి ధాన్యం గుత్తులను తయారు చేసి వాటిని ఊరపిచ్చుకలు తిరిగే ప్రాంతాలలో కడుతూ ఉంటారు. ఇందుకోసం ఆయన ప్రత్యేకంగా హరిత వికాసం ఫౌండేషన్ను ఏర్పాటు చేశారు. దీని ద్వారా పిచ్చుకల పరిరక్షణ ప్రచారం చేస్తూ ఉంటారు. తన కార్యక్రమాల వల్ల పిచ్చుకల సంఖ్య పెరిగిందని పేర్కొంటూ ఉంటారు అయన. పర్యావరణ పరిరక్షణ కోసం జీవ వైవిధ్యం కోసం పిచ్చుకలు అవసరం అని ఆయన పేర్కొంటారు.

సూరత్‌లో పరేష్ పటేల్ : గుజరాత్‌లోని సూరత్ ప్రాంతంలో పరేష్ పటేల్ అనే ఒక వ్యక్తి పిచ్చుకల గూళ్ళు తయారు చేస్తూ ఉంటారు ఆయన ఇప్పటివరకు 50వేల పిచ్చుక గూళ్లను పంపిణీ చేశానని పేర్కొంటారు. పిచ్చుకల పరిరక్షణ అవసరమని గుజరాత్లో ఆయన ప్రచారం చేస్తూ ఉంటారు. ఇందుకయ్యే ఖర్చును ఆయనే స్వయంగా భరిస్తూ ఉంటారు. పర్యావరణ పరిరక్షణ తో పాటు పంటల కోసం కూడా పిచ్చుకలు అవసరమని పేర్కొంటారు. నిజానికి పిచ్చుకలు పొలాల్లో భూముల్లో పంటలు నాశనం చేసే క్రిమి కీటకాలను తింటూ ఉంటాయి. వాటిని మనం చూస్తున్నాం కూడా, చైనాలో గతంలో పిచ్చుకల వల్లే పంటలు నాశనం అవుతున్నాయని వాటిని వెతికి వెతికి మరీ చంపేశారు అంటారు. రెండేళ్ల తర్వాత వాస్తవ పరిస్థితి తెలుసుకున్న అనంతరం ఊరపిచ్చుకలను పెంచడం ప్రారంభించారట ,వాటి ప్రాధాన్యత అంతటిదే మరి! వివిధ రకాల పొల్యూషన్ కారణంగా పట్టణ ప్రాంతాలలో పిచ్చుకలు తగ్గిపోయాయి. ఎక్కడికక్కడ అవి వలస వెళ్లే పరిస్థితి ఉంది. భూమిని దున్నే సమయంలో క్రిమి కీటకాలు బయటకు వస్తూ ఉంటాయి. అప్పుడు మనం కొంగలను, పిట్టలను, వివిధ రకాల పక్షులను ఆ ట్రాక్టర్ వెంటే క్రిమి కీటకాలను తినడానికి అవి పోటీ పడుతూ ఉంటాయి. మనకు ఒక రకంగా పక్షులు ఎంతో ఉపయోగపడతాయి అనడానికి ఇది ఒక ఉదాహరణగా పేర్కొనవచ్చు. మనిషి పిచ్చుకలను చూసి నేర్చువాల్సింది చాలా ఉంది.కూత మాత్రమే కాదు, దాని బుద్ధి కూడా ఘనమే!పిచ్చుక ఏం నేర్పుతుంది? మనకు చాలా,చాలా నేర్పుతుంది. మనిషి తనాన్ని నేర్పుతుంది. జీవితం అంటే ఒక పోరాటం అని దారి చూపుతుంది. జీవితాన్ని ఎలా చక్క దిద్దుకోవాలో నేర్పుతుంది. ఎస్ ఇది నేల మీది నిజం. పిచ్చుకలు ఇంటిలోకి వస్తే లక్ష్మి కటాక్షం అంటారు.రెండు పిచ్చుకలు వస్తే వివాహం లాంటి శుభకార్యం జరుగుందనే నమ్మకం ఉంటుంది.పిచ్చుక అంటేనే శుభ సూచిక అంటారు.

సంగీతం వింటున్న ఫీలింగ్

అన్నింటికీ మించి పిచ్చుకల కిచకిచలు చెవులకు వినసొంపు గా ఉంటాయి.మంచి సంగీతాన్ని వింటున్న ఫీలింగ్ ఉంటుం ది. పిచ్చుకలు ఒకనాడు పంట చేలల్లో, పల్లె ముంగిళ్లలో, ధాన్యపు రాశుల్లో కిలకిలమంటూ సందడి చేసేవి. నాడు గ్రామాల లోని ఇళ్ల ముంగిట ఇవి గుంపులుగా వాలడం ఏదో అలికిడి అవగానే తుర్రుమని ఎగరడం వంటి దృశ్యాలు సందడిగా చూడముచ్చటగా కనువిందు చేసేవి.ఇప్పుడు కూడ ఈ దృశ్యాలు కని పిస్తాయి.కాని అభివృద్ధి పేరిట జరుగుతున్న పల్లెలు,జీవన విధ్వంసం కారణంగా అంతా కాలుష్య మయం అయి తగ్గాయి.

ఇవి దిగుడు బావులలోకి వేలాడుతున్న చెట్లపై కట్టుకున్న గూళ్లు చాలా అద్భుతంగా ఉండేవి. ఇవి పూరిళ్ల చూరులలో గూళ్లు కట్టుకొని జనావాసాలతో కలిసిపోయి ఉండేవి. మానవుడు పెంచుకుంటున్న సాంకేతిక పరిజ్ఞానం,అభివృద్ధి నమూనాలు,వీటి మనుగడకు శాపంగా మారాయి.సెల్ ఫోన్ తరంగాల రేడియేషన్, కాలుష్యం కారణంగా ఇవి ప్రకృతి నుంచి కనుమరుగవుతున్నాయి. జనావాసాలతో మమేకమై జీవిస్తున్న వీటి విషయాలలో ఇవి మెత్తని పీచు వంటి వాటితో గూడు కట్టడం, గుడ్లను పొదగడం, నోటితో ఆహారా న్ని తెచ్చి పిల్లలకు అందించటం, ఆ పిల్లలు రెక్కలొచ్చి ఎగిరెంత వరకు జాగ్రతగా కాపాడటం మనకు తరచూ కనిపించే, ఈ దృశ్యాలు మనం చూస్తూ ఉంటాము. తల్లి ఎవరికైనా తల్లే. ప్రేమ కు, ఆప్యాయతకు ఈ దృశ్యాలు ప్రతీక గా పేర్కొనవచ్చు. మనిషిలో మానవత్వం రోజు రోజుకు లేకుండా పోతున్న నేప థ్యంలో ఈ పిచ్చుకలను చూసి నేర్చువాల్సింది చాలా ఉంది.

బతికే విధానం నేర్పుతుంది!

ఎలా బతుకు తారో మమ్మల్ని చూసి నేర్చుకోండి,జీవించే స్టైల్ మాది ఒకసారి చూడండి. అనే విధంగా మనిషిని హెచ్చరిస్తు న్నట్లు కనిపిస్తుంది. అందుకే పిట్ట బతుకు నాకు నచ్చుతుంది.

పిచ్చుక లు అన్యోన్యతను,ప్రేమను నేర్పుతాయి! ఒక్కసారి వాటి గూళ్ళను,వాటి పిల్లలను చూడండి! వాటి కూత లను వినండి! ఆస్వాదించండి! మిమ్మల్ని మీరు తీర్చి దిద్దుకుంటారు! మార్చుకుంటారు! ఇదంతా పలు రీసెర్చ్ ల ద్వారా గుర్తించిన ప్రపంచ దేశాలు ప్రతి సంవత్సరం మార్చి 20 న ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాయి. ఈ పిచ్చుకల ప్రాధాన్యతను గుర్తించిన భారత ప్రభుత్వం తపాలా బిళ్లను కూడా విడుదల చేసింది. జనావాసాల మధ్య నివసిస్తున్న పిచ్చుకల మనుగడకు ప్రమాదం ఏర్పడితే అది మానవ మనుగడకు కూడ ఇబ్బంది గానే పరిగనించాలి.

పర్యావరణ పరిరక్షణ కోసం

ప్రపంచ దేశాలు "ప్రపంచ పిచ్చుకల దినోత్సవము" సందర్భంగా పర్యావరణ పరి రక్షణకు పిచ్చుకలు ఎంత అవసరమో పలు సెమినార్లు పెట్టి వివరిస్తూ ఉంటాయి! మన దేశంలోని పల్లెల్లో,పట్టణాల్లో ఎక్కడ చూసినా పిచ్చుకలు,వాటి కూతలు,కిచ కిచ అంటూ వినిపిస్తూంటాయి.మా ఇంటి లోనే మేము వాటికీ ప్రత్యేకంగా పిచ్చుక గూడులు ఏర్పాటు చేసాము,మా ఇంటి ఆవరణలో పిచ్చుకల కిచ కిచలు నిరంతరం వినిపిస్తుంటాయి.నేను స్వయంగా అమెరికా లోనూ ఈ పిచ్చుక లను చూసాను,అక్కడ మందలకు,మందలే ఇవి కనిపిస్తాయి. పిచ్చుకల కోసం ఒక ప్రత్యేక దినం ఉంది,సరే కాని వీటి సంరక్షణ నిరంతరం ఒక యజ్ఞంలా సాగాలి! ఖాన్ చుడి కో బచాలెంగే. (ఉర్దూలో పిచ్చుకను ఖాన్ చుడీ అంటారు) మన కోసం,మన నేల భవిష్యత్తు పరి రక్షణ కోసం యిు పిచ్చుక జీవితం చూడండి.

పిచ్చుకలను రక్షించుకుందాం.

పిచ్చుక నేర్పే జీవితంను ఒక్కసారి మనుషులు స్టడీ చేయాలి. తన పిల్లల్ని గూడును నిర్మించుకుని కాపాడుకునే తీరు ను ఒక్క సారి గమనిస్తే ఎందుకు పనికిరాని క్రికెట్ చూస్తూ దినం అంతా ఇంటిలో కూర్చుని కేరింతలు కొడుతూ తమ కర్తవ్యాన్ని మరిచి పోయే కోట్ల మంది యువతకు స్వయం కృషి విలువను తెలుసు కుని, తమని తాము జాగృతం చేసుకునే అవకాశం యువతకు వస్తుంది. అందుకే క్రికెట్ చోడో దేశం దుస్థిని సరిదిద్దే అవకాశం వచ్చింది. ఆ దిశన యోచించండి. సమయం వృధా వద్దు. మందిర్, మస్జీద్ రాజకీయాలతో, హిందూ, ముస్లిం, సిక్కు, ఈసాయి అంటు విభజన రాజకీయాలు చేసే వారికి బుద్ధి చెప్పే సమయం వచ్చింది. జాగో.

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు,
9951865223,

మనతెలుగు మనవెలుగు

మనపలుకు మనకులుకు

అమ్మభాష ఆంధ్రము చిమ్ముతుంది ప్రకాశము
అమ్మభాష మధురము చిందుతుంది
మరందము
అమ్మభాష అమృతము నిలుస్తుంది
కలకాలము
అమ్మభాష సుమము చల్లుతుంది సౌరభము
అమ్మభాష అందలము ఆరోహణము
అవశ్యము
అమ్మభాష మార్గదర్శకము కనబరుస్తుంది
మంచిపథము
అమ్మభాష పండినఫలము పదాలు
పనసతొనలు
అమ్మభాష పఠనీయము ఇస్తుంది విజ్ఞానము
అమ్మభాష ప్రియము పెంచుతుంది
బాంధవ్యము
అమ్మభాష సాధనము చేకూరుస్తుంది
సౌభాగ్యము
అమ్మభాష భండారము వజ్రవైఢూర్యాలకు
నిలయము
అమ్మభాష అమరము అమృతముతో
సమానము
అమ్మభాష అమూల్యము గౌరవానికి ప్రతీకము
అమ్మభాష అజంతము పలుకుబడులకు
ప్రాణము
అమ్మభాష సుజలము చక్కెర పానీయము
అమ్మభాష సౌమ్యము పదలాలిత్యానికి
ప్రఖ్యాతము
అమ్మభాష పలుప్రక్రియలకుస్థానము
అవధానాలకు ఆలవాలము
అమ్మభాష ఆదర్శము అందరికీ
అనుసరణీయము
అమ్మభాషకు అంకితమవుదాం అమ్మను
ఆరాధించుదాము
అమ్మకుజేజేలు పలుకుదాము అమ్మభాషను
వ్యాపిద్దాము

గుండ్లపల్లి రాజేంద్రప్రసాద్,
భాగ్యనగరం

దివి నుండి భువికి

సమస్త చరాచరాల సహన సునీత
అంతరిక్ష యాత్ర చరిత్రలో విశ్వమానవ పునీత
ఏ మబ్బుతునక ఏ రూపంలో అగుపించిందో
ఏ మేఘమాలిక ఏ చిత్రంలో కనిపించిందో
అపరిమిత కాల వ్యవధిలోనే
నీలి గగన సౌందర్యాన్ని ఏ సాంకేతిక భాషలో
రాసిందో
పైనుండి దూకిందనే గంగని కొలిచే దేశం ఇది
అర్చనకు అర్హమైన మహిళ నీవు
విజ్ఞానపు సారమైన మగువ నీవు నేడు
అంబురాన చుక్కలన్నీ నీకు వీడ్కోలు పలికినా
వనంలోన పువ్వులన్నీ నిన్ను స్వాగతిస్తున్నాయి

కోటం చంద్రశేఖర్
9492043348

అంతరిక్ష అన్వేషణలో...ఓ చారిత్రాత్మక విజయం..!

యావత్ ప్రపంచం ప్రార్థించినట్లే సునీతా విలియమ్స్ మరియు బుచ్ విల్మోర్ లు భార రహిత స్థితి నుంచి విజయవంతంగా పుడమి గురుత్వాకర్షణకు చేరువయ్యారు.కేవలం 8 రోజుల రోదసి యాత్రకు బయలుదేరి,సాంకేతిక సమస్యలతో అనూహ్య పరిణామాల మధ్య అక్కడే 288 రోజులు వుండిపోయి చరిత్రలో ఓ సాహస యాత్ర కు స్ఫూర్తితో "అంతరిక్ష జీవం"పోశారు. 18 గంటల అంతరిక్ష ప్రయాణం అనంతరం బుధవారం ఉదయం 3:27 కు డ్రాగన్ వ్యోమనౌక ఫ్లోరిడా తీరంలో సముద్రంలో సాఫ్ట్ ల్యాండింగ్ కావడంతో గత తొమ్మిది నెలలుగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం సాక్షిగా ఎన్నో విధి విసిరిన ట్విస్ట్ లతో కొనసాగినా...ఓ నిజ జీవిత కథ సుఖాంతం అయ్యిందని చెప్పవచ్చు.క్యాప్సూల్ నుంచి బయటికి వస్తూ నవ్వుతూ అభివాదం చేసిన సునీత మూడో అంతరిక్ష యాత్ర ప్రయాణం కొన్ని దశాబ్దాల పాటు భవిష్యత్తు తరాలకు ప్రేరణగా నిలిచిందని చెప్పవచ్చు.రాబోయే కాలంలో మానవ సహిత అంతరిక్ష యాత్రలకు నేటి యువత ఆసక్తిగా అడుగులు వేయడానికి ఈ ఉదయం నాంది పలికింది.స్వాగత ప్రభాత గీతమయ్యింది..!

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం భూమి నుంచి 400 కిలో మీటర్ల ఎత్తులో వుండి గంటకు 28 వేల కిలోమీటర్ల వేగంతో భూమి చుట్టూ పరిభ్రమిస్తూ వుంటుంది.అందువల్ల అందులోని వ్యోమగాములు రోజుకు 16 సార్లు సూర్యోదయం మరియు సూర్యాస్తమయాలను వీక్షిస్తారు.భారరహిత స్థితిలో వుంటూ అక్కడ ప్రయోగాలు, పరిశోధనలు చేయడమంటే ప్రతీ సెకన్ అదో అతిపెద్ద సాహసమనే చెప్పవచ్చు.ఈ యాత్రతో కలిపి సునీత అంతరిక్షంలో 62 గంటల 6 నిముషాలు స్పేస్ వాక్ చేసి నవచరిత్రను లిఖించారు. అంతరిక్షపు కాంతి కాలుష్యం, భూమిపై జరిగే ప్రకృతి విపత్తులు,భూ వాతావరణం వంటివి ఐఎస్ఎస్ నుంచి అధ్యయనం చేయవచ్చు.అక్కడ వ్యోమగాము లు ప్రస్తుతం అంతరిక్ష వ్యవసాయం, జీనోమ్ ఎడిటింగ్, డీఎన్ఏ సీక్వెన్సింగ్, కృత్రిమ రక్తం, ప్రోటీన్ క్రిస్టల్ వంటి ఎన్నో వినూత్న విభిన్న అంశాలపై ప్రయోగాలు చేస్తున్నారు.త్రీడీ ముద్రిత మానవ కణజాలం,కొత్త పదార్థాల తయారీ వంటి వాటికి జీవం నింపుతున్నారు.సునీత మరియు విల్మోమ్ లు కూడా ఈ యాత్రలో అంతరిక్ష ప్రయోగాల్లో తమవంతుగా పాలుపంచుకున్నారు.స్పేస్ వాక్ చేస్తూ ఐఎస్ఎస్ మరమ్మతులు

కూడా చేశారు.ఎంతో మానసిక ఒత్తిడిని అధిగమిస్తూనే జీవనయానాన్ని అంతరిక్ష వేదికగా కొనసాగించారు.

ఏదేమైనా అంతరిక్ష యాత్రలంటే మనం రాసేంత,మాట్లాడేంత సులభమేమీ కాదు.చిన్న సాంకేతిక లోపం తలెత్తితే ఒక్క సెకన్ లోనే తలరాతలు మారిపోతాయి.ప్రాణాలు అంతరిక్షంలోనే కలిసిపోతాయి.కల్పనా చావ్లా లాంటి ధృవతారల జీవితం మనకంతా తెలిసిందే.అయినా అక్కడే ఆగకుండా, నిరాశ నిస్పృహలు చెందకుండా మానవ పురోగతి కోసం అంతరిక్ష ప్రయాణాలను శాస్త్రవేత్తలు కొనసాగిస్తూనే వున్నారు. విశ్వరహా స్యాల అన్వేషణలో ఎన్నో సవాళ్ళను ఆత్మవిశ్వాసంతో, అకుంఠిత దీక్షతో అధిగమిస్తూనే వున్నారు.ఇప్పుడు అంతరిక్షం నుంచి వచ్చిన సునీత కూడా పూర్తిగా ఆరోగ్య పరంగా కోలుకోవడానికి కొన్ని నెలల సమయం పడుతుంది..

ఇప్పటికీ ప్రపంచ వ్యాప్తంగా సాంప్రదాయాల పేరిట అనాగరిక చర్యలు, పరువు హత్యలు, యాసిడ్ దాడులు,వరకట్న వేధింపు లు, లైంగిక దాడులు,లింగ వివక్షత వంటి ఎన్నో సంఘటనల్లో మహిళలు బాధితులు అవుతున్నారు.అమ్మాయిలకు చదువు అవసరమా?అందరూ అమ్మాయిలే పుట్టారా? అంటూనే వున్నారు.సావిత్రి భాయి పూలే,రుద్రమ దేవీ,మేరీ క్యూరీ,కల్పనా చావ్లా,టెస్సీ థామస్,మలాలా,ఆంగ్ సాన్ సూకీ, ద్రౌపది ముర్ము,సునీతా విలియమ్స్ వంటి వారి జీవితాలు కొన్ని శతాబ్దా లకు ప్రేరణ పాఠాలు అవుతాయి.ఒకప్పుడు వంటింటికే పరిమి తం అయిన "ఆమె" ఆలోచనలు నేడు అన్నిరంగాల్లో విశ్వాన్వే షణలో అంతరిక్ష హద్దులను దాటుకుంటూ రాకెట్ లాగా ముందుకూ వెళ్తూనే వున్నాయి ఇంకా మారని పురుషాధిక్య సమాజంలో..!చివరగా భవిష్యత్తు లో ఇలాంటి ఎన్నో అంతరిక్ష ప్రయోగాలతో మానవ పురోభివృద్ధి జరగాలని ఆశిస్తూ...

ఫిజిక్స్ అరుణ్ కుమార్
9394749536

ఆవాసం కరువై 'ఊర' పిచ్చుకల మాయం!

గూడు, ఆహారం లేక అవస్థలు

- పిచ్చుకలపై పావురాల ఆదిపత్యం
- అంతరిస్తున్న ఊర పిచ్చుక సంతతి

ఆదిలాబాద్ ప్రతినిధి, మార్చి 19 (జనంసాక్షి) : ఒకప్పుడు పల్లెల్లో ఎటూ చూసిన వందల సంఖ్యలో ఊర పిచ్చుకల కొలాహాలమైన శబ్దాలు వినిపించేవి. పూరి గుడిసెల్లో ఇంకా పురాతనమైన ఇళ్ళల్లో ఉండే సూర్ల కింద తమ గూళ్ళను నిర్మించుకుంటూ పిల్లల్ని పొదుగుతూ.. కనువిందు చేసేవి. అవి చేసే సందడి పల్లె ప్రజలకు ఎం తో ఆకట్టుకునేవి. ఇంటి ముంగిట వాకిలిలో అదేవిధంగా ఊరు బయట ఉండే పంట చేలల్లో పంటపై వాలి ధాన్య పు గింజలను తింటూ బుర్రున ఎగిరి బర్రు మని ఎగిరి పోయి తిరిగి గూళ్ళకు చేరి వాటిలో ఏం చక్కా నివసించ ేవి. చీకు చింతా లేకుండా వాటి కాలం గడిచి పోయేవి. కానీ రాను రాను వాటికి గడ్డు కాలం ఏర్పడుతుంది. పల్లె ల్లో రైతులు పండించే పంటలపై క్రిమీ సంహారక మందుల వాడకం గింజలను అవి తినడం వలన వీటి ప్రత్యుత్పత్తి

నాంపల్లి స్టేషన్ కాడ రాజాలింగో రాజాలింగా.. తిందామంటే తిండీ లేదు ఉందాం అంటే గూడు లేదు. అన్న పాట మాదిరిగా ఊర పిచ్చుకల పరిస్థితి ఇప్పుడు మారింది. ఉదయం లేవగానే పల్లెల్లో పిచ్ పిచ్ మని శబ్దాలు చేస్తూ చెట్లపై గుంపులు గుంపులుగా మన కళ్ళ ముందే అటూ ఇటూ ఎగురుతూ కనిపించే పిచ్చుకల సందడి అంతా ఇంతా కాదు. కానీ అది గతంలో... ఇప్పుడు పిచ్చుక జాడే లేదు. ప్రపంచ పిచ్చుకల దినోత్సవం సందర్భంగా (జనంసాక్షి) అందిస్తున్న స్పెషల్ కథనం.

విధానంలో మార్పులు వచ్చి సంతానోత్పత్తికి అవరోధం ఏర్పడి గుడ్లు పెట్టినా పొదగలేని పరిస్థితి ఏర్పడింది.

ఫలితంగా వాటి సంఖ్య క్రమంగా తగ్గుతూ వస్తుంది. మరోపక్క చేల ఒడ్లపై ఉండే చెట్లను రైతులు క్రమంగా కొట్టేస్తుండడంతో చెట్ల పైన ఆధారపడి జీవించే పిచ్చుకలకు కీటకాలు, పురుగులు వంటి ఆహారం దొరక్క అక్కడి నుంచి వెళ్లిపోతున్నాయి. ఎక్కడో ఒకచోట మారు మూల పల్లెలు తప్పితే. వెతికినా కూడ కనిపించని పరిస్థితి పిచ్చుకలకు ఏర్పడింది. పట్టణంలో పెద్దపెద్ద బవంతుల్లో అవి గూళ్ళ నిర్మాణం చేపట్టే అవకాశం లేకపోవడంతో కరెంటు మీటర్లపై తమ గూళ్ళను ఏర్పర్చుకుంటున్నాయి. తాగేందుకు నీరు లేక తినేందుకు ఆహారం దొరక్కా పిచ్చుకలు క్రమంగా అంతరించి పోతున్నాయి. భవిష్యత్ తరాలకు ఊర పిచ్చుకల ఆవశ్యకత అంటే ఎందో తెలియకుండా పోవడం బాధాకరం.

పావురాల ఆదిపత్యం.

అర్బన్ ఏరియాలలో పెద్దపెద్ద భవంతుల మధ్య ఈ ఊర పిచ్చుకలు నివసిస్తూ ఉంటాయి. నేలపై చెట్లపై చీడ పురుగులు తింటూ జీవిస్తాయి. కానీ వీటిపై ఆడవి పావురా ల తమ ఆదిపత్యం మొదలైంది. ఎక్కడ ఊర పిచ్చుకలు తమ స్థావరం ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నయో ఆ ప్రాంతంలో ఈ పావురాలు చేరి వాటిపై దాడులకు దిగు తూ తమ ఆదిపత్యం చెలాయిస్తూన్నాయి. తమ కంటే సైజులో పావురాలు పెద్దవిగా ఉండటంతో వాటితో వేగలేక పిచ్చుకలు తమ స్థావరాలను వదిలి వెళ్ళి పోతున్నాయి. దీంతో పట్టణాల్లో కూడ ఊర పిచ్చుకలు కనిపించకుండా



పోతుండడం విచారకరం. ఇటూ పల్లెల్లో అటూ పట్టణా ల్లో కూడ ఊర పిచ్చుకల మనుగడ ప్రశ్నార్థకం అయ్యే రోజులు రాబోతున్నాయి అనడంలో అతిశయోక్తి లేదు.

పురుగులే ఆదారం.

ఇటూ పల్లెల్లోగానీ అటు పట్టణాల్లోగాని ఊర పిచ్చుకలకు పెద్ద పెద్ద చెట్లు ఆదారం చెట్టుపై ఉన్న పురుగులు,క్రిమీ కీటకాలను తింటూ వాటిపైనే ఆధారపడి ఇవి జీవిస్తాయి. కానీ వాటిని నరికి వస్తుండడం కారణంగా అవి ఆహారానికి దూరం అవుతున్నాయి.

రైతులకు ఎంతో లాభం.

ఊర పిచ్చుకల వల్ల రైతులకు ఎన్నొ లాభాలు ఉన్నాయి. పంట నష్టం చేసే వాలే చీడ పురుగులపై, అదేవిధంగా చేసే వివిధ క్రిమీ కీటకాలను ఈ ఊర పిచ్చుకలు తింటూ పంటలకు ఇటూ రైతులకు అటూ పంటలకు సహాయ పడుతూ తమ పాత్ర పోషిస్తాయి. ఇంతటి ప్రాముఖ్యత కలిగి ఉన్న ఊర పిచ్చుకలు అంతరించి పోతుండడం నిజంగా అందరూ ఆలోచింప దగ్గ విషయం.

కాపాడుకోవడం మన అందరి బాధ్యత.

ఈ ఊర పిచ్చుకలను కాపాడు కోవలసిన బాధ్యత అందరిపై ఉంది. విరివిగా చెట్లను నాటి వాటిని సంరక్షించి ప్రతీ ఇంటిలో పిచ్చుకలకు తాగేందుకు మట్టి పాత్రల్లో నీరు నింపు వాటి దాహార్తిని తీర్చాలి. అదే విధంగా అవి ఉంటున్న ప్రదేశంలో పావురాలను వీటి ఆవాసాల జోలికి రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి. అదే విధంగా పంటలపై క్రిమీ సంహారక మందులను పూర్తిగా తగ్గించి వాటికి సహజమైన పండ్లు, గింజలు లభించే విదంగా చర్యలు చేపడితే ఊర పిచ్చుకలకు పూర్వ వైభవం వచ్చినట్లే.

పేరు గొప్ప ఊరు దిబ్బ

మన బ్యాంకింగ్ వ్యవస్థ... రుణం ఎగవేస్తే నీరాజనాలు

భారత బ్యాంకింగ్ వ్యవస్థలో కార్పొరేట్ రుణమాఫీల వలయం లో ప్రజాధనం ఎలా మాయమవుతోందో గడచిన పదేళ్ల గణాం కాలు స్పష్టంగా తెలియజేస్తున్నాయి. కేంద్ర ఆర్థిక మం త్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ఇచ్చిన వివరాల ప్రకారం, 2014 నుండి 2024 వరకు రూ.16.35 లక్షల కోట్ల మొండి బాకీలు రద్దయినవి. అందులో రూ.9.26 లక్షల కోట్ల వరకు బడా పారిశ్రామికవేత్తలు, సేవారంగ సంస్థలకు చెందినవి కావ డం గమనార్హం. ఈ బ్యాంకింగ్ వ్యవస్థ సామాన్య ప్రజలను ఏలా వేధించి రుణ వాయిదాలు, వడ్డీలతో సహా ఏలా వసూళు ్ల చేసేది ప్రజలందరికీ తెలుసు.అందు పూర్తి భిన్నంగా, కార్పొ రేట్ వర్గాలకు ఎలా అనుకూలంగా వారికి పాదాక్రాంత మై ఊడిగం చేస్తూ, సాగిలపడి వ్యవహరిస్తోందో తెలియజేస్తుంది. చిన్న రైతులు, మధ్య తరగతి ప్రజలు కొన్ని లక్షల రుణాలను చెల్లించలేకపోతేనే వారికి కఠినమైన చట్టపరమైన చర్యలు ఎదురవుతాయి. అదే సమయంలో, వేల కోట్ల అప్పు చేసిన కార్పొరేట్ కంపెనీలు ఎటువంటి నష్టపరిహారం చెల్లించకుండా ఈ వ్యవస్థ నుంచి బయటపడటాన్ని కేంద్ర ప్రభుత్వ గణాంకాలే అర్థమయ్యేలా చేస్తున్నాయి. దేశంలోని వాణిజ్య బ్యాంకులు 2024 డిసెంబరు 31 నాటికి 29 కంపెనీలను మొండి బాకీలుగా గుర్తించాయి. వీటిలో ప్రతి సంస్థ కనీసం రూ.1,0 00 కోట్లకు పైగా బ్యాంకులకు చెల్లించాల్సి ఉంది. మొత్తం రుణ బకాయిల విలువ రూ.61,027 కోట్లకు పైగా ఉంది.

గత పది సంవత్సరాల్లో, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాలనలో బ్యాంకుల్లో మొండి బాకీల రద్దు గణనీయంగా పెరిగింది. 2014-15లో రూ.58,786 కోట్లు మాత్రమే రద్దు చేయగా, 2018-19 నాటికి ఇది రూ.2,36,265 కోట్లకు చేరుకుంది. 2023-24 నాటికి రూ.1,70,270 కోట్ల రుణాలు రద్దు అయ్యాయి. ఈ గణాంకాల ప్రకారం, దేశ బ్యాంకింగ్ వ్యవస్థ కార్పొరేట్ వర్గాలను ప్రోత్సహించే విధంగా మారిందని అర్థమవుతోంది.

ఈ విధానం వలన కలిగే ప్రధాన నష్టం సామాన్య ప్రజానీ కానికే కానీ అధికారం చెలాయించే రాజకీయ నేతలకు, బడాబాబుల కు ఏమీ కాదు. ఒక రైతు రూ.లక్ష రుణం తిరిగి చెల్లించలేకపోతే, అతని భూమిని స్వాధీనం చేసుకోవడమే కాకుండా, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుంది. అదే సమయంలో, కార్పొరేట్ సంస్థలు దివాళా చట్టం ద్వారా తమ రుణాలను తక్కువ మొత్తంలో సెటిల్ చేసుకుని తప్పించుకుం టాయి. బ్యాంకింగ్ వ్యవస్థ, ప్రభుత్వ విధానాలు వారికి మార్గం సుగమం చేస్తాయి.

వామపక్ష ఆర్థికవేత్తలు ఈ విధానాన్ని తీవ్రంగా విమర్శిస్తు న్నారు. బ్యాంకులు ప్రజల పొదుపు మొత్తాన్ని పారిశ్రామిక వేత్తలకు తక్కువ వడ్డీ రేటుతో అందజేసి, తిరిగి రాబట్టలేకపోతే 'అంతే' అని చేతులు దులుపుకోవడం ఏమాత్రం సమంజసం కాదు. ప్రజలు ఆదాయపు పన్నులు చెల్లించనప్పుడు విధించే దండన, కార్పొరేట్ సంస్థలు వేల కోట్ల రూపాయల రుణాలను ఎగవేసినప్పుడు లభించే రాయితీఇది ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనం.

ఈ సమస్యకు పరిష్కార మార్గాలు అనేకం. బ్యాంకింగ్ వ్యవస్థలో పారదర్శకత పెరగాలి. మొండి బాకీలుగా గుర్తించిన సంస్థల వివరాలను పూర్తిగా వెల్లడించాలి. కార్పొరేట్ రుణ మాఫీలకు నియంత్రణలు ఉండాలి. భారీ మొత్తంలో రుణాలు మాఫీ చేయకుండా, వాటి రికవరీ కోసం ప్రభుత్వమే ప్రత్యక్షంగా చర్యలు చేపట్టాలి. చిన్న రైతులకు, మధ్య తరగతి వర్గాలకు ఒక విధానం, కార్పొరేట్ సంస్థలకు మరో విధానం అనేది ఆర్థిక అసమానత.

ప్రస్తుతం దేశ బ్యాంకింగ్ విధానం కొన్ని వర్గాలకు మాత్రమే లాభాన్ని తెచ్చిపెడుతోంది. సామాన్య ప్రజలు మోయాల్సిన భారం పెరుగుతూనే ఉంది. కార్మిక వర్గాలు తమ జీవితాన్ని గడవలేని స్థితిలో ఉండగా, కార్పొరేట్ వర్గాలకు మాత్రం వేల కోట్ల రూపాయలు రుణ మాఫీ అవ్వడం ఏ న్యాయం? ఇది తక్షణమే మారాలి.

డాక్టర్ కోలాహలం
రామ్ కిశోర్
9849328496.

ట్రాన్స్‌పోర్ట్ రంగ సమస్యలపై 24న చలో పార్లమెంటును జయప్రదం చేయండి

● సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కీసర నర్సిరెడ్డి

హయత్‌నగర్, మార్చి 19 (జనం సాక్షి) : రవాణా రంగాన్ని రక్షించుకోవడానికి కార్మికుల సమస్యల పరిష్కారానికై ఈ నెల 24న చలో పార్లమెంటును జయప్రదం చేయాలని రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ కేంద్ర కమిటీ పిలుపునిచ్చింది. రవాణా రంగ కార్మికులు, ఆటో, కారు, డీసీఎం, టాటా ఏసీ అన్ని రకాల ట్రాన్స్పోర్ట్ కార్మికులు చలో ఢిల్లీని జయప్రదం చేయాలని కోరుతూ హయత్ నగర్ కుంట్లూర్ రోడ్ లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కీసర నర్సిరెడ్డి మాట్లాడుతూ డీజిల్ ధరలు, బీమా ప్రీమియం, టోల్ చార్జీల ను తగ్గించాలని వెహికల్ స్క్రాపింగ్ పాలసీ తప్పనిసరి కాకూడదు, వాహనా తనికి రవాణా శాఖ ఆధ్వర్యంలో జరగాలి ఇందులో ఏ ఎస్ ఆర్ టి యు, సి ఐ ఆర్ టి ఏ లను భాగస్వాములను చేయాలన్నారు. వాహనాల స్క్రాప్ చేయాలని నిర్ణయిస్తే మొత్తం ధరలో ఒకటి బై మూడు వంతు భారత ప్రభుత్వము వాహన తయారీ కంపెనీ సబ్సిడీగా ఇవ్వాలి. రవాణా రంగం, చిన్న యజమానులను రక్షించడానికి మోటార్ వాహనాల సవరణ చట్టాన్ని 2019ని తగిన విధంగా సవరించాలి. ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీ నుండి ఉపశమనం పొందేందుకు జాతీయం చేయబడిన ఆర్థిక సంస్థల ద్వారా చిన్న యజమానులకు రుణాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈనెల 24న జరిగే చలో పార్లమెంట్ ని జయప్రదం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రోడ్డు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కే రాములు, యూనియన్ ఆటో యూనియన్ నాయకులు నక్క అశోక్, కార్యదర్శి జూపల్లి కృష్ణ, గౌని ప్రవీణ్, శ్రీహరి, బసవరాజు, గంగాదేవి, నగేష్, రగడపల్లి యాదయ్య, చంద్రకాంత్, సహదేవ్, కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్ సవరించి 5శాతం నిధులు కేటాయించాలి

హైదరాబాద్, మార్చి 19 (జనంసాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ లో వికలాంగుల సంక్షేమనికి నిధులు కేటాయించడంలో నిర్లక్ష్యానికి నిరసనగా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ క్రాస్ రోడ్ లో బడ్జెట్ పత్రాలను దగ్ధం చేయడం జరిగింది. సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె వెంకట్, యం అడివయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేసిన అన్యాయాన్నే 2025-26 బడ్జెట్లో చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్పీఆర్డీ రాష్ట్ర కమిటీ సభ్యులు కె చంద్రమోహన్, జె మల్లేష్, సుల్తాన్ రమేష్, నాయకులు జానీ, రాజు, శివకుమార్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

కార్మికులకు సమయం లోపు జీతభత్యాలు చెల్లించాలి

కుత్బుల్లాపూర్, మార్చి 19 (జనం సాక్షి) : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేసే కార్మికులకు ప్రతి నెల 7వ తేదీ లోపు జీతభత్యాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. నిజాంపేట్ కార్పొరేషన్ లో సమయానికి వేతనాలు చెల్లించాలను కోరుతూ కమిషనర్ శాబీర్ అలీకి ఏఐటీయూసీ నాయకులు పాల బిందెల శ్రీనివాస్, హరినాథ్ రావు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ సమయానికి వేతనాలు అందకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కార్మికులకు చెప్పులు,చీపురులు,కిట్టు ఇవ్వడం లేదని వారు ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఎఐటీయుసి నాయకులు,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ ప్రసంగంలా రాష్ట్ర బడ్జెట్

● మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి, మార్చి 19 (జనంసాక్షి) : ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క చదివిన బడ్జెట్ ప్రసంగాన్ని చూస్తే రాజకీయ ఉపన్యాసంలా ఉందని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ధ్వజమెత్తారు. అసెంబ్లీ సాక్షిగా ఆర్థికమంత్రి అబద్దాల చిట్టా చదివారని నిరంజన్ రెడ్డి ఎద్దేవా చేశారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనా వికాసాన్ని15 నెలల కాంగ్రెస్ పాలనలో విధ్వంసం చేశారని, దక్షతతో, బాధ్యతగా హామీలు ఇచ్చాం, నెరవేర్చడం మాకు కష్టం కాదు ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీల మీద ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడి మాట తప్పారని విమర్శించారు.ఒక్క ఏడాది నోరు కట్టుకుంటే అన్ని హామీలు నెరవేరుస్తాం అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఒక మధ్యంతర బడ్జెట్ తో కలిపి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న మూడో బడ్జెట్ ప్రజా వ్యతిరేకంగా ఉందన్నారు.అజ్ఞానం, అనుభవరాహిత్యం, అహంకారం వెరసి తెలంగాణలో ప్రస్తుతం నడుస్తున్న పాలన అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 అమలు

● జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు

గద్వాల నడిగడ్డ, మార్చి 19 (జనం సాక్షి) : జోగులాంబ గద్వాల జిల్లా పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద మార్చి 21 నుండి ఏప్రియల్ 4 వరకు సెక్షన్ 163 ఎం.ఎన్.ఎస్.ఎస్ యాక్ట్ -2023 అమలులో వుంటుందని జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు ప్రకటనలో తెలిపారు. జిల్లా లో 40 పరీక్షా కేంద్రాలలో 7,717 మంది విద్యార్థులు వ్రాసే పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు.అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు,ర్యాలీలకు, మైకులు,డిజేలతో ఉరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు ముసివేయాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

గిరిజనుల సాగు భూముల పట్టాలు సాధించేవరకు బీజేపీ పోరాటం

● బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డా.కళ్యాణ్ నాయక్

వనపర్తి బ్యూరో, మార్చి 19 (జనంసాక్షి) : గిరిజనుల సాగు భూముల పట్టాలు సాధించేవరకు బిజెపి పోరాటం చేస్తోందని, బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డా.కళ్యాణ్ నాయక్ అన్నారు. బుధవారం ఖిల్లా ఘనపూర్ మండలం మామిడివాడ శివారులోని గిరిజన తండా వాసుల భూముల పట్టాల సాధనకై ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షుడు రవి నాయక్ ఆధ్వర్యంలో భూముల పరిశీలనకై వచ్చిన ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డా.కళ్యాణ్ నాయక్, జిల్లా అధ్యక్షులు డి నారాయణ తో కలిసి జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డా. కళ్యాణ్ నాయక్ మాట్లాడుతూ వనపర్తి జిల్లా ఖిల్లా ఘనపూర్ మండలం మామిడిమాడ శివారు సర్వే నెంబరు 339 లోని 463 ఎకరాల భూమి కొరకై వెనికి తండా, ముందరి తండా, మేడి బావి తండా, కర్నే తండా, ఆముదం బండ తండా, చిన్న పేరు తండా, మిత్యా తండా మరియు భీముని తండా తదితర ఎనిమిది గిరిజన గ్రామాలలో 70 యేళ్ళుగా సాగు చేస్తున్న భూముల పట్టాల కొరకై 150 గిరిజన కుటుంబాలు ఉద్యమం చేయడం చాలా బాధాకరంగా ఉందని ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు హామీలిచ్చి మోసం చేశారని గిరిజనులకు పట్టాలిప్పించే వరకు బిజెపి పార్టీ తోడుగా ఉంటుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వనపర్తితో ప్రత్యేక సంబంధం ఉందని ప్రస్తుత ఎమ్మెల్యే, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు గిరిజన సమస్యల సాధనకు ప్రయత్నం చేయాలని లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు,కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి గారి ఆదేశాలతో 463 ఎకరాల భూములు గిరిజనులకు పట్టా సాధించడానికి భారతీయ జనతా పార్టీ ఉద్యమ కార్యాచరణతో ముందుకు రాబోతున్నదని దమ్ముంటే కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకోవాలని సవాల్ విసిరారు.ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్, ఎస్ టి మోర్చా జిల్లా అధ్యక్షులు రవి నాయక్ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి,మీడియా ఇన్చార్జి పెద్దిరాజు ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ రాజు నాయక్ తిరుపతి నాయక్ రామకృష్ణ నాయక్ పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, యువమోర్చా అధ్యక్షులు ఎద్దుల రాజు ప్రధాన కార్యదర్శి నవీన్ చారి ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఆగపోగు చాణక్య తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు ఎర్రజెండా ఉద్యమానికి కొత్తేమి కాదు

● సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కే. శ్రీనివాస్

తాండూరు, మార్చి 19 (జనంసాక్షి) : సిఐటియు తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆశ వర్కర్ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల ముందు ఆశ వర్కర్ల ధర్నాని కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ అధికారులు అడ్డుకొని అక్రమ అరెస్టులు ఆశ వర్కర్లను చేయడాని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని ప్రజల హక్కులని కాపాడుతా అని ముఖ్యమంత్రి హామీలు ఇప్పుడు ఆశ వర్కర్స్ ఆడబిడ్డలను అక్రమంగా అరెస్టు చేసి నియంతృత్వ ప్రజాస్వామ్యాన్ని కొనసాగిస్తున్నారని హెచ్చరించారు .అక్రమ అరెస్టులు ఎర్రజెండా ఉద్యమానికి కొత్త కాదని, ఇలాంటి ఎన్నో ప్రభుత్వాలను గద్దే దింపిన చరిత్ర సిఐటియు ఎర్రజెండాకుందని అన్నారు.ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలోనే ప్రభుత్వం ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీల అమలుకు చర్యలు చేపట్టాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు కే శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు లో బాగానే కలెక్టరేట్ల ముందు ఆశ వర్కర్స్ సమస్యలపై ధర్నాని అడ్డుకొని అక్రమ అరెస్టులు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నాం. కార్మిక ఉద్యమాలపై ప్రజలపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న నియంతృత్వం ప్రజా వ్యతిరేక పరిపాలన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బుగ్గప్ప ఆశ వర్కర్స్ యాలాల్ మండల నాయకులు సులోచన సరిత కవిత వెంకటమ్మ కవిత తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల పెండింగ్ వేతనాలు చెల్లించండి

షాబాద్, మార్చి 19 (జనం సాక్షి) : మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో పనిచేస్తున్నటువంటి కూలీల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బి కే ఎం యు జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని మన్మారి గ్రామంలో జరుగుతున్న వాలు కట్ట ఉపాధి హామీ పనులను సిపిఐ షాబాద్ మండల కార్యదర్శి జంగయ్య, గ్రామ కార్యదర్శి నర్సింలతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 200 రోజుల పని దినాలు కల్పిస్తూ రోజు కూలి 700 రూపాయల చెల్లించాలని, దీనితోపాటు వారికి పనిముట్లు, రవాణా సౌకర్యం, మంచినీరు, నీడ కోసం టెంట్లు, వైద్య కిట్టు, పిల్లలను చూసుకోవడానికి ఆయమ్మలను తదితర సౌకర్యాలు కల్పించి పెండింగ్ లో ఉన్న వేతనాలను కూలీల అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి, వెంకటేశ్, నర్సింలు, నర్సింలు, లక్ష్మమ్మ పాల్గొన్నారు.

త్వరితగతిన భూసేకరణ పూర్తి చేయాలి

హైదరాబాద్ సిటీ, మార్చి 19 (జనంసాక్షి) : గ్రేటర్లో ట్రాఫిక్ ఇబ్బందులను తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా హెచ్-సిటీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన విషయం విదితమే. గ్రేటర్ లో హెచ్ సిటీ ద్వారా మొత్తం రూ.7032 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పనులు ప్రారంభించేందుకు కావాల్సిన భూసేకరణ పూర్తి చేసేందుకు బుధవారం అడిషనల్ కమీషనర్ శివ కుమార్ నాయుడు సికింద్రాబాద్ జోన్ లోని పలు ప్రాంతాల్లో పరిశీలించారు.సికింద్రాబాద్ జోన్ లోని పాటిగడ్డ ఆర్ ఓ బి, రసూల్ పుర ఫ్లైఓవర్, ఏ ఓ సి చుట్టూ ప్రత్యామ్నాయ రోడ్డు నిర్మాణం, ఆర్కే పురం, చిలకలగూడ ఆర్ యు బి పనులకు స్థల పరిశీలన చేసారు. ఈ సందర్భంగా అడిషనల్ కమీషనర్ మాట్లాడుతూ... త్వరితగతిన భూసేకరణ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు ఈ ఈ రోహిణి, టౌన్ ప్లానింగ్ అధికారులు, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల దొంగలు అరెస్ట్

● 5 తులాల బంగారం 3 లక్షలు స్వాధీనం

● జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

వనపర్తి క్రైమ్, మార్చి 19 (జనంసాక్షి) : తాగుడుకు, జల్సాలు, కోడి పందేలు ఆడుటకు ఆడటం, ఇతర వ్యసనాలకు అలవాటుపడి త్వరగా ఎలాంటి కష్టం చేయకుండా డబ్బులు సంపాదించాలని తప్పుడు దారిలో గొర్రెల దొంగతనం చేసి పోలీసులకు పట్టుడి జైలుకు వెళ్ళిన సంఘటన పానగల్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. గతంలో జైలుకు వెళ్ళిన సమయములో జైలులో జద్చర్లకు చెందిన మూర్తి పరిచయమయ్యిడు. తాళం వేసిన ఇండ్లల్లో దొంగతనం చేస్తే బంగారు, వెండి వస్తువులు, నగదు దొరుకుతాయి. బంగారు, వెండి వస్తువులను అమ్ముకుంటే ఎక్కువ డబ్బులు వస్తాయని నమ్మించాడు. అతని మాటలకు ఆశపడిన నిందితులను పగటి పూట తాళం వేసి ఉన్న ఇళ్ళపై రెక్కి నిర్వహిస్తారు. పథకం ప్రకారం ఇంటి తాళాలు, బీరువా తాళాలు పగుల గొట్టి బీరువాలో ఉన్న బంగారు, వెండి వస్తువులు, నగదును దొంగిలించుకు పోవడం అలవాటుగా మార్చుకున్నారు. నేరస్తుల వివరరాలు : ఏ1 జలగరి ముత్తు తండ్రి ఆనంద్, వయసు, 31 సంవత్సరాలు, కులం జలగరి, వృత్తి: మేస్త్రి, ప్యాటగడ్డ, వనపర్తి టౌన్,ఏ2 దుల్లోల రాజు తండ్రి చంద్రయ్య, వయస్సు 30 సంవస్తరాలు, కులం: తెలుగు, వృతి మేస్త్రి, గాంధీనగర్ కాలనీ, వనపర్తి టౌన్, ఏ3 బొల్లిమోని అంజి స్వామి తండ్రి శ్రీనివాసులు, వయసు26 సంవత్సరాలు, కులం:బోయ, వృత్తి మేస్త్రి డ్రైవర్ శ్రీనివాసపురం గ్రామం వనపర్తి మండలం. ఏ4 కిట్టు చేసిన నేరములు 16 దొంగతనం కేసులు వనపర్తి జిల్లాలో, 08 దొంగతనం కేసులు నాగర్ కర్నూల్ జిల్లాలో వివిధ మండలాల్లో పాల్పడి బంగారు, వెండి, నగదులను దోచుకున్నారు. ఈ విధంగా దొచుకున్న సొమ్మును జల్సాలకు వినియోగించుకున్నారు. 5 తులాల బంగారం, 3 లక్షల రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. నేరస్తులను పట్టుకుని, వారి నుండి నగదును, బంగారు వస్తువులను స్వాదీనం చేసుకోవటానికి సహకరించిన పోలీస్ అధికారులు సిబ్బందిని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అభినందించి నగదు రివార్డు అందజేశారు.సిసిఎస్ సీఐ, రవిపాల్, వనపర్తి సీఐ,కృష్ణ, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, వనపర్తి రూరల్ ఎస్సై, జలంధర్ రెడ్డి, చిన్నంబావి ఎస్సై, జగన్ వీపనగండ్ల ఎస్సై, రాణి, సిసిఎస్ ఎస్సైలు,జయన్న, రామరాజు. ఏ ఎస్సై, తిరుపతి రెడ్డి , ఐటి కోర్ సిబ్బంది, గోవింద్ మురళి కానిస్టేబుళు , మురళి,సమరసింహా రెడ్డి, అభిషేక్, రాజ మోహన్,నవీన్ గౌడ్,రాంగోపాల్ వర్మ, అశోక్,అరవింద్, తదితరులను ఎస్పీ ప్రశంసించారు.

క్రిస్టియన్ల సంక్షేమానికి కృషి

పటాన్‌చెరు, మార్చి 19 (జనంసాక్షి) : పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని క్రిస్టియన్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గ పరిధిలోని వివిధ చర్చిలకు మంజూరు చేసిన ఐదు లక్షల రూపాయల విలువైన చెక్కులను బుధవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చర్చి ప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనివార్య కారణాల మూలంగా చెక్కుల పంపిణీ ఆలస్యం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం నుండి మంజూరైన ప్రతి పైసాను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ రంగా రావు, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఆయా చర్చిల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎండాకాలం..ఏర్పాట్లపై ఆరా

పాపన్నపేట, మార్చి 19 (జనంసాక్షి) : ఎండా కాలం దృష్టా ఏడుపాయలలో భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు ఆదేశించారు.వనదుర్గమ్మ ఆలయం నుండి రాజగోపురం వరకు చలువ పందిళ్ల ఏర్పాట్లు,భక్తులకు త్రాగు నీరు సరఫరా పై కలెక్టర్ ఆరా తీశారు.బుధవారం ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించారు.మంగళ,శుక్ర,ఆదివారం భక్తుల రద్దీ,సౌకర్యాల గురించి ఆలయ నిర్వాహకులు,ఎమ్మార్వో ను ఆయన అడిగి తెలుసుకున్నారు.ప్రసాద విక్రయ కేంద్రం వద్ద త్రాగు నీరు ఏర్పాటు చేయాలని,ఈవో కార్యాలయం వద్ద జల ప్రసాదం సరఫరాలో అంతరాయం లేకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈసందర్భంగా స్థానిక తహసీల్దార్ సతీష్ కుమార్,ఆలయ ప్రధాన అర్చకులు శంకర్ శర్మ,సిబ్బంది ప్రతాప్ రెడ్డి ఉన్నారు.

బడ్జెట్‌లో ముస్లిం మైనార్టీలకు మొండి చెయ్యి

వనపర్తి, మార్చి 19 (జనంసాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో ముస్లింలను పూర్తిగా విస్మరించారని వనపర్తి జిల్లా వక్ఫ్ఆస్తుల రక్షణ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు,బీఆర్ఎస్ జిల్లా నేత షేక్ జహంగీర్ విమర్శించారు. అధికారంలోకి రాగానే ముస్లింలకు రూ.4000 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని ముస్లిం డిక్లరేషన్ సభలో చెప్పిన కాంగ్రెస్ పార్టీ నేడు అధికారంలోకి రాగానే అట్టి హామీని అమలు చేయడం లేదని దుయ్యబట్టారు. ముస్లిం మైనార్టీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేస్తామని గతంలో కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ సభలో చెప్పడం జరిగింది.అలాగే నిరుద్యోగ యువత మరియు మహిళల ఉపాధి కొరకు ని రూ.1000కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని , విద్యార్థులకు అబ్దుల్ కలాం తొఫా ఐదు లక్షల సాయం చేస్తామని చెప్పి మోసం చేశారని అన్నారు. 14 శాతం ఉన్న ముస్లింలకు మంత్రి లేకపోవడం సిగ్గుచేటచెప్పి మోసం చేశారని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో మహమూదలిని ఎమ్మెల్సీని చేసి గుర్తు చేశారు. హోం మంత్రిగా, రెవెన్యూ మంత్రిగా, ఉప ముఖ్యమంత్రిగా టిఆర్ఎస్ ప్రభుత్వంలో ముస్లింలకు ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ముస్లింలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులు పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

మొయినాబాద్, మార్చి 19 (జనం సాక్షి) : విద్యార్థులు జరగనున్న పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి హిమాయత్నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు అన్నారు. మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పది విద్యార్థులకు ఫెర్వేల్ పార్టీ సమావేశాన్ని 9వ తరగతి విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో పేర్వల్ పార్టీ సందర్భంగా పాటలు, డ్యాన్సులు, నృత్యాలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా విద్యార్థులు ఆనందోత్సవాల మధ్య నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నీలిమ, విజయ్కుమార్, రాములు, కళావతి, అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
20 మార్చి 2025

ఆదాయం ఫుల్లు...సౌకర్యాలు నిల్లు

- ఏళ్లు గడిచినా పూర్తి కాని ఆలయ శిఖరం
- ఆలయ చరిత్ర ఘనం...అధికారుల తీరు హీనం
- ఆదాయం కొల్లగొడుతున్నారన్న ఆరోపణలు
- ఈవో సస్పెన్షన్ కు భక్తుల డిమాండ్

కృష్ణ, మార్చి 19 (జనంసాక్షి) : కృష్ణ మండలం గుడేబల్లూర్ గ్రామంలో వెలసిన ప్రసిద్ధ శ్రీ స్వయంభూ లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయం ఆదాయం ఫుల్లుగా ఉన్నా కనీస సౌకర్యాలు కరువయ్యాయి. శ్రీవారి సేవకులు తెలిపిన వివరాల ప్రకారం... ఆలయానికి ఏటా అందాలు 20లక్షల రూపాయలు పైనా వస్తున్నా ఆదాయం ఎక్కడపోతుందో తెలియడం లేదని భక్తులు, గ్రామస్తులు,వాపోతున్నారు.అధికారులు చేతివాటం ప్రదర్శిస్తూ ఆదాయాన్ని కొల్లగొడుతున్న రన్న ఆరోపణలు ఉన్నాయి. బ్యాంక్‌లో ఎఫ్‌డి చేసిన రూ. 14,50,000/- నేటికీ అవి పెరగడంలో.ఏళ్ల తరబడి ఎఫ్ డిలో ఉన్న డబ్బులు ఏమాత్రం పెరగక అలాగే ఉండడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. గుడేబల్లూర్ శివారులో టై రోడ్డు దగ్గర ఉన్న కమర్షియల్ కాంప్లెక్స్ దుకాణాలు పైసలు ఏటా దాదాపు 10 లక్షల ... పైనా వస్తుంది ,(2024) లో టెంకాయల టెండర్ అందాజు.. 2లక్షలు, కళ్యాణ మంటపం ద్వారా 2లక్షలు, హుండీ ద్వారా నుండి 2లక్షలు 90 వెలు.. ఇలా ఏటా దాదాపు అంచనా ప్రకారం 20 లక్షలు 50 వేల వరకు వస్తుందని తెలిపారు. ఇంతా ఆదాయం ఉన్నా నేడు కనీస సౌకర్యాలు,,చెయలేక .. విశ్రాంతి గది, కోనేరు,వంటగది, బాత్ రూం లకు నోచుకోక కరువయి దేవాలయానికి వచ్చే భక్తులు నాని అవస్థలు పడుతున్నారు. నీ ఆలయ శిఖరం ఎప్పుడు పూర్తి అవుతుందో నికే తెలియాలని గోవిందుడా. అంటూ నిట్టూరుస్తూన్నారు.2023 జనవరి నెలలో దేవాలయానికి గర్భగుడి శిఖర గోపురం, నిర్మాణా పనులు కోసం ఆరు లక్షల రూపాయ లు నిధులు విడుదల అయ్యా యి,అలాగే ఆలయ పై కప్పు చేత్తు మరమ్మతు పనులు కోసం రెండు లక్షల రూపాయల నిధులు విడుదల అయ్యాయి,కానీ నిధులు విడుదల అయ్యి రెండు సంవత్సరాలు గడిచినా అధికారుల నిర్లక్ష్యంతో పనులు పూర్తి కాక పోవడం నిర్లక్ష్యానికి నిలువుటెత్తు నిదర్శనంగా నిలిచిందని శ్రీ వారి భక్తులు వాపోతున్నారు.పనులు చేపట్టేందుకు టెండర్లు సైతం నిర్వహించారు, ఇప్పటి వరకు శిఖరం, గోపురం,పనులు నిదానంగా కొనసాగుతుండడం విశేషం,అయితే ఎంత దారుణమంటే ఆలయానికి ఆదాయం ఉంది. ఆలయానికి సకల సదుపాయాలున్నాయి . నిర్మాణం పనులకు.ఏది కావాలన్నా ఖనిజ సంపద కలిగి ఉన్నాయి. అయిన కూడ పాడుబడిన ఆలయం కన్న దారుణంగా అధికారులు వ్యవారిస్తున్నారనీ విమర్శి స్తున్నారు, దేవాదాయ శాఖ అధికారులు కనీసం ఒక్కటి కూడా బాధ్యతగా నిర్వహించడం లేదని శ్రీవారి భక్తులు వాపోతున్నారు. కేవలం డబ్బులను తీసుకెళ్లే దానికి మాత్రమే బాధ్యతగా వ్యవరిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర్ దేవాలయం, ఏ గ్రేడ్ లో ఉన్న దేవాలయాన్ని బి గ్రేడ్ లో తెచ్చి... సీ గ్రేడ్ లో ఉందన్నారు.. అధికారులు ఉన్న లేకున్నా ఒక్కటిగానే ఉండడంతో ఎవరు అడిగే వారు లేక దేవాదాయ శాఖ అధికారులు నిమ్మకు నిరేతున్నట్లు వ్యవరిస్తున్నరనీ విమర్శిస్తున్నారు.అధికారులు ఇప్పటికైనా మరమ్మతు పనులు చేపట్టి సౌకర్యాలను కల్పించాలని భక్తులు కోరుతున్నారు.దీనిపై దేవాదాయ శాఖ అధికారులు విచారణ జరపాలని గ్రామస్తులు కోరుతున్నారు.ఈవో శ్యామ్ సుందర్ ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకొని, ఈవో ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వారి సేవాకులు,వాకిటి నాగేష్, కర్ణప్ప, వాకిటి రామకృష్ణ, జి హన్మిరెడ్డి, అలకట్ సురేష్, బి మహదేవ్, డి చక్రవర్తి, జీ తరుణ్,సి శివరాజ్, ఎస్ ప్రకాష్, పి నరసింహ స్వామి, రాధాకృష్ణ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- వైద్య కాలేజీ ప్రిన్సిపాల్ రామ్ కిషన్

నారాయణపేట జిల్లా బ్యూరో, మార్చి 19 (జనం సాక్షి) : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనీ ప్రభుత్వ వైద్య కాలేజీ ప్రిన్సిపాల్ రామ్ కిషన్ అన్నారు.తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ను బుధవారం నారాయణపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ రామ్ కిషన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చి పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వచ్చిన రోగులకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా వారికి మెరుగైన వైద్య సేవలు అందించడమే మన యొక్క లక్ష్యం అని అక్కడ ఉన్న ఆసుపత్రి సిబ్బందికి సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంవో డాక్టర్ జె చంద్ర మోహన్, డిప్యూటీ మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ ఆదిత్య గౌడ్, యూనియన్ ప్రెసిడెంట్ కవిత, జనరల్ సెక్రెటరీ బి రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, ట్రెజరీ నవిత, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి షబ్బీర్, ఓం ప్రకాష్ రెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జ్ విజయకుమార్, హను మంతు, ఈసీ మెంబర్స్ నరేందర్ రెడ్డి, పల్లవి, నాగరాజు, కిరణ్ కుమార్, జమున తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బకు నాటు కోళ్ళు మృతి

చిలప్‌చేడ్, మార్చి 19 (జనంసాక్షి) : మండల కేంద్రంలోని అమృత పామ్ లో నాటు కోళ్ళు 30కి పైగా మృతి చెందాయని అమృత ఫామ్ యాజమాని శ్రీనివాస్ స్థానిక వెటర్నరీ అధికారి వినోద్ సమాచారం ఇవ్వగా వెటర్నరీ అధికారి మృతి చెందిన కోళ్లను పరిశీలన చేసారు.పరిశీలన తరువాత కోళ్ళకి అజీర్తి అలాగే వడదెబ్బ తగలడం వల్ల ఈ కోళ్ళు మృతి చెందాయని తన నివేదికలో తెలియజేశారు. శ్రీనివాస్ ఫామ్‌లో 40కి పైగా నాటు కోళ్ళు ఉండగా ప్రస్తుతానికి వడదెబ్బ తగిలి 30 నాటు కోళ్లు మృతి చెందడం బాధకారం అదేవిదంగా శ్రీనివాస్‌కి 20,000 రూపాయల ఆర్థిక నష్టం వాటిల్లదని యాజమాని శ్రీనివాస్ తన అవేదన వ్యక్తంచేశారు.

అసెంబ్లీలో చారిత్రాత్మక ఘట్టం

పటాన్‌చెరు, మార్చి 19 (జనంసాక్షి) : తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం చారిత్రాత్మకమైన ఘట్టమని పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా పటాన్‌చెరులో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు.

జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన ఉపాధ్యాయురాలు దీప

నారాయణపేట జిల్లా బ్యూరో, మార్చి 19 (జనం సాక్షి) : ఆల్ ఇండియా సివిల్ సర్వీసులో జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు మాగనూరు మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయురాలు బి. దీప ఎంపికైనట్లు డిఎస్ఓ వెంకటేష్ శెట్టి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గత జనవరి 23 24 తేదీలలో సికింద్రాబాద్ జింఖా నా గ్రౌండ్లో జరిగిన ఆల్ ఇండి యా సివిల్ సర్వీస్ మహిళా రాష్ట్ర స్థాయి కోకో పోటీలలో పాల్గొని క్రీడా ప్రతిభను క్రీడా నైపుణ్యతను ప్రదర్శించి జాతీ యస్థాయి సివిల్ సర్వీసెస్ ఖోఖో పోటీలకు ఎంపిక అయ్యారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర జట్టు తర ఫున ఈనెల 21 నుండి 24 వరకు న్యూఢిల్లీలో జరుగు జాతీయ స్థాయి ఖోఖో పోటీలలో దీప పాల్గొనున్నారు. ఈమె మక్తల్ మండలకేంద్రంలోని జిపి ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన మాగనూరు మండల కేంద్రా నికి చెందిన ఉపాధ్యాయు రాలు బి దీపను నారాయ ణపేట జిల్లా క్రీడల అధికారి డిఎస్ఓ వెంకటేష్ శెట్టి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి,మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మాగనూరు, మక్తల్ మండలం ఎంఈఓలు ఉపాధ్యాయులు బృందం అభినందించారు.

కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించిన ఆశా వర్కర్లు

గద్వాల్ రూరల్, మార్చి 19 (జనంసాక్షి) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు ఆశా వర్కర్లు ఉదయం 6గం నుండి నిరసన కార్యక్రమం చేపట్టారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ వెంకటస్వామి,వివి నరసింహ, బిఆర్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఆశా వర్కర్లకు 18 వేల రూపాయల వేతనం చెల్లిస్తానని హామీ ఇచ్చిందని కానీ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయిపోయినప్పటికీ హామీలను అమలు చేయలేదని పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న ఆశాలపై అణచివేత ధోరణి ప్రదర్శిస్తున్నదని విమర్శించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయానికి ధర్నా నిర్వహించకుండా ఆశా కార్యకర్తలను ఎక్కడికక్కడ అరెస్టులు చేశారని కార్మిక వర్గంపై గత ప్రభుత్వం అనుసరించి నిరంకుశ విధానాలే,బిఆర్ఎస్ పార్టీ పతనం అయిపోయిందని కాంగ్రెస్ పార్టీ ఆవిధంగా వ్యవహరించవద్దని హితవు పలికారు.ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలో ఆశా వర్కర్లకు 18000 ఫిక్స్ వేతనాన్ని నిర్ణయించి పిఎఫ్ ఈయస్ఐ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆశా వర్కర్ల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మ సునీత మాట్లాడుతూ ఏఎన్ సి,పిఎన్ సి తదితర టార్గెట్లను విధించి తమను ఇబ్బందులకు గురి చేయవద్దని రిటైర్మెంట్ బెనిఫిట్స్ 5లక్షలు చెల్లించి ఇస్తున్న పారితోషకాలలో సగం పెన్షన్ నిర్ణయించి అమలు చేయాలని తదితర న్యాయబద్ధమైన డిమాండ్ల గురించి పోరాటం చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు.ఖాళీగా ఉన్న ఆశా పోస్టులను భర్తీ చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తే ఆశా వర్కర్లకు కూడా పని భారాన్ని తగ్గించినట్లు అవుతుందని అన్నారు అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అదనపు కలెక్టర్ లు నర్సింగ రావు,లక్ష్మి నారాయణకు అందజేశారు. ఈనెల 21న పీహెచ్సీల ముందు జరిగే ధర్నాలకు 24 న జరిగే చలో అసెంబ్లీ కార్యక్రమానికి ఆశాలు అధిక సంఖ్యలో హాజరై ప్రభుత్వ మెడలు వంచి ఫిక్స్ వేతనం సహా ఇతర హామీలు సాధించుకునే వరకు దీర్ఘ కాలంలో పోరాడతామని భవిష్యత్ కార్యాచరణను ప్రకటించారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ,ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు కాంతమ్మ పద్మ నాగ ప్రమీల రేణుక సునీత అభేద శ్వేత జయలక్ష్మి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

జోరందుకున్న ఖేడ్, న్యాల్‌కల్-బీదర్ హైవే రోడ్డు విస్తరణ పనులు

- రూ: 513 కొట్లతో రెండు వరసలుగా విస్తరణ పనులు
- నేడు బీటీ రోడ్డు పనులను ప్రారంభించిన ఇంజనీరింగ్ అధికారులు

న్యాల్‌కల్, మార్చి 19 (జనం సాక్షి) : తెలంగాణ - కర్ణాటక రాష్ట్రాలకు అనుసంధానం చేస్తూ.. రూ:513 కోట్లతో 161బి జాతీయ రోడ్డును కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. గత కొన్ని నెలలుగా హైవే రోడ్డు విస్తరణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. నిజాంపేట్, నారాయణఖేడ్, మణూర్, న్యాల్ కల్ మీదుగా బీదర్ వరకు రెండు వరసలుగా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేందుకు ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది. నిజాంపేట్ నుండి న్యాల్ కల్ మండల పరిధిలోని కర్ణాటక సరిహద్దు వరకు రోడ్డు విస్తరణ పనులు చక చకా కొనసాగుతున్నాయి. విస్తరణలో భాగంగా నారాయణఖేడ్, మణూర్, చాల్కి, ఇబ్రహీంపూర్, న్యాల్ కల్, అత్తునూర్, డప్పూర్ గ్రామాల ఆవరణ, బైపాస్ నుండి రెండు వరసల రోడ్డు విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. ఈ మేరకు నిజాంపేట్ నుండి కర్ణాటక సరిహద్దు వరకు 55 కిలోమీటర్లకు గాను దాదాపు 10 కిలో మీటర్ల మేరా దూర భారం తగ్గనుంది.

నేడు ప్రారంభమైన బీటీ రోడ్డు పనులు

ఓవైపు రోడ్డు విస్తరణ పనులు శరవేగంగా కొనసాగుతుండగా మరోవైపు తాజాగా బుధవారం బీటీ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. జాతీయ రహదారి ఇంజనీరింగ్ అధికారుల బృందం, నాణ్యత ప్రమాణాల అధికారుల బృందం పర్యవేక్షణలో మణూర్ గ్రామ శివారులో బీటీ రోడ్డు పనులను ప్రారంభించారు. రోడ్డు నాణ్యత ప్రమాణాల ఇంజనీరింగ్ అధికారులు పూజలు చేసి పనులు ప్రారంభించారు. ఈ ఏడాది డిసెంబర్ చివరికల్లా దాదాపు రెండు వరుసల రోడ్డు విస్తరణ పనులు, బీటి రోడ్డు పనులు పూర్తి చేయనున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు స్పష్టం చేశారు. మంజీరా నది - ఫుల్కుర్తి గ్రామ శివారు ఆవరణలో.. "టోల్ ప్లాజా"ను ఏర్పాటు చేయనున్నట్లు జాతీయ రహదారి ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ఫుల్కుర్తి - హుమ్నాపూర్ మంజీరా నది బ్రిడ్జి వద్ద మరో బ్రిడ్జి ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. రోడ్డు విస్తరణ, బీటీ రోడ్డు పనులు చురుగ్గా కొనసాగడం పట్ల వాహన చోదకులు, ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

రైళ్లు ఆపాలని నల్లబ్యాడ్జీలతో నిరసన

కృష్ణ, మార్చి 19 (జనం సాక్షి) : కృష్ణ రైల్వేస్టేషన్‌లో కరోనా సమయం నుండి రద్దు చేయబడిన పలు రైళ్లను పునః అపాలని డిమాండ్ చేస్తూ ఇన్స్పెక్షన్ కు వచ్చిన దక్షిణ మధ్య రైల్వే జెనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ కు నల్ల బ్యాడ్జిల్ తో నిరసన తెలిపారు. బుధవారం బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అమర్ కుమార్ దీక్షిత్, జిల్లా నాయకులు సోంశేఖర్ గౌడ్, మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప, సర్పంచ్ రాధా మహాదేవ్ , డీకే కిష్టప్ప, మాజీ ఉపసర్పంచ్ లు బర్మాన్నోళ్ల సురేష్, బి శంక్రప్ప, బాలరాజ,బి ఆర్ ఎస్ నాయకులు బి. శంకర్, కాంగ్రెస్ నాయకులు సోలాపూర్ నాగేంద్ర, నర్సిరెడ్డి గౌడ్, శక్తి సింగ్ తదితరులు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా గతంలో నిలిపే ఆన్ని రైళ్ళను కృష్ణలో ఆపాలని కోరారు.

ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కోసం భవిత సెంటర్లలో ప్రత్యేక శిక్షణ

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట జిల్లా బ్యూరో, మార్చి 19 (జనం సాక్షి) : ప్రత్యేక అవస రాలు గల విద్యార్థుల కోసం భవిత సెంటర్లలో ప్రత్యేక మైన శిక్షణ ఇస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు.జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహం లో బుధవారం భారత కృత్రిమ అవయవాల నిర్మాణ సంస్థ (అలిమ్ కో) సమగ్ర శిక్ష సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యే క అవసరాలు గల పిల్లలకు ఏర్పాటు చేసిన ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భవిత సెంటర్లలో ఇస్తున్న ప్రత్యేక శిక్షణ దివ్యాంగ విద్యార్థుల తల్లితండ్రులు ఉపయోగించుకొని వారికి జీవన నైపుణ్యాలు నేర్పిం చాలని అన్నారు.భవిత సెంట ర్లలో వారానికి ఒకసారి ఫిజి యోథెరపీ సేవలు అందిస్తా రని దీనిని దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలని తెలిపారు. గత ఆగస్టు 24న నిర్వహించి న అసెస్మెంట్ క్యాంపులో నుండి 85 మంది విద్యార్థులను గుర్తించి వారికి అవసర మైన పరికరాలకు కొలతలు తీసుకుని ఎన్నో లక్షల విలు వైన ఉపకరణాలను బుధవా రం జిల్లాకలెక్టర్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగిందని సీ ఎం ఓ రాజేం దర్ తెలిపారు. కాలి పర్స్, వినికిడి యంత్రములు, ట్రై సైకిల్స్, వీల్ చైర్స్, సిపి చైర్స్, ఎంఆర్ కిట్స్ మరియు రొలేటర్స్ దివ్యాంగులకు అందించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు మాట్లాడుతూ భవితా సెంటర్లలో చదివే విద్యార్థులకు ఎన్జైటిల్మెంట్స్ స్టైఫండ్ ఎస్కార్ట్ అలవెన్సు రీడర్ అలవెన్స్ ఇస్తున్నా మని, భవిత సెంటర్లలో ఫిజియోథెరపీ క్యాంపు స్పీచ్ థెరపీ క్యాంపులు కూడా నిర్వ హిస్తున్నామని తెలిపారు.ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల తల్లిదండ్రులు ఈ సేవలను ఉపయోగించుకొని విద్యార్థులకు భవిష్యత్తులో వారి జీవన నైపుణ్యాలను పెంపొందించుటకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో సాంఘిక సంక్షేమ శాఖ అధికారి ఉమాపతి, విద్యా శాఖ అధికారి నాగార్జునరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి బాలాజీ, అలీంకో సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎల్ఐసీ ఏజెంట్ల సమస్యల పరిష్కారానికి కృషి

- జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్

నాగలిగిద్ద, మార్చి 19 (జనం సాక్షి) : భారతదేశంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న ఎల్ఐసి సంస్థలో ప్రధాన పాత్రులుగా పోషిస్తున్న పాలసీదారులు ఎల్ఐసి ఏజెంట్ల సమస్యల పరిష్కారం కోసం పార్లమెంట్లో ప్రస్తావన చేస్తామని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ అన్నారు.బుధవారం దేశ రాజధాని అయిన ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో ఎల్ఐసి ఆల్ ఇండియా జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఐసి సంస్థ ప్రపంచంలో మూడో స్థానంలో నిలిచిందని భారత దేశంలో 14 లక్షల మంది ఎల్ఐసి ఏజెంట్లు ఉన్నారని అన్నారు. భారతదేశంలో ఎల్ఐసి పాలసీదారులు 30 కోట్ల మంది ఉన్నారని పాలసీదారులపై జిఎస్టి ని వెంటనే తొలగించాలని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా పాలసీదారులకు బోనస్ రేట్లు పెంచాలని ఆయన అన్నారు. దేశ అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషిస్తున్న ఎల్ఐసి సంస్థలు ముఖ్యంగా పనిచేస్తున్న ఎల్ఐసి ఏజెంట్ల ప్రధాన సమస్యలను వెంటనే పరిష్కారం అయ్యే విధంగా పార్లమెంట్లో ప్రస్తావిస్తానని సురేష్ షెట్కార్ తెలిపారు.అనంతరం జహీరాబాద్ నారాయణఖేడ్ నుంచి వెళ్లిన ఏజెంట్లతో సురేష్ శెట్కార్ మాట్లాడారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి లక్షలాదిగా ఏజెంట్లు ఈ కార్యక్రమానికి తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ లీయాఫీ అధ్యక్షులు విట్టల్ గౌడ్, డివిజనల్ నాయకులు మాధవరావు తోట వెంకటేశం, అలకరి దుర్గయ్య, కాశీనాథ్, తుకారాం, వెంకటేశం,అశోక్, సంగారెడ్డి,మోహన్ సింగ్, రామచందర్, కృష్ణారావు తదితరులు ఉన్నారు.

సురేఖమ్మా.. గడీ దాటిరా..

➤ ఎంజీఎం గోస పట్టదా..
➤ జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు దద్దమ్మలు..
➤ బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్
➤ ఎంజీఎం వద్ద మహాధర్నా

వరంగల్ ఎంజీఎం, మార్చి 19(జనంసాక్షి):

స్థానిక మంత్రి కొండా సురేఖమ్మా.. గడీదాటి బయటికి రా.. ఒక్కసారి ఎంజీఎం దుస్థితి చూడు.. ప్రజలు నీకు ఓట్లు వేసింది వారు చావడానికా.. అంటూ బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నిన్ను నమ్మి ఎమ్మెల్యే గెలిపించి మంత్రి పదవి అందిస్తే నీవు ఒరగబెట్టింది ఏమిటి అంటూ ప్రశ్నించారు. ఎంజీఎం దయనీయస్థితి పై వరంగల్ ప్రజల ఆత్మగౌరవ పోరాటం పేరుతో బుధవారం ఎంజీఎం ఆస్పత్రి వద్ద బీజేపీ ఆధ్వర్యంలో మహాధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుల నిర్లక్ష్యంపై నిప్పులు చెరిగారు. ఈ మహాధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి గారు పాల్గొని వారు మాట్లాడుతూ ఎంజీఎంలో కనీసం వీల్‌చైర్లు, స్ట్రేచర్లు, బెడ్లు, ఆక్సీజన్, 2డీ, ఈసీజీ లాంటి మౌలిక వసతులు కూడా లేవని విమర్శించారు. వరంగల్ జిల్లా నుంచి ఇద్దరు మంత్రులు ఉన్నా ఏం లాభం అంటూ మండిపడ్డారు. సీఎం వద్దకు వెళ్లి పేదల ఆస్పత్రి అయిన ఎంజీఎం దుస్థితి వివరించలేని దద్దమమ్మలు అంటూ ధ్వజమెత్తారు. స్థానిక ఎమ్మెల్యే, మంత్రి అయిన సురేఖ ఒక్కరోజైనా ఆస్పత్రి గురించి ఆలోచించిన పాపాన పోలేదన్నారు. ఆమెకు కావాల్సింది ఓట్లు, రాజభోగాలు మాత్రమేనని, ప్రజలు ఏమైనా ఆమెకు పట్టదని, అవసమైతే తప్ప గడి నుంచి బయటకు రారని ఆరోపించారు. వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రి అధ్వానస్థితికి చేరిందని, మౌలిక వసతులు కల్పించి ఆస్పత్రిని బతికించాలని రవికుమార్ డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా ఉత్తర తెలంగాణకు పేదలకు పెద్ద దిక్కుగా, వేలాది మంది ప్రాణాలు కాపాడిన ఎంజీఎం ఆస్పత్రి.. పాలకుల నిర్లక్ష్య వైఖరితో దయనీయంగా మారిందని మండిపడ్డారు. సరైన వైద్యులు లేక వైద్యం అందని ద్రాక్షగానే మారిందన్నారు. ఏళ్లు గడుస్తున్నా ఖాళీలను భర్తీ చేయడం లేదని ప్రభుత్వాన్ని రవికుమార్ తప్పుబట్టారు. హైదరాబాద్ తర్వాత పెద్ద ఆస్పత్రి అయిన ఎంజీఎంకు ఇన్‌చార్జి సూపరింటిండెంట్‌తోనే కాలం వెల్లదీస్తున్నారని, దాంతో వైద్యులు, సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని రవికుమార్ ఆరోపించారు. కనీసం సమయపాలన పాటించడం లేదన్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక సిబ్బంది డబ్బుల కోసం రోగులను పీక్కుతుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డబ్బులు ఇవ్వని వారిని దుర్భాషలాడుతూ ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఎంజీఎంలో వైద్య పరికరాలు అందుబాటులో లేక రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గంట రవికుమార్ ఆరోపించారు. 2డి, ఈసీవో పరీక్షలు కరువయ్యాయన్నారు. ఎంజీఎంలో సరిపడా బెడ్లు లేకపోవడంతో ఒకే బెడ్డుపై ఇద్దరుముగ్గురుని పడుకోబెట్టాల్సిన దుస్థితి వచ్చిందని, పాలకుల నిర్లక్ష్యానికి ఇదే నిదర్శనమని రవికుమార్ ధ్వజమెత్తారు. ఎక్కడపడితే అక్కడే బయో వ్యర్థాలను పడుస్తున్నారంటూ మండిపడ్డారు. ఎంజీఎంలో మరుగుదొడ్లు కంపుకొడుతున్నా ఎవరికీ పట్టడం లేదని రవికుమార్ మండిపడ్డారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మారుతినేని ధర్మారావు రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, రాష్ట్ర నాయకులు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్, కంభంపాటి పుల్లారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్, వన్నాల వెంకటరమణ, చాడ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరి శంకర్, డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మరియు రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

పెన్షన్ పెంపు కోసం బడ్జెట్లో నిధులేందుకు కేటాయించలేదు?

2025-26 రాష్ట్ర బడ్జెట్లో వికలాంగులకు మొండి చెయ్యి

బడ్జెట్ సవరించి 5శాతం నిధులు కేటాయించాలి

హైదరాబాద్ (జనంసాక్షి)

బీజేపీ దివ్యంగుల సెల్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కొల్లి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేసిన అన్యాయాన్నే 2025-26 బడ్జెట్లో చేసిందని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2,26,982 కోట్ల రెవెన్యూ వ్యయం బడ్జెట్లో 2016 ఆర్పిడి చట్టం ప్రకారం బడ్జెట్లో 5శాతం అంటే 11,349.1కోట్ల నిధులు కేటాయించాలని అన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో వికలాంగుల అభివృద్ధి, సంక్షేమనికి పైసా కూడా కేటాయించలేదని అన్నారు.స్త్రీ, శిశు సంక్షేమ శాఖలో అంతర్భాగంగా వికలాంగుల సంక్షేమ శాఖ చూపి నిధులు కేటాయించడం లేదు. ఇతర రంఘాలకు నిధులు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం 12 శాతం జనాభా ఉన్న వికలాంగుల సంక్షేమనికి నిధులేందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఆసరా పెన్షన్స్ పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ బడ్జెట్లో పెన్షన్ పెంపు కోసం ఎందుకు నిధులు కేటాయించలేదని ప్రశ్నించారు.పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖకు 31,605 కోట్లు కేటాయించారాని, ఇందులోనే ఆసరా పెన్షన్స్ బడ్జెట్ ఉండడం అంటే రాబోయే రోజుల్లో ఆసరా పెన్షన్స్ లబ్ధిదారులకు కష్టాలు తప్పవని అన్నారు. ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగంలో 151 అంశాలను ప్రస్థావించారాని అందులో వికలాంగులకు సంబందించిన ఒక్క అంశం కూడా లేదన్నారు. వికలాంగులకు స్వయం ఉపాధి రుణాలు, వివాహ ప్రోత్సాహకం,సహాయ
పరికరాల కోసం నిధులు కేటాయించకుండా వికలాంగులకు ఏవిదంగా న్యాయం జరుగుతుందని ప్రశ్నించారు.నిధుల కొరత వలన వికలాంగుల కార్పొరేషన్ నిర్వీర్యం అయ్యే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ను సవరించి ప్రత్యేకంగా వికలాంగుల సంక్షేమనికి బడ్జెట్ కేటాయించాలని, ఆసరా పెన్షన్స్ పెంపు కు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి యాప్ లో నమోదు చేయాలి

మంథని, (జనంసాక్షి)

వరంగల్- మంచిర్యాల గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా బుష్ క్లియరెన్స్ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు. మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, మాతా శిశు ఆరోగ్య కేంద్రం, అడవి సోమన పల్లి గ్రామంలో నిర్మాణం అవుతున్న ఇందిరమ్మ ఇండ్లు, ఉచ్చతర ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.. జాతీయ రహదారి ప్యాకేజీ 1 లో భాగంగా మంత్రి మండలం పుట్టపాక వరకు ట్రెంచ్ కటింగ్ పనులు పూర్తి చేశామని, రోడ్డు అలైన్మెంట్ లోపల రోడ్డు వేసేందుకు వీలుగా పిచ్చి మొక్కలు తొలగించాలని, బుషెస్ క్లియరెన్స్ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. మంథని డివిజన్ పరిధిలో కార్యాలయాల సముదాయం నిర్మించుకునేందుకు వీలుగా అనువైన స్థలాన్ని ఎంపిక చేసి ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో చేపట్టిన రేనోవేషన్ పనులను పరిశీలించిన కలెక్టర్ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. పెద్దపల్లి నుంచి మంథని ప్రాంతానికి గైనకాలజిస్ట్ ను కేటాయించడం జరిగిందని, మంథని మాతా శిశు ఆసుపత్రిలో ఈ నెల 22 నుంచి ఈ సేవలు మరింత విస్తృతంగా అందుబాటులో ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. అడవి సోమన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు పంపిణీ చేసిన లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు జి. మంజులతో ఇంటి నిర్మాణం పై కలెక్టర్ చర్చించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ యాప్ లో నమోదు చేస్తూ లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అడవి సోమన్ పల్లి లోని ఉచ్చతర ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన మౌలిక వసతుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి విద్యార్థికి తెలుగు ,ఆంగ్లం చదవడం రాయడం, కనీస గణిత సామర్థ్యం ఉండేలా ఉపాధ్యాయులు పని చేయాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, ఇంచార్జి తహసిల్దార్ గిరి, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా రూపకల్పనలో రాజకీయ పార్టీలు అవసరం..

జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ..

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):

ఓటరు జాబితా రూపకల్పన, నవీకరణకు రాజకీయ పార్టీల సహకారం అవసరమని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఐడిఓసి కార్యాలయంలో గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటరు జాబితా పరిశుద్ధత చాలా ముఖ్యమైనదని, అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా చూడాల్సిన బాధ్యత అందరిదని చెప్పారు. గత సంవత్సరం నవంబర్ నుండి ఈ నెల 18వరకు నూతన ఓటరు నమోదుకు ఫారం 6 ద్వారా 1040 దరఖాస్తు లు రాగా, 973 విచారణ పూర్తి చేశారని, 67 పెండింగ్ ఉన్నాయని తెలిపారు. ఫారం 7కు 859 రాగా, 791 విచారణ జరిగిందని, 68 పెండింగ్ ఉన్నట్లు తెలిపారు. చిరునామా మార్పు కు 950 దరకాస్తులు వచ్చాయని, వాటిలో 916 విచారణ పూర్తి కాగా, 34 పెండింగ్ ఉన్నాయన్నారు. కరెక్షన్స్ కొరకు 1962 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో ఇప్పటి వరకు 1846 విచారణ పూర్తి కాగా, 116 పెండింగ్ ఉన్నట్లు తెలిపారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితా తయారీకి రిటర్నింగ్ అధికారి ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు బూతు స్థాయి ఏజెంట్లను నియమించి జాబితా అందచేయా లని సూచించారు. ఫారం 7 ద్వారా నోటీస్ జారీ చేసిన తదుపరి మాత్రమే ఓటు హక్కు తొలగించాలని, సుమోటో గా తొలగించడానికి అవకాశం లేదని తెలిపారు. అర్హులైన ఓటర్లను జాబితాలో చేర్చడం, రెండు ఓట్లున్న ఓటర్లను తొలగించే ప్రక్రియలో రాజకీయ పార్టీలు తమ కార్యకర్తల ద్వారా సరైన ఓటరు వివరాలను అందించేందుకు ముందుకు రావాలని, ఈ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా సహకరించాలని సూచించారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు కాబట్టి,
ప్రతి అర్హుడు ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసులు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, ఇమామ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

మాధకద్రవ్యాల నిర్మూలనకు పకడ్బందీ చర్యలు

యువత డ్రగ్స్ బారిన పడకుండా చూడాలి

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి.

కరీంనగర్ బ్యూరో, మార్చి 19 (జనంసాక్షి) :

మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, యువత మత్తుపదార్థాల బారిన పడకుండా కాపాడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మత్తు పదార్థాల నిర్మూలనలో భాగంగా పోలీస్, ఎక్సైజ్ సహా వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పోలీస్, ఎక్సైజ్ విద్యాశాఖ అధికారులు సమన్వయంతో కళాశాలు, వివిధ వసతి గృహాలను సందర్శించాలని అన్నారు. అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి విద్యార్థులు పెడదోవ పట్టకుండా చూడాలని ఆదేశించారు. కళాశాల ప్రిన్సిపాల్ లు, ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల ప్రవర్తనను పరిశీలించాలని, డ్రగ్స్ బారిన పడిన అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. మాధకద్రవ్యాలకు అలవాటు పడకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉందని తెలిపా రు. విద్యార్థుల తల్లిదండ్రులకు సమావేశం నిర్వహించి అవగాహన కల్పించాలని సూచించారు. స్నేహిత కార్యక్రమంలో భాగంగా ఇదివరకే అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా మరో దఫా అవగాహన కార్యక్రమాలకు ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేయా లని తెలిపారు. జిల్లాలోని విద్యార్థులకు డాగ్స్ వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించేందుకు ప్రభుత్వ ప్రైవే టు ఉపాధ్యాయులందరికీ శిక్ష ణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ, పోలీసు శాఖ తరపున అధికారులందరి సమన్వయంతో ఇప్పటికే జిల్లాలో పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో మాధకద్రవ్యాల నియంత్రణకు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మారుస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, ఎక్సైజ్ జిల్లా సూపరింటెండెంట్ శ్రీనివాస్, డీఎస్పీ మాధవి, డిడబ్ల్యుఓ సబిత, డీఈఓ జనార్ధన్, డిఎంహెచ్వో వెంకటరమణ పాల్గొన్నారు.

మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి..

ప్రత్యేక అధికారి సంగీత లక్ష్మి..

వరంగల్ ప్రతినిధి, మార్చి 19 (జనం సాక్షి)

ఈ వేసవికాలం సీజన్లో గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి ఎద్దడి నివారణకు స్థానికంగా ఉన్న అధికారులు చర్యలు చేపట్టి తాగునీటి వసతి కల్పించాలని దుగ్గొండి మండల ప్రత్యేక అధికారి సంగీతలక్ష్మి అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మంచి నీటి సమస్యపై మండల ప్రత్యేక అధికారి సంగీత లక్ష్మి అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శులు గ్రామప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ రాబోయే ఎండాకాలంలో నీటి ఎద్దడి లేకుండా తగ్గు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శిలను ప్రత్యేక అధికారులను ప్రత్యేక అధికారి కోరారు . ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి లెక్కల అరుంధతి, మండల పంచాయతీ అధికారి శ్రీధర్ గౌడ్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఇంజనీర్ మంగ్య నాయక్, మిషన్ భగీరథ ఏఈ సాయిరాం, ఎలక్ట్రిసిటీ ఏఈ రామమూర్తి, గ్రామ ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

యాదవ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సహకరించాలి

మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం అందజేసిన యాదవులు

మంథని, (జనంసాక్షి)

: పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల పరిధిలోని గోకుల్ నగర్ లో యాదవ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేసి సహకరించాలని కోరుతూ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందజేశారు. కల్వచర్ల గ్రామ పరిధిలోని గోకుల్ నగర్ యాదవ్ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు ని హైదరాబాద్ లో కలిసి కల్వచర్ల గ్రామంలో సుమారు 200 యాదవుల కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, గతంలో నిర్మించిన కుల సంఘం గదులు శిథిలావస్థకు చేరడం మరియు ప్రస్తుత జనాభా పెరుగుదల వల్ల దానిని వినియోగించలేకపోతున్నామని తెలుపుతూ కుల సంఘం ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డుకు ఉన్న భూమిలో మిని ఫంక్షన్ హాల్ నిర్మించుకోవడానికి ప్రత్యేక చొరవ చూపి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయాలని యాదవ సంఘం తరపున వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సెంటినరీ కాలనీ లో మేకల మార్కెట్ లో జీవనోపాధి పొందుతున్న వారు ప్రస్తుతం ఉన్న స్థలంలోనే రేకుల షెడ్ వేసుకోవడానికి అనుమతులు ఇప్పించాలని శ్రీ రామాంజనేయ మేకల మార్కెట్ వారు విన్నవించగా మంత్రి దుదిళ్ళ శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందిస్తూ అర్జీ త్రి జనరల్ మేనేజర్ తో మాట్లాడటం జరిగింది. అలాగే తప్పకుండా యాదవ సోదరుల కోసం మినీ కమ్యూనిటీ హాల్ నిర్మిస్తామని తెలిపారు అనంతరం మంత్రి శ్రీధర్ బాబును యాదవ సంఘం సభ్యులు శాలువాతో సన్మానించి, జ్ఞాపకను అందజేశారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు కొయ్యడ కిష్టయ్య ,ఓర్రే సదయ్య,బనుక అంజయ్య, మేకల ఓదెలు,శీలం లక్ష్మయ్య, శీలం కొమురయ్య, బుట్టి రాజయ్య,కురుమల్ల కుమార్, చిగురు సూర్యం, మేకల మారుతి పాల్గొన్నారు.

స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి దంపతులు

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 19 (జనంసాక్షి)

: వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని బుధవారము ఎమ్మెల్సీ అంజిరెడ్డి దంపతులు కోడే మొక్కులు చెల్లించుకొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అద్దాల మండపంలో వేదొక్త ఆశీర్వచనం నిర్వహించి స్వామి వారి శేష వస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఎమ్మెల్సీ అంజిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ గా పోటీ చేసే ముందు స్వామివారి దర్శించుకుని కోడె మొక్కులు చెల్లించుకున్నానని, ఎన్నికల్లో
గెలిచిన పిదప మళ్లీ స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారని తెలిపారు. ఆయన వెంట భాజపా జిల్లా మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పల్లం అన్నపూర్ణ,పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్, భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకులతో మాకు ప్రాణహాని ఉంది..

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):

బీఆర్ఎస్ నాయకులతో నాకు, మా కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని, నా భర్తను హత్య చేయించింది ఆ పార్టీ వాళ్లేనని మాజీ కౌన్సిలర్ నాగవెల్లి సరళ అన్నారు. గత నెల 19న రాత్రి భూపాలపల్లి పట్టణంలోని రెడ్డి కాలనీలో సామాజికవేత్త నాగవెల్లి రాజలింగమూర్తి హత్యకు గురైన సంఘటనలో మంగళవారం బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ముఖ్య అనుచరుడు, బీఆర్ఎస్ నేత, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కొత్త హరిబాబును పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు పంపించిన విషయం తెలిసిందే. ఈ సంఘటన నేపథ్యంలో హతుని భార్య మాజీ కౌన్సిలర్ నాగవెల్లి సరళ కుటుంబ సభ్యులతో కలిసి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాకతీయ ప్రెస్ క్లబ్ లో బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తన ఆవేదనను వెలిబుచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు, అవినీతి అక్రమాలపై తన భర్త రాజలింగమూర్తి కోర్టులో కేసు వేయడం జరిగిందన్నారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు తో పాటు మరికొంతమందిపై కోర్టులో కేసు వేయడంతో ఆ కేసు ఫైనల్ కు వచ్చిందని ఈ క్రమంలోనే పథకం ప్రకారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, అతని ముఖ్య అనుచరుడు కొత్త హరిబాబుల నేతృత్వంలో ఈ హత్య చేయించారని ఆరోపించారు. తన భర్తను హత్య చేయించిన సంఘటనలో పోలీసులు ఏమాత్రం సహకారం అందించలేదని విమర్శించారు. భూకబ్జాల విషయంలో తన భర్త రాజలింగమూర్తి అడ్డుకోవడంతో జీర్ణించుకోలేక బీఆర్ఎస్ నాయకులు, రాజలింగమూర్తి తగాదా దారులతో కలిసి హత్య చేసేందుకు రూపకల్పన చేశారని తెలియజేశారు. ఇప్పటికీ బీఆర్ఎస్ నాయకులతో తనకు, తమ కుటుంబానికి ప్రాణహాని పొంచి ఉన్నదని, తమ ఇంటి సమీపంలో పలువురు అనుమానంతో తిరుగుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ విషయంపై స్పందించి తన భర్త హత్యకు కారకులైన అందరిపై కఠిన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని, తమ కుటుంబ సభ్యుల ప్రాణాలకు రక్షణ కల్పించాలని ఆమె ఈ సందర్భంగా కోరారు.

నా భర్తను హత్య చేయించింది వాళ్లే..
సీఎం రేవంత్ రెడ్డి అండగా ఉంటారని ఆశిస్తున్నా..
విలేకరుల సమావేశంలో నాగవెల్లి సరళ

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
20 మార్చి 2025

నిరుపయోగంగా చేర్యాల గ్రంథాలయం

- ఊరు చివర గ్రంథాలయం.. పాఠకులు లేక వెలవెల
- అంగడి బజారుకు మార్చాలని కోరుతున్న ప్రజలు

చేర్యాల, మార్చి 19 (జనంసాక్షి) : పుస్తకం హస్తభూషణమన్నారు మన పెద్దలు.. పుస్తక పఠనం ద్వారా జ్ఞానంతో పాటు మానసికాభివృద్ధి జరుగుతుంది. చాలా చోట్ల గ్రంథాలయం ఏర్పాటు కోసం ఎన్నో ఉద్యమాలు జరిగాయి. ఒక గ్రంథాలయం అనేక గురువుల సముదాయంగా భావిస్తారు. ఏదైనా పరీక్షలకు సిద్ధమయ్యేవారు కోచింగ్ సెంటర్లు వెళ్లలేని నిరుపేదలకు గ్రంథాలయం వారికి సరియైన దారి కానీ చేర్యాల పట్టణంలో గ్రంథాలయం ఊరు చివరన ఉండడంతో అక్కడికి వెళ్లే వారు లేక గ్రంథాలయంలో పనిచేసే వ్యక్తి ఒక్కరి కోసం భవనాన్ని నిర్మించినట్టుగా అయ్యింది. పూర్వం చేర్యాల పట్టణంలో అంగడి బజార్ లో ఉన్నప్పుడు కళకళలాడిన గ్రంథాలయం ఇప్పుడు ఒంటరిగా ఊరు చివరన నిరుపయోగంగా మారింది. ఎవరైనా గ్రంథాలయానికి వెళ్లాలని ఎంత దూరం వెళ్లలేని పరిస్థితి. 2022 డిసెంబర్ 10 అప్పటి ఐటీ శాఖ మంత్రి పొన్నాల లక్ష్మయ్య చేతుల మీదుగా ప్రారంభించారు. అంతకుముందు ఊరి మధ్యలో అంగడి బజార్ లో ఉన్న గ్రంథాలయం ఊరు చివరకు మార్చబడింది. చేర్యాల పట్టణ ప్రజలు గ్రంథాలయం ఒకటి ఉందనే విషయాన్ని మర్చిపోయారు. చాలామంది యువకులు పుస్తక పఠనాన్ని మర్చిపోవద్దు సెల్ ఫోన్ కు అలవాటు అయ్యారు. పుస్తక పఠన ప్రియులు మాత్రం గ్రంథాలయాన్ని పట్టణ ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తే యువతలో మార్పు వస్తుందని అభిప్రాయాన్ని తెలిపారు.

ఊరుకు దూరంగా ఉండడంతో వెళ్లాలంటే ఇబ్బందులు

గతంలో చేర్యాల పట్టణంలోని అంగడి బజారులో పట్టణ ప్రజలకు అందుబాటులో ఉండేది. నూతన గ్రంథాలయం నిర్మాణం పేరుతో ఊరుకు దూరంగా నూతన గ్రంథాలయం నిర్మించడంతో అక్కడికి వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నాము. గ్రంథాలయం ఉన్నా పట్టణానికి అందుబాటులో లేకపోవడంతో ఎలాంటి ఉపయోగం లేదు. అధికారులు చొరవ తీసుకొని అంగడి బజారుకు మార్చాలి.

వెలుగల శ్రీనివాస్, పాఠకుడు

మహిళలు సైబర్ వలలో పడకుండా అప్రమత్తంగా ఉండాలి

సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 19 (జనం సాక్షి) : మహిళలు సైబర్ వలలో పడకుండా అప్రమత్తంగా ఉండాలని పటాన్చెరువు సీఐ వినాయక రెడ్డి సూచించారు. బుధవారం పటాన్చెరువు మండల సమాఖ్య కార్యాలయంలో "మానవ అక్రమ రవాణా"సైబర్ ఆధారిత అక్రమ రవాణా పైన మహిళలకు శిక్షణ ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ రోజురోజుకు సైబర్ నేరగాళ్లు వివిధ రకాలుగా ప్రజలను మోసం చేస్తున్నారని ముఖ్యంగా మహిళలు సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం చట్టాలపై మహిళలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జిల్లా డి పి ఎం ఫైనాన్స్ కొమురయ్య , ఐసిడిఎస్ సూపర్వైజర్ సల్మా , గ్రామైక్య సంఘాల అధ్యక్షులు, వివోఏలు, క్లస్టర్ సీసీలు, మండల ఐకేపీ ఏపీఎం డాక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కలెక్టర్ నిర్మాణ పనుల పరిశీలన

రాయికల్, మార్చి 19 (జనం సాక్షి) : రాయికల్ మండల బొర్నపల్లి గ్రామంలోని 20 లక్షల వ్యయంతో చేపట్టుతున్న హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ దశలో ఉన్న పనులను క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. నెల రోజుల లోపు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ఇటిక్యాల గ్రామంలో 9 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను అధికారులతో కలిసి పరిశీలించి. నెల రోజుల వరకు త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు.అల్లిపూర్ గ్రామంలో 20 లక్షల వ్యయంతో చేపడుతున్న పల్లె దవఖాన సబ్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించి.ఏప్రిల్ మొదటి వారంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. హెల్త్ సబ్ సెంటర్లు ఎన్ఆర్ఈజీఎస్ క్రింద చేపడుతున్న సిసి రోడ్డు వర్క్స్ అన్ని కూడా వేగవంతంగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు.కలెక్టర్ వెంట ఆర్డీవో, మధు సుధన్, డిఈ మిలిందు, ఎమ్మార్వో అబ్దుల్ ఖయ్యూం, ఎంపీడీవో బింగి చిరంజీవి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కలెక్టర్‌నే మెప్పించిన బొమ్మనపల్లి విద్యార్థిని

- బొమ్మనపల్లి పాఠశాలకు కలెక్టర్ ప్రశంసలు
- తన జీవితంలో చిరస్థాయిగా గుర్తుండిపోతుందన్న కలెక్టర్

టేకులపల్లి, మార్చి 19 (జనంసాక్షి) : విద్యా రంగంలో భద్రాద్రి జిల్లాలో తాను ప్రయోగాత్మాకంగా చేసిన బాలమేళా కార్యక్రమంలో భాగంగా ఎఫ్ ఎల్ ఎన్ ద్వారా అమలు చేసిన రాయటం, చదవడం అనే సరికొత్త విధానం ద్వారా బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన రెండో తరగతి విద్యార్థి గాయత్రి ప్రత్యక్షంగా వేదిక పై కథను చదివి వినిపించడంతో భద్రాది కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంతోషాన్ని వ్యక్తం చేశారు. భద్రాద్రి జిల్లా కేంద్రంలోని పాత కొత్తగూడెంలో ఉన్న జిల్లా విద్యా వనరుల కేంద్రంలో జరిగిన బాలమేళా ముగింపు ఉత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన నాటిక,పద్యంతో పాటు,గాయత్రి అనే రెండో తరగతి విద్యార్థిని చెప్పిన కథను విన్న తర్వాత కలెక్టర్ అమితమైన ఆనందాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తన ప్రసంగంలో ఆయన మాట్లాడుతూ బొమ్మనపల్లి విద్యార్థి గాయత్రి చెప్పిన కథ,విధానం తన జీవితంలో చిరస్థాయిగా గుర్తుండి పోయే ఘటనగా అభివర్ణించారు.విద్యారంగంలో తాను బాధ్యతలు చేపట్టిన తర్వాత అమలు చేసిన మార్పులకు తగిన ఫలితం దక్కినందుకు తనకు ఎంతో సంతృప్తిగా ఉందన్నారు.టేకులపల్లి మండలంలో, లిబాలమేళాలో బెస్ట్ స్కూల్‌గా ఎంపికైన బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం, ఎం.జ్యోతిరాణి ని ఆయన చేతుల మీదుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఈవో వెంకటేశ్వరచారి,జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజ శేఖర్, ఎంఈఓ జగన్,బొమ్మనపల్లి స్కూల్ టీచర్ జర్పుల పద్మ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించండి

భువనగిరి కలెక్టరేట్, మార్చి 19 (జనం సాక్షి) : ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల నమ్మకాన్ని పెంపొందించాలని కలెక్టర్ హనుమంతరావు సూచించారు. బుధవారం రోజు వలిగొండ మండలం పి హెచ్ సి ని ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్ పట్ల ప్రజలలో నమ్మకాన్ని పెంపొందించుకునే.లా అంకితభావంతో పని చేయాలని అన్నారు. అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు. ఓ. పి రిజిస్టర్ ని పరిశీలించారు. ప్రతిరోజు ఎంతమంది పేషెంట్లు వస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్యులు, సిబ్బంది గురించి ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. మానస సీనియర్ అసిస్టెంట్ విధులకు హాజరు కాకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మానస సీనియర్ అసిస్టెంట్ కి షోకాజ్ నోటీసు జారీ చేయడం జరిగింది. జగదీష్ ఫార్మసిస్ట్ విధులకు హాజరు కాకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. జగదీష్ ఫార్మసిస్ట్ కి షోకాజ్ నోటీసు జారీ చేశారు.

మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

ఖమ్మం రూరల్, మార్చి 19 (జనం సాక్షి) : మున్నేరు నది కిరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించేందుకు అవసరమైన భూ సేకరణతో పాటు, నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో కలిసి పోలేపల్లి వద్ద మున్నేరు పై జరుగుతున్న రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు, రిటైనింగ్ వాల్ కొరకు భూసేకరణ పురోగతి, మున్నేరు భూ నిర్వాసితులకు ప్రభుత్వం ఇచ్చే స్థలం, మున్నేరు యాక్వీడేట్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఇ యం. వెంకటేశ్వర్లు, డి.ఇ. రమేష్, ఖమ్మం రూరల్ తహసీల్దార్ రాంప్రసాద్, ఆర్.ఐ. క్రాంతి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పారదర్శక రెవెన్యూ పాలనే లక్ష్యం

మెదక్ జిల్లా బ్యూరో, మార్చి19 (జనం సాక్షి) : పారదర్శక రెవిన్యూ పాలనే లక్ష్యంగా సంబంధిత తాసిల్దార్లు జవాబు దారితనంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు అదనపు కలెక్టర్ నగేష్, ఆర్ఓ భుజంగరావు, అన్ని మండలాల తాసిల్దారులు, కలెక్టరేట్ సూపరిండెంట్లు ఇతర రెవెన్యూ సిబ్బందితో కలిసి పెండింగ్ ప్రజావాణి సమస్యలు, ధరణి సమస్యలు, ప్రభుత్వ భూములను పరిరక్షించుట, రికార్డ్ మేనేజ్మెంట్, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్, సంబంధిత అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఏవో యూనస్ మెదక్ ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి, తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, అన్ని మండలాల తాసిల్దారులు, కలెక్టరేట్ సూపరిండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితా అందజేయాలి

- మరణించిన వారి ఓట్లు విచారించి తొలగించాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట ప్రతినిధి, మార్చి 19 (జనంసాక్షి) : ఫారమ్-6,7,8లపై ఏమైనా సందేహాలుంటే రాజకీయ పార్టీ ప్రతినిధులు పిర్యాదు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో ఎలక్షన్ కమిషన్ సూచనల మేరకు అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులతో అదనపు కలెక్టర్ పి.రాంబాబుతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ స్థాయిలో అన్ని పార్టీల ఏజెంట్ల జాబితాను త్వరగా అందజేయాలని సూచించారు.జిల్లాలో 29 నవంబర్ 2024 నుండి నేటి వరకు కొత్త ఓటు కొరకు ఫారం-6 లు 4707 స్వీకరించగా 2927 అంగీకారం తెలుపగా 958 తిరస్కరణకి గురైనవి మిగిలిన 822 పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఓటు తొలిగించుటకు ఫారం-7 లు 2397 వచ్చాయని వాటిలో 1547 ఆమోదించగా, 275 తిరస్కరించామని మిగిలిన 575 పెండింగ్ లో ఉన్నాయని చెప్పారు.మార్పులు చేర్పులు కొరకు ఫారం-8 లు 8439 వచ్చాయని వాటిలో 5689 ఆమోదం తెలుపగా, 1233 తిరస్కరణ చేశామని మిగిలిన 1517 వివిధ దశలలో పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు.రాజకీయ పార్టీ ప్రతినిధులు ఫారం-6,7,8లపై ఏమైనా సందేహాలు ఉంటే పిర్యాదు చేయవచ్చని తెలిపారు.తదుపరి బూత్ లెవెల్‌లో విచారణ చేపిస్తామని తెలిపారు.

మరణించిన వారి ఓట్లు తొలిగించ్చేటప్పుడు గ్రామ పంచాయతీ రికార్డుల పరిశీలించాలని, మరణ ధ్రువీకరణ పత్రం, కుటుంబ సభ్యుల అంగీకారం తీసుకొని ఫారం -7 ద్వారా తొలగించాలని సిబ్బందికి సూచించారు.ఎపిక్ కార్డులు జాగ్రత్తగా పరిశీలించి పోస్టల్ శాఖ ద్వారా లబ్ధిదారులకి పోస్ట్ చేయాలని,గ్రామ పంచాయతీలలో, మున్సిపాలిటీలలో ఒకే వ్యక్తికి డబుల్ ఓటు రాకుండా మరలా ఒక్కసారి ఓటర్ జాబితా పరిశీలించాలని సూచించారు.పోలింగ్ స్టేషన్ లలో ఏమైనా మార్పులుంటే ఎలక్షన్ కమిషన్ కి తెలుపాలని సూచించారు.ఈ సమావేశంలో వివిధ పార్టీల నాయకులు చకిలం రాజేశ్వరరావు, అబిద్, సత్యనారాయణ, రమేష్, ఎలక్షన్ సూపరింటెండెంట్ శ్రీనివాసరాజు, డిటి వేణు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా, బీసీ సంక్షేమానికి అరకొర నిధులు కేటాయింపు

కరీంనగర్ బ్యూరో, మార్చి 19 (జనంసాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం 2025 - 26 ఆర్థిక సంవత్సరానికి విద్యా , బీసీ సంక్షేమానికి అరకొరనిధులు కేటాయించడం బాధాకరమని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాష్ , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు లు ఆవేదన వ్యక్తం చేశారు. వారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం అసెంబ్లీ లో ప్రకటించిన బడ్జెట్ పై మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే విద్యా రంగానికి అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తామని హామి ఇచ్చి ఇప్పుడేమో బడ్జెట్లో 7.5 శాతం నిధులు మాత్రమే కేటాయించారని తెలిపారు. కనీసం విద్యా రంగానికి 10 నుండి 15 శాతం నిధులు కేటాయిస్తే బాగుండునని తెలిపారు. అలాగే రాష్ట్ర జనాభాలో అధిక సంఖ్యలో ఉండే బీసీ సంక్షేమానికి అరకొర నిధులే కేటాయించడం శోచనీయమని అన్నారు. ఈ బడ్జెట్లో బీసీ సంక్షేమానికి కేవలం 3.7 శాతం మాత్రమే కేటాంచడం బీసీల పై సవతి తల్లి ప్రేమ చూపడమే అని అన్నారు. జనాభాలో అధిక శాతం ఉన్న బీసీలకు కనీసం 50 శాతం కేటాయించాలని బీసీలు చాలా సందర్భాల్లో డిమాండ్ చేస్తున్నారు. కానీ ప్రభుత్వం మాత్రం పెడచెవిన పెడుతుందని ఈ బడ్జెట్ వల్ల గత మూడు సంవత్సరాల విద్యార్థుల ఫీజ్ బకాయిలకే సరిపోదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, బీసీ సంక్షేమానికి తక్కువ నిధులు కేటాయించడాన్ని బీసీ సంక్షేమ , అనుబంధ సంఘాల తరుపున ఖండిస్తున్నామని వచ్చే బడ్జెట్లో ఇలాగే జరిగితే బీసీల ఆగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

జన రంజక బడ్జెట్

కరీంనగర్ బ్యూరో, మార్చి 19 (జనంసాక్షి) : తెలంగాణ శాసనసభలో 3,04, 965 కోట్లతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన 2025-26 వార్షిక బడ్జెట్ జనరంజకంగా ఉందని, అన్ని వర్గాల ప్రజలకు సకల జనులకు ఉపయోగపడేలా రూపొందించారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. ఇంత పెద్ద ఎత్తున 3 లక్షల కోట్లతో రాష్ట్ర సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా బడ్జెట్ ను రూపొందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బుధవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశంలోనే అత్యుత్తమైన బడ్జెట్ అని పేర్కొన్నారు.

తెలంగాణ బడ్జెట్ రేవంత్ రెడ్డి అసమర్థ పాలనకు నిదర్శనం

- మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు విమర్శ

మంథని, మార్చి 19 (జనంసాక్షి) : కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన రెండో బడ్జెట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థ పాలనకు నిదర్శనమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల ముందు వంద రోజుల్లో అమలు చేస్తామన్న ఆరు గారంటీలను తుంగలో తొక్కి కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపడానికి ప్రజాధనం దుర్వినియోగం చేయడానికి బడ్జెట్ లో కేటాయింపులు చేయడం సిగ్గు చేటన్నారు. వంద రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చిన ఆరు గారంటీలను 500 రోజులైనా అమలు చేయకపోగా అందులో పేర్కొన్న అంశాలను తప్పుదారి పట్టించే ప్రక్రియకు ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు.

స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోండి

సంగారెడ్డి ప్రతినిధి, మార్చి 19 (జనం సాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పథకాలకు జిల్లాలోని అన్ని వర్గాలకు చెందిన నిరుద్యోగ యువకులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స్వయం ఉపాధి పథకానికి ఒక రేషన్ కార్డుకు ఒకరు మాత్రమే అర్హులు అన్నారు. ఈ స్వయం ఉపాధి పథకం ద్వారా గరిష్టంగా నాలుగు లక్షల వరకు రుణం అందించనున్నట్లు తెలిపారు. తీసుకున్న రుణంలో 60 నుండి 80 శాతం వరకు ప్రభుత్వం రాయితీ ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. దరఖాస్తుకు ఆధార్ కుల ఆదయ ధృవీకరణ పత్రాలు తప్పనిసరి అన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ఏదో ఒక అంశాలలో ఎన్నుకొని స్వయం ఉపాధి పథకానికి దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు ఏప్రిల్ 5వ తేదీ వరకు ఈ పథకం కింద స్వయం ఉపాధి రుణం కోసం దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలి

- మల్టీ జోన్-2 ఐజీ సత్యనారాయణ

సూర్యాపేట ప్రతినిధి, మార్చి 19 (జనంసాక్షి) : శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ అనుక్షణం పనిచేస్తుందని దీనికి పౌరులు భాగస్వామ్యం కావాలని మల్టీ జోన్ 2 ఐజి సత్యనారాయణ అన్నారు.బుధవారం సూర్యాపేట జిల్లా సందర్శనలో భాగంగా జిల్లా ఎస్పీ నరసింహతో కలిసి పోలీస్ అధికారులకు ముఖ్యమైన సూచనలు, సలహాలు ఇచ్చారు. పోలీసు సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై, సమస్యలు సృష్టించే వారిపై నిఘా ఉంచాలని అన్నారు.సమస్యాత్మక ప్రాంతాల్లో అనుక్షణం పర్యటిస్తూ ప్రజలతో మమేకమై శాంతియుత సమాజంలో పౌరులు, ప్రజల పాత్రపై, అసాంఘిక చర్యల నిరోధం, సామాజిక అంశాలపై ప్రజలను చైతన్య పరుస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

కష్టాన్ని గౌరవించే విధంగా సాహిత్యం ఉండాలి

- వీరనాగు శతకం పుస్తక ఆవిష్కరణలో పాల్గొన్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

రేవల్లి, మార్చి 19 (జనంసాక్షి) : వనపర్తి జిల్లా గోపాలపేట మండలంలోని బుద్ధారం గ్రామంలో దామోదర్ రెడ్డి మెమోరియల్ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి బుద్ధారం గ్రామానికి చెందిన చిక్కొండ్ర రవి రచించిన వీరనాగు శతకం పుస్తక ఆవిష్కరణలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో చిక్కొండ్ర రవి రచించిన " వీరనాగు" శతకంను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని బుద్ధారం గ్రామములో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిక్కొండ్ర రవి చిన్న వయసులో గ్రామీణ ప్రజల జీవన విధానం సామాజిక అసమానతలను, జీవకోటికి ప్రాణమైన నీళ్ళను సాహిత్యంగా తీసుకొని వీరనాగు శతకం రచించడం అభినందనీయం అని అన్నారు. కార్యక్రమాన్ని వనపట్ల సుబ్బయ్య సభాధ్యక్షులుగా వ్యవహరించారు. మధిర మల్లమ్మ వీరనాగు పుస్తకాన్ని ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో డా.శిఖామణి గారు, కవులు, రచయితలు, సంపాదకులు సంధ్య, ప్రభుత్వ సిటికళాశాల తెలుగుశాఖ అధ్యక్షులు డా.కోయి కోటేశ్వర రావు, తెలంగాణ వికాస సమితి అధ్యక్షులు డా.కె.వీరయ్య, విప్లవ్ ,అనంతోజు మోహన్ కృష్ణ,రామ్మూర్తి, భరద్వాజ అమర్ నాథ్, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు పాఠశాల పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు. వనపర్తికి చెందిన నిధిత, తులసి విద్యార్థినిలతో కూచిపూడి నాట్యంచేశారు. దప్పు లక్ష్మణ్ కళాబృందంతో ఆటపాట నిర్వహించారు.

మినీ యూపీఐ లావాదేవీలకు ప్రోత్సాహకాలు..

కేబినెట్ ఆమోదం

దిల్లీ(జనంసాక్షి): చిన్న మొత్తంలో జరిపే యూపీఐ లావాదేవీలను ప్రోత్సహించేందుకు కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రూ.1500 కోట్లు కేటాయించింది. తక్కువ విలువతో కూడిన యూపీఐ లావాదేవీలకు (వ్యక్తి నుంచి వ్యాపారికి) ఈ స్కీమ్ కింద ఆర్థిక ప్రోత్సాహకాలు ఇవ్వాలని ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం కేబినెట్ సమావేశంలో నిర్ణయించారు. ఈ భేటీలో తీసుకున్న నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్వని వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 వరకు ఈ ప్రోత్సాహకాల కింద రూ.1500 కోట్లు చెల్లించేందుకు కేబినెట్ నిర్ణయించింది. దీనివల్ల చిన్న వ్యాపారులకు లబ్ధి చేకూరనుంది. యూపీఐ లావాదేవీలు అనుమతించినందుకు గానూ చిన్న వ్యాపారులు ఒక్కో లావాదేవీకి 0.15 శాతం చొప్పున ప్రోత్సాహం కింద అందుకుంటారు. ఆపై మొత్తాలపై ఎలాంటి ప్రోత్సాహకాలు లభించవు. ప్రస్తుతం యూపీఐ లావాదేవీలకు ఎండీఆర్ ఛార్జీలు వర్తించడం లేదు. వచ్చే ఏడాదీ ఈ స్కీమ్ కొనసాగుతుందని మంత్రి తెలిపారు. యూపీఐతో పాటు రూ.10,601 కోట్లతో అస్సాంలో నూతన బ్రౌన్‌ఫీల్డ్ అమ్మోనియా యూరియా కాంప్లెక్స్ ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దీనివల్ల దిగుమతులపై ఆధారపడడం తగ్గుతుందని మంత్రి తెలిపారు. రూ.2,790 కోట్లతో దేశంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి పచ్చజెండా ఊపారు. నవీ ముంబయిలోని జవహర్‌లాల్ నెహ్రూ పోర్ట్ అథారిటీ పోర్ట్‌ను జాతీయ రహదారితో 6 వరుసల రహదారి నిర్మాణానికి రూ.4500 కోట్లు కేటాయించినట్లు అశ్విని వైష్ణవ్ వెల్లడించారు.

ఎంజీ కామెట్ ఈవీ 2025 విడుదల..

ప్రముఖ కార్ల తయారీ సంస్థ జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా కామెట్ విద్యుత్ కారు 2025 ఎడిషన్‌ను లాంచ్ చేసింది. ఈ కాంపాక్ట్ ఎలక్ట్రిక్ కారు ధరను రూ.4.99 లక్షలుగా (ఎక్స్- షోరూమ్) కంపెనీ నిర్ణయించింది. బ్యాటరీ-యాజ్-ఏ-సర్వీస్ ఆప్షన్‌లో భాగంగా తీసుకొచ్చారు. అంటే బ్యాటరీకి కిలోమీటర్‌కు రూ.2.5 చొప్పున అద్దె రూపంలో కంపెనీకి చెల్లించాల్సి ఉంటుంది. ఇక ఫీచర్ల విషయానికొస్తే.. ఎగ్జిక్యూటివ్, ఎక్సైట్, ఎక్సైట్ ఫాస్ట్ ఛార్జ్, ఎక్స్‌క్లూజివ్, ఎక్స్‌క్లూజివ్ ఫాస్ట్ ఛార్జింగ్ ఇలా ఐదు వేరియంట్లలో లభిస్తుంది. ఎక్సైట్, ఎక్సైట్ ఎఫ్‌సీ (ఫాస్ట్ ఛార్జింగ్) వేరియంట్‌ల్లో కొత్తగా పార్కింగ్ కెమెరా, పవర్- ఫోల్డింగ్ ఓఆర్‌ఎంలతో ఇచ్చారు. ఇక ఎక్స్‌క్లూజివ్, ఎక్స్‌క్లూజివ్ ఫాస్ట్ ఛార్జింగ్ వేరియంట్‌లో కొత్తగా లెథర్ సీట్లు, 4- స్పీకర్ ఆడియో సిస్టమ్ ఇచ్చారు. అన్ని ఎఫ్‌సీ వేరియంట్లు 17.4 బ్యాటరీ ప్యాక్‌తో వస్తోంది.

స్వయం ఉపాధి పెట్టుబడులకు దారులెన్నో...

స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి కేంద్రం పరిధిలో పలు పథకాలు



ప్రతినెలా స్థిరమైన జీతం ఉన్న వ్యక్తులతో పోలిస్తే స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తులు క్రమం తప్పకుండా ఆదాయం సంపాదించడానికి, పొదుపు చేయడానికి కొన్ని ఇబ్బందులుంటాయి. ఇలాంటి వారు స్వల్ప, దీర్ఘకాల వ్యవధికి ఈపీఎఫ్ వంటి అధిక భద్రతనిచ్చే పొదుపు పథకంలో పెట్టుబడి పెట్టడానికి అవకాశముండదు. వృద్ధాప్యంలో రోజువారీ ఖర్చులకు ఇబ్బందులు పడే ఇలాంటివారు చాలామంది ఉంటారు. కాబట్టి, వీరు పనిచేసే వయసులో ఉన్నప్పుడు స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి తగిన పెట్టుబడులను ఎంచుకోవాల్సి ఉంటుంది. అంతేకాకుండా, కొన్నిసార్లు ఊహించని ఆర్థిక సంక్షోభాలు ఏర్పడుతుంటాయి. వీటిని ఎదుర్కోవడానికి అత్యవసర నిధి కూడా అవసరమే. మీరు స్వయం ఉపాధి పొందుతున్న వ్యక్తి అయితే ఈ పెట్టుబడి ఆప్షన్లను పరిగణించొచ్చు. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ అనేది ప్రభుత్వ నియంత్రణలో ఉన్న పొదుపు పథకం. ఇది సురక్షితమైన స్థిర-ఆదాయ పెట్టుబడులలో ఒకటి. ఈ పథకానికి కేంద్ర ప్రభుత్వ హామీ కూడా ఉంది. సంప్రదాయ పథకాలను ఇష్టపడే స్వయం ఉపాధి పొందుతున్నవారు.. బ్యాంక్ ఎఫ్‌డీలు, ఇతర స్థిర-ఆదాయ పెట్టుబడుల కంటే ఎక్కువ రాబడిని పొందడానికి పెట్టుబడిని పరిగణించవచ్చు. %శ్రాఖీ% ప్రస్తుతం 7.1% వడ్డీ రేటును అందిస్తోంది. దీనికి 15 సంవత్సరాల లాక్-ఇన్ ఉంది. పదవీ విరమణ వంటి దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాలకు ఇది తగిన ఎంపిక. ఏడాదికి కనిష్ఠంగా రూ.500 నుంచి, గరిష్ఠంగా రూ.1.50 లక్షల వరకు ఇందులో పెట్టుబడి పెట్టవచ్చు. మీరు మీ ఖాతాను తెరిచిన తర్వాత మూడో సంవత్సరం నుంచి ఆరో సంవత్సరం వరకు కొన్ని షరతులకు లోబడి బ్యాలెన్స్‌పై రుణం పొందవచ్చు. ఇది ఆర్థిక సంక్షోభ సమయంలో మీకు సహాయపడుతుంది. ఐటీ చట్టంలోని సెక్షన్ 80%జ% కింద సంవత్సరానికి గరిష్ఠంగా రూ. 1.5 లక్షల వరకు పన్ను మినహాయింపు పొందడానికి మీకు అర్హత ఉంటుంది. అంతేకాకుండా, సంపాదించిన వడ్డీ, మెచ్యూరిటీ ఆదాయంపై పూర్తి పన్ను మినహాయింపు ఉంటుంది. స్వయం ఉపాధి పొందే వ్యక్తులు తమ ఆదాయం నుంచి ప్రతి ఏడాది పీపీఎఫ్‌లో గరిష్ఠంగా రూ.1.5 లక్షలు డిపాజిట్ చేయడం ద్వారా 15 ఏళ్ల తర్వాత రూ.40.68 లక్షల మొత్తాన్ని అందుకోవచ్చు. దీన్ని పదవీ విరమణ తర్వాత నెలవారీ ఖర్చులకు ఉపయోగించుకోవచ్చు. మీరు భారతదేశంలోని ఏ పోస్టాఫీసులోనైనా స్థిర-ఆదాయ పెట్టుబడి అయిన నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్‌లో పెట్టుబడి పెట్టవచ్చు. ఇది ప్రభుత్వ హామీతో కూడిన రాబడిని అందించే ప్రసిద్ధ పొదుపు పథకం. 'ఎన్ఎస్‌సీ' అనేది వన్-టైమ్ ఇన్వెస్ట్‌మెంట్. దీనికి ఐదు సంవత్సరాల లాక్-ఇన్ వ్యవధి ఉంటుంది. 5 ఏళ్ల వ్యవధిలో తమ పెట్టుబడులపై పన్ను ఆదా చేయాలనుకునే వారికి, 5 సంవత్సరాల పన్ను ఆదా బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్లు, 'ఎన్ఎస్‌సీ'లు కూడా పన్ను ఆదా ప్రయోజనాన్ని అందిస్తాయి. అయితే 'ఎన్ఎస్‌సీ' పన్ను ఆదా చేసే 5 సంవత్సరాల బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్ కంటే ఎక్కువ వడ్డీ రేటును అందిస్తుంది. ఎన్ఎస్‌సీ వడ్డీ రేటు ప్రస్తుతం 7.7 శాతంగా ఉంది. ఈ వడ్డీ ప్రముఖ బ్యాంకుల ఎఫ్‌డీల వడ్డీ రేట్లతో పోలిస్తే ఎక్కువే అని చెప్పొచ్చు. ఆర్థిక అత్యవసర పరిస్థితుల్లో మీరు %చీూజ%పై రుణం కూడా పొందే అవకాశముంది. అంతేకాకుండా, ఇది సెక్షన్ 80%జ% కింద ఆర్థిక సంవత్సరానికి రూ. 1.5 లక్షల వరకు పన్ను మినహాయింపును అందిస్తుంది. పెట్టుబడిదారులకు నెలవారీ లేదా వార్షిక ప్రాతిపదికన వడ్డీ చెల్లింపు ఉండదు. పెట్టుబడి పెట్టిన అసలుతో పాటు మెచ్యూరిటీ సమయంలో మాత్రమే చెల్లిస్తారు. ఎన్ఎస్‌సీలో కనీస పెట్టుబడి రూ. 1,000. ఇది 5 సంవత్సరాల తర్వాత రూ. 1459 అవుతుంది. ఇందులో పెట్టుబడి పెట్టడానికి గరిష్ఠ పరిమితి లేదు. కానీ సెక్షన్ 80సీ కింద పన్ను ప్రయోజనం ఆర్థిక సంవత్సరానికి రూ. 1.5 లక్షల వరకు మాత్రమే ఉంటుంది. హామీతో కూడిన మెరుగైన రాబడిని కోరుకునే స్వయం ఉపాధి పొందే వ్యక్తులు %చీూజ%లో పెట్టుబడిని పరిశీలించొచ్చు. ఎలాంటి ఉపాధి పొందేవారైనా బ్యాంక్ లేదా ఫిక్స్‌డ్ డిపాజిట్‌లో పెట్టుబడి పెట్టవచ్చు. ఇది మీ మూలధనాన్ని రక్షించే సురక్షితమైన పెట్టుబడి. ఒక నిర్దిష్ట కాలానికి బ్యాంకు హామీ ఉన్న వడ్డీ రేటును అందిస్తుంది. మీ పెట్టుబడి మొత్తం నిర్దిష్ట వడ్డీ రేటు వద్ద లాక్ అయి ఉంటుంది. మార్కెట్ హెచ్చుతగ్గుల ద్వారా ప్రభావితం కాదు. మీరు వ్యక్తిగత రుణాలు, క్రెడిట్ కార్డుల ద్వారా పొందే రుణాల కంటే తక్కువ వడ్డీ రేటుతో బ్యాంక్ హామీగా ఉంచి రుణం కూడా తీసుకోవచ్చు. పన్ను ఆదా చేసే %ఖీణ%లో మీ పెట్టుబడిపై ప్రతి ఆర్థిక సంవత్సరానికి రూ.1.5 లక్షల వరకు పన్ను మినహాయింపును కూడా పొందుతారు. అయితే, పన్ను ఆదా చేసే %ఖీణ%కి ఐదు సంవత్సరాల లాక్-ఇన్ వ్యవధిని కలిగి ఉంటాయి. కొన్ని ప్రభుత్వ బ్యాంకులు 3 ఏళ్ల కాలవ్యవధికి 6 నుంచి 7.40 శాతం వార్షిక వడ్డీ ఇస్తుండంగా, ప్రముఖ ప్రైవేట్ బ్యాంకులు 6.50% నుంచి 7.50 శాతం వరకు వార్షిక వడ్డీ అందిస్తున్నాయి. గడిచిన 6 నెలలు మినహాయిస్తే, గత కొన్ని సంవత్సరాల నుంచి ఎక్కువ మంది పెట్టుబడిదారులను ఆకర్షిస్తున్నవి మ్యూచువల్ ఫండ్లు అని చెప్పవచ్చు. గత కొన్నేళ్ల నుంచి అన్ని తరగతులకు చెందిన అన్ని వయసుల వారు మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులు పెడుతున్నారు. స్వయం ఉపాధి పొందేవారు ఈక్విటీ మ్యూచువల్ ఫండ్ల పెట్టుబడులను ఆశ్రయించొచ్చు. వీరు ఈ ఫండ్లలో సిప్ విధానం ద్వారానే కాకుండా ఏక మొత్తం విధానంలో కూడా పెట్టుబడి పెట్టడానికి అవకాశముంది. రిస్క్ తీసుకోవడానికి ఆసక్తి చూపేవారు దీర్ఘకాలానికి ఆర్థిక లక్ష్యాలను సాధించడానికి మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టవచ్చు. ఇది ఫండ్‌కు సంబంధించిన పెట్టుబడి లక్ష్యాల ప్రకారం ఈక్విటీ, డెట్, స్టాక్స్, బంగారం, రియల్ ఎస్టేట్‌లో మీ మదుపును పెట్టుబడి పెడుతుంది. మీకు వివిధ రకాల మ్యూచువల్ ఫండ్లు ఉన్నాయి. వీటిలో మీ పెట్టుబడి అవసరాలు, రిస్క్ ప్రొఫైల్‌కు సరిపోయేలా తగిన పెట్టుబడిని ఎంచుకోవచ్చు. ఉదాహరణకు, మీరు అధిక రాబడిని ఆశిస్తూ రిస్క్ చేయడానికి సిద్ధంగా ఉంటే స్మాల్, మిడ్-క్యాప్ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టవచ్చు. ఇంకా మీరు ఈక్విటీ, డెట్ సాధనాల మిశ్రమంలో పెట్టుబడి పెట్టే హైబ్రిడ్ ఫండ్‌లను కూడా ఎంచుకోవచ్చు. ఇది ప్రతికూల స్టాక్ మార్కెట్ కదలికలకు వ్యతిరేకంగా పనిచేసి, మీ పోర్ట్‌ఫోలియోకు సంబంధించిన మొత్తం రాబడిని పెంచుతుంది. సెక్షన్ 80%జ% పన్ను మినహాయింపుకు అర్హత సాధించడానికి మీరు పన్ను ఆదా చేసే మ్యూచువల్ ఫండ్ రకం పెట్టుబడి పెట్టడాన్ని పరిగణించవచ్చు.

గుడ్ల ధరలు

హైదరాబాద్	వరంగల్
₹ 4.15	₹ 4.17

బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్	
₹ 82,900 (22 క్యారెట్లు)	₹ 90,440 (24 క్యారెట్లు)

వెండి ధరలు (కేజీ)
హైదరాబాద్
₹ 1,14,000

ట్రాన్స్‌ట్రైల్ లైటింగ్‌కు భారీ ఆర్డర్లు

జనంసాక్షి: ట్రాన్స్‌రైల్ లైటింగ్ లిమిటెడ్(ట్రాన్స్‌ట్రైల్) బుధవారం విద్యుత్ సరఫరా, పంపిణీ, రైల్వే రంగాలలో రూ.1,647 కోట్ల విలువైన కొత్త ఆర్డర్‌లను పొందినట్లు ప్రకటించింది. ఈ కొత్త ఆర్డర్‌లలో విద్యుత్ ట్రాన్స్‌మిషన్ లైన్లు, సబ్‌స్టేషన్ల ఇంజనీరింగ్ పనులు, ప్రొక్యూర్‌మెంట్, నిర్మాణంతో కూడిన విదేశీ మార్కెట్లలోని ప్రధాన ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ ప్రాజెక్టు లకు లెటర్స్ ఆఫ్ అవార్డు లు ఉన్నాయని కంపెనీ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది. ఈ సంవత్సరం ఆర్డర్లు దాదాపు రూ. 9,200 కోట్లకు చేరుకోవడంతో, లాభాలతో కూడిన ప్రాజెక్ట్ పోర్ట్‌ఫోలియోను నిర్మించనున్నామని %వీణ ఉ జజూ% రణదీప్ నారంగ్ అన్నారు. ముంబైకి చెందిన ట్రాన్స్‌రైల్..సివిల్, రైల్వేలు, విద్యుత్ స్తంభాలు, లైటింగ్‌తో పాటు %ఉఉణ% విభాగంలో ప్రముఖ నిర్మాణ సంస్థ. ఇది 59 దేశాలలో తన ఉనికిని కలిగి ఉంది. కంపెనీ తన విస్తృత మానవ వనరుల సామర్థ్యాల ద్వారా (స్వీయ-తయారీ ఉత్పత్తులతో సహా) విద్యుత్ సరఫరా, పంపిణీకి సంబంధించి 200 కంటే ఎక్కువ ప్రాజెక్టులను పూర్తి చేసింది.

మృతుల శరీరాల్లో విషపదార్థాలు!

జమ్మూ మిస్టరీ మరణాల కేసులో సంచలన విషయాలు వెలుగులోకి..

జనంసాక్షి: జమ్మూకశ్మీర్‌లోని బధాల్ గ్రామంలో ఇటీవల నెలన్నర వ్యవధిలోనే మూడు కుటుంబాల్లో 17 మంది అనుమానాస్పద రీతిలో మృతి చెందడం సంచలనం రేపిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించిన కేసు హోంశాఖ ఆధ్వర్యంలో దర్యాప్తు కొనసాగుతోంది. తాజాగా దీనిపై అసెంబ్లీలో స్పందించిన ప్రభుత్వం మృతుల శరీరాల్లో విష పదార్థాల అవశేషాలు ఉన్నట్లు పరిశోధనల్లో గుర్తించినట్లు తెలిపింది. "బ్యాక్టీరియా లేదా వైరల్ మూలంగా ఆ మరణాలు సంభవించలేదని క్లినికల్ రిపోర్టులు, ల్యాబొరేటరీ పరిశోధనలు, పర్యావరణ విభాగాల చేసిన విశ్లేషణలు పేర్కొన్నాయి. చనిపోయిన వారు తిన్న ఆహార నమూనాల్లో అల్యూమినియం, క్యాడ్మియంతోపాటు కొన్ని రకాల రసాయన మూలకాల అవశేషాలు ఉన్నట్లు గుర్తించాయి. సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ చేసిన విశ్లేషణలో క్లోర్‌ఫెనాపైర్ అనే పురుగుమందు అవశేషం ఉన్నట్లు తేలింది. అయితే, ఈ విష పదార్థాల మూలాలు ఎక్కడివనే దానిపై దర్యాప్తు కొనసాగుతోంది" అని జమ్మూ కశ్మీర్ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సకీనా ఇటూ వెల్లడించారు. డిసెంబర్ 7, జనవరి 19 మధ్య రాజౌరీ జిల్లాలోని బధాల్ గ్రామంలో 17 మంది అనుమానాస్పద రీతిలో చనిపోయారు ఇందులో 13 మంది చిన్నారులే. మరో యాభై మంది అస్వస్థతకు గురై ఆసుపత్రి పాల య్యారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర భయాందోళనకు కారణమైంది. బాధితుల నుంచి నమూనాలను సేకరించి దేశవ్యాప్తంగా ఉన్న అత్యున్నత ల్యాబ్‌లకు పంపించింది. ఎన్ఐవీ (పుణె), ఎన్‌సీడీసీ (దిల్లీ), ఎన్ఐటీఆర్ (లఖ్‌నవూ), డీఆర్‌డీఈ (గ్వాలియర్)తోపాటు చండీగఢ్, జమ్మూలలో ఉన్న ల్యాబ్‌లలోనూ పరిశోధనలు చేశారు. ఇదే అంశాన్ని లేవనెత్తుతూ.. అమాయక ప్రజలపై విష ప్రయోగం ఎవరు చేస్తారని ఎన్‌సీ సభ్యుడు జావెద్ ఇక్బాల్ చౌద్రీ అసెంబ్లీలో ప్రశ్నించారు. ఈ మరణాలకు కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదని మంత్రి సకీనా ఇటూ బదులిచ్చారు. దీంతో ఈ మిస్టరీ ఘటనపై సీబీఐతో దర్యాప్తు చేయించాలని నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ, కమ్యూనిస్టు పార్టీలు డిమాండ్ చేశాయి. ప్రస్తుతం కేసు దర్యాప్తు దశలో ఉందని, అది పూర్తైన తర్వాత వారి డిమాండును పరిశీలిస్తామని ఆరోగ్య మంత్రి తెలిపారు.

పాడిపరిశ్రమకు పెద్దపీట

పెంచడంతో పాటు- దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల నిధులు కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. అలాగే.. అస్సాంలోని నమ్రూప్‌లో రూ. 10,601 కోట్ల పెట్టుబడితో కొత్త బ్రౌన్‌ఫీల్డ్ అమ్మోనియా-యూరియా కాంప్లెక్స్ ఏర్పాటుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని పేర్కొన్నారు. బ్రహ్మపుత్ర వ్యాలీ ఫెర్టిలైజర్ కార్పొరేషన్ లిమిటెడ్ నేతృత్వంలోని ఈ ప్రాజెక్ట్ ఏటా 12.7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ఉత్పత్తి చేయడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఎరువుల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి ఈశాన్య ప్రాంతంలోని రైతులకు సకాలంలో ఎరువులు అందేందుకు ఇది ఉపయోగపడుతోందన్నారు. పగోట్‌ను మహారాష్ట్రలోని చౌక్‌తో అనుసంధానించడానికి రూ.4,500 కోట్ల పెట్టుబడితో 6 లేన్ల యాక్సెస్-కంట్రోల్డ్ గ్రీన్ ఫీల్డ్ హైస్పీడ్ నేషనల్ హైవే నిర్మాణానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసిందని పేర్కొన్నారు. యూపీఐ లావాదేవీలు రూ. 210 లక్షల కోట్లకు చేరుకున్నాయని కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. రూ. 2 వేలు కంటే తక్కువ విలువ కలిగిన లావాదేవీలకు ఎలాంటి ఛార్జీ లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే ప్రస్తుత యూపీఐ విధానంలో కస్టమర్ బ్యాంక్, ఫిన్‌టెక్ సంస్థ, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్, యాప్ సంస్థ ద్వారా 4 అంచెల్లో లావాదేవీలు జరుగుతున్నాయని వివరించారు. తద్వారా లావాదేవీల్లో చార్జీలను భరించాల్సి వస్తోందని పేర్కొన్నారు. రూ.1,500 కోట్లు ఇన్సెంటివ్ రూపంలో చిన్న లావాదేవీలకు చార్జి లేకుండా చేస్తున్నామన్నారు. మరోవైపు మహారాష్ట్రలో రూ.4,500. 62 కోట్లతో 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మించాలని ఈ కేబినెట్ భేటీలో నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ రహదారి సరకు రవాణాలో ఎంతో ప్రయోజనకార ప్రాజెక్టుగా మారనుందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

జాతీయం అంతర్జాతీయం

ఆ ఎమ్మెల్యే ఆస్తులు రూ.3400 కోట్లు

దేశంలో అత్యంత సంపన్న శాసనసభ్యుడు పరాగ్ షా

జనంసాక్షి: దేశంలోనే అత్యంత ధనిక ఎమ్మెల్యేగా మహారాష్ట్రకు చెందిన భాజపా నేత పరాగ్ షా నిలిచారు. ముంబయిలోని ఘాట్కోపర్ తూర్పు నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయన ఆస్తుల విలువ రూ.3400 కోట్లుగా అంచనా. ఎమ్మెల్యేల ఆర్థిక, నేర, రాజకీయ నేపథ్యానికి సంబంధించి అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ చేసిన విశ్లేషణలో ఈ విషయం వెల్లడైంది. సంపన్న ఎమ్మెల్యేల జాబితాలో కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ రెండో స్థానంలో ఉన్నారు. ఆయన ఆస్తుల విలువ రూ.1413 కోట్లుగా ఏడీఆర్ పేర్కొంది. ఇక అత్యంత పేద ఎమ్మెల్యేగా పశ్చిమ బెంగాల్‌కు చెందిన భాజపా ఎమ్మెల్యే నిర్మల్ కుమార్ ధారా ఆస్తుల విలువ కేవలం రూ.1700 కావడం విశేషం. ఎమ్మెల్యే అభ్యర్థులుగా ఎన్నికల సమయంలో దాఖలు చేసిన అఫిడవిట్లను ఏడీఆర్ పరిశీలించింది. 28 రాష్ట్రాలు, మూడు కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 4092 ఎమ్మెల్యేల ఆర్థిక పరిస్థితి, వారిపై ఉన్న కేసులను విశ్లేషించింది. దస్త్రాలు సరిగ్గా స్కాన్ చేయకపోవడంతో 24 మంది ఎమ్మెల్యేల అఫిడవిట్లను పరిశీలించలేకపోయినట్లు ఏడీఆర్ తెలిపింది.

నిందితుడి విమాన టికెట్ల కొనుగోలుకు రన్యారావు ఆర్థికసాయం

జనంసాక్షి: దుబాయ్ నుంచి అక్రమంగా బంగారం తరలిస్తూ అరెస్టయిన కన్నడ నటి రన్యారావు కేసులో కీలక విషయాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో మరో నిందితుడు తరుణ్‌రాజ్‌కు ఆమె ఆర్థికసహాయం చేసినట్లు డీఆర్ఐ అధికారుల విచారణలో తేలింది. అతడి బెయిల్ పిటిషన్ విచారణ సందర్భంగా న్యాయస్థానంలో అధికారులు వెల్లడించారు. రన్యారావు పంపించిన డబ్బుతోనే నిందితుడు దుబాయ్ నుంచి హైదరాబాద్ వెళ్లాడని కోర్టుకు తెలిపారు. అంతేకాకుండా, బ్యాంకాక్, జెనీవాకు బంగారాన్ని అక్రమంగా రవాణా చేసేవారని పేర్కొంది. తరుణ్‌రాజ్ దుబాయ్ వెళ్లినరోజే తిరిగి వచ్చేవాడని ఆరోపించింది. కాగా.. దుబాయ్ నుంచి అక్రమ బంగారాన్ని తీసుకొస్తూ బెంగళూరు ఎయిర్‌పోర్ట్‌లో కన్నడ నటి రన్యారావు అధికారుల చేతికి చిక్కిన సంగతి తెలిసిందే. ఆమెను మార్చి 3న అధికారులు అరెస్టు చేశారు. ఈ కేసులో మరో నిందితుడిగా ఉన్న హోటల్ వ్యాపారి తరుణ్‌రాజ్, రన్యారావు స్నేహితులని అధికారులు పేర్కొన్నారు. వీరిద్దరూ 2023లో దుబాయ్‌లో విరా డైమండ్స్ ట్రేడింగ్ ఎల్ఎల్‌సీ (%ూాజ%) అనే ట్రేడింగ్ కంపెనీని స్థాపించారని.. నాటినుంచి వ్యాపార భాగస్వాములుగా కొనసాగుతూ దీనిని నిర్వహిస్తున్నారని విచారణలో తేలింది. తన కుటుంబానికి ఉన్న పలుకుబడిని ఉపయోగించి ఆమె తన వ్యాపారాన్ని అంతర్జాతీయంగా విస్తరించినట్లు తెలిపారు. వీరికి బ్యాంకాక్, జెనీవాలోని ప్రముఖ బంగారు వ్యాపారవేత్తలతో సత్సంబంధాలు ఉన్నట్లు గుర్తించామన్నారు. వారినుంచి బంగారు కడ్డీలను కొనుగోలు చేసి.. దుబాయ్ ఖాతాల ద్వారా విదేశీ కరెన్సీలో డబ్బు చెల్లించేవారని తెలిపారు.

నాగ్‌పుర్ అల్లర్లలో మహిళా పోలీసుతో అసభ్యకర ప్రవర్తన!

జనంసాక్షి: మహారాష్ట్రలో నాగ్‌పుర్‌లో ఘర్షణల్లో ఒక అల్లరిమూక డ్యూటీలో ఉన్న మహిళా పోలీసు అధికారితో అసభ్యకరంగా ప్రవర్తించింది. దీనిపై గణేశ్‌పేట్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. కొందరు ఉద్రిక్తతలను మరింత రెచ్చగొట్టేలా నినాదాలు చేసినట్లు ఎఫ్ఐఆర్‌లోని వివరాలను బట్టి తెలుస్తోంది. దాంతో 51 మందిపై కేసు నమోదైంది. ఇటీవల చెలరేగిన హింసకు కొన్ని అసత్య ప్రచారాలు కారణమని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించిన సంగతి తెలిసిందే. దానిని కట్టడి చేసేందుకు మోహరించిన ర్యాపిడ్ కంట్రోల్ పోలీస్ దళంలో ఆ పోలీసు అధికారిణి విధులు నిర్వర్తిస్తున్నారు. తనకు ఎదురైన పరిస్థితి గురించి ఆమె వెంటనే సీనియర్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దాంతో అల్లరిమూకపై కేసు నమోదైంది. అదే ప్రాంతంలో విధులు నిర్వర్తిస్తోన్న మరో అధికారిణి కూడా ఇదే పరిస్థితి ఎదుర్కొన్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. డ్యూటీలో ఉన్న సిబ్బందిని బెదిరించేలా సంజ్ఞలు చేశారని తెలిపారు. నాగ్‌పుర్ అల్లర్ల సూత్రధారిగా అనుమానిస్తోన్న ఓ వ్యక్తి ఫొటోను తాజాగా పోలీసులు విడుదల చేశారు. అతడి పేరు ఫాహిమ్ ఖాన్. 2024 లోక్‌సభ ఎన్నికల్లో నాగ్‌పుర్ నియోజకవర్గం నుంచి పోటీ చేశాడు.

శక్తిమంతమైన దేశంగా మారే క్రమంలో వాణిజ్య సంబంధాలది కీలకపాత్ర

నచ్చినా.. నచ్చకపోయినా.. టారిఫ్‌లు నిజమే : జైశంకర్

దిల్లీ,జనంసాక్షి: ఇతర దేశాలపై టారిఫ్‌లు, ఆంక్షల విధింపుపై కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎవరికి నచ్చినా, నచ్చకపోయినా ఆ నిర్ణయాలు నిజమేనన్నారు. శక్తిమంతమైన దేశంగా మారే క్రమంలో వాణిజ్య సంబంధాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని అభిప్రాయపడ్డారు. దిల్లీలో జరుగుతోన్న రైసీనా డైలాగ్ 2025లో మాట్లాడుతూ కేంద్రమంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పలు దేశాలపై సుంకాల తో విరుచుకుపడుతున్న సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలోనే వాణిజ్య పరిమితులు, టారిఫ్‌లు, ఆంక్షలు వంటి వాటికి భారత విదేశాంగ విధానంలో చోటుందా? అని జైశంకర్‌కు ప్రశ్న ఎదురైంది. దీనికి ఆయన బదులిస్తూ.. "మీరు నమ్మినా, నమ్మకపోయినా.. సుంకాలు, ఆంక్షలు అనేవి వాస్తవ అంశాలు. దేశాలు వాటిని అమలు చేస్తున్నాయి. నిజానికి గత దశాబ్దాన్ని మీరు గమనించినట్లయితే.. సామర్థ్యమేదైనా గొప్ప ఆయుధీకరణను చూశాం. ఆర్థిక ప్రవాహం, ఇంధన సరఫరా, సాంకేతికత బదిలీ పెరగడం చూశాం. ఇదే ప్రపంచంలో జరుగుతున్న వాస్తవం. ఓ దేశం సమగ్ర జాతీయశక్తిగా ఎదిగే పోరాటానికి వ్యాపార, వాణిజ్య సంబంధాలు ముఖ్యమైన సహకారాన్ని అందిస్తాయి. అందుకే ఆ వ్యాపారం కోసం దేశాలు పోటీపడుతున్నాయి." అని వెల్లడించారు. ఈసందర్భంగా అంతర్జాతీయ సంబంధాల

ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ గని మేనేజర్లకు మెమోరండం

భూపాలపల్లి, మార్చి 19 (జనం సాక్షి)

సింగరేణిలో ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భూపాలపల్లి ఏరియాలో అన్ని గనుల డిపార్ట్మెంట్లపై మేనేజర్లకు మెమోరండం లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణిలో అధికారులను చీఫ్ మెడికల్ ఆఫీసర్ ను అట్లాగే చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ ప్రైవేట్ పరం చేయడాన్ని ఈ యాజమాన్య, ప్రభుత్వం నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అన్ని గనుల ఫిట్ సెక్రటరీలు, వర్క్ షాప్, ఏరియా స్టోర్ ,ఆలయ కమిటీ, సేఫ్టీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అడవిలో ఆర్టీసి కార్మికుల వనభోజనం

ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి)

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ లో పనిచేసి ఇటీవల రిటైర్మెంట్ ఐన విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బుదవారం మావల మండలంలోని హరిత వనంలో వన బోజన కార్య క్రమాన్ని నిర్వహించారు. సుమారు 60మంది కార్మికులు ఈ వన బోజనంలో పాల్గొన్నారు. విది నిర్వహణలో వారు చేసిన డ్యూటీ, ఆనాటి జ్ఞాపకాలను ఒకరికి ఒకరు నెమరేసుకున్నారు. ప్రభుత్వం నుంచి కార్మికులకు పరిష్కారం కావాల్సిన సమస్యలపై చర్చించుకున్నారు. మిగిలిపోయిన శేష జీవితాన్ని ఇక నుంచి ప్రకృతిలో గడపాలని నిర్ణయించుకున్నారు. ప్రతీ ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్మెంట్ అనంతరం అప్పుడప్పుడు ఇలాంటి వన బోజన కార్యక్రమాలు పెట్టీ వారి సమస్యల పరిష్కారం కోసం చర్చించు కోవాలన్నారు. అంతే కాకుండా అడవుల్లో వన బోజనాలు చేపట్టడం వల్ల ఎంతో మానసికొల్లాసం కలుగుతుందని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సంగం రాష్ట్ర కార్యదర్శి కను కుంట్ల రాం చందర్, రీజినల్ అధ్యక్షుడు హన్మంత్ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ దేవదాస్ చారి,ట్రెసరర్లు పోచయ్య, ఏ స్ రావు ఇంకా కార్మికులు నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీటి సరఫరాలో ఆటంకాలు ఏర్పడవద్దు

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 19 (జనంసాక్షి)

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామాల్లో మిషన్ భగీరథ నీరు సరఫరాలో ఆటంకాలు ఉండకుండా చూసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఆదేశించారు. బుధవారం అగ్రహారం సమీపంలోని మిషన్ భగీరథ ఫిల్టర్ బెడ్, వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్, నీటి శుద్ధి, సరఫరా, ల్యాబ్ ను అయన పరిశీలించారు. నీటిని శుద్ధి చేసే ప్రక్రియను క్షుణ్ణంగా కలెక్టర్ కు మిషన్ భగీరథ ఇంజనీర్లు వివరించారు. పంపింగ్ సామర్థ్యం, స్టోరేజి వంటి వివరాలను జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలంలో ప్రతి ఇంటికి నల్ల నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. రోజు నీటి శుద్ధి కేంద్రాల నుండి నీరు సరఫరా జరిగేలా మిషన్ భగీరథ ఇంజనీర్లు చర్యలు తీసుకోవాలన్నారు. రోజూ రెండు సార్లు జిల్లాలోని ఓహెచ్ఏస్ఆర్ లను మిషన్ భగీరథ గ్రిడ్ ఇంజనీర్ నింపాలన్నారు. నీటి నాణ్యతను ప్రతి రోజూ నాలుగు సార్లు పరిశీలించాలని సూచించారు. జిల్లాలో ఏఏ గ్రామాలకు త్రాగునీరు వెళ్లడం లేదో పూర్తిగా తెలుసుకోవాలన్నారు. త్రాగునీరు వెళ్లని గ్రామాలకు మిషన్ భగీరథ నీరు వెళ్లేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.తనిఖీలో మిషన్ భగీరథ ఇంట్రా,గ్రిడ్ కార్య నిర్వాహక ఇంజనీరులు జానకి,శేఖర్ రెడ్డి, వేములవాడ మున్సిపల్ కమిషనర్ అన్వేష్ పాల్గొన్నారు.

హాస్టల్ వార్డెన్ ఉద్యోగానికి ఎంపికైన కమాన్ పూర్ యువతి

మంథని, (జనంసాక్షి)

పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన బోధన ప్రత్యూష యాదవ్ వసతి గృహ సంక్షేమాధికారి పోస్టుకు ఎంపికైనది. బోధన గట్టయ్య విజయలక్ష్మి లకు ముగ్గురు కుమార్తెలు. గట్టయ్య 2004లో మృతి చెందగా, విజయలక్ష్మి ఉపాధి హామీ కూలీ పనులు చేస్తూ ముగ్గురు ఆడపిల్లలను పోషించుచూ చదివించినది. చిన్న కుమార్తె బోధన ప్రత్యూష ఉస్మానియా యూనివర్సిటీలో 2022లో ఎమ్. ఏ (సోషియాలజీ) లో అత్యంత ప్రతిభ కనబరిచి గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకున్నారు. ఆడపిల్లలకు చదువేందుకని ఇరుగు పొరుగు వారు వారించిన, కుటుంబ పరిస్థితులు అంతంతమాత్రమే ఉన్న మొక్కవోని దీక్ష తో సంక్షేమ అధికారి పరీక్ష లో కాళేశ్వరం జోన్ -1లో 74 వ ర్యాంకు సాధించారు. భవిష్యత్ లో ఎలాగైనా కష్టపడి టీజీపిఎస్ సి గ్రూప్ -1సాధించి పేద ప్రజల సంక్షేమాని కి పాటు పడ్తానని తెలియజేశారు.

పదో తరగతి పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 యాక్ట్ అమలు.

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్..

వరంగల్ ప్రతినిధి, మార్చి 19 (జనం సాక్షి)

వరంగల్ పోలీస్ కమిషనరెట్ పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద మార్చి 21 నుండి ఏప్రియల్ 4 వరకు సెక్షన్ 163 యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. బుధవారం పత్రికా ప్రకటనలు వివరాలు వెల్లడించారు. పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు ఐదు వందల మీటర్ల దూరం వరకు ఇద్దరికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఉరేగింపులు, దర్నలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, ముసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు సీపీ గారు తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు. తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని సీపీ తెలిపారు.

ఓపెన్ కాస్ట్ కాంట్రాక్ట్ కార్మికుల అక్రమ తొలగింపు పై పోరాటం

భూపాలపల్లి, మార్చి 19 (జనం సాక్షి)

భూపాలపల్లి ఏరియా సింగరేణి ఓపెన్ కాస్ట్ కాంట్రాక్ట్ కార్మికులను అక్రమ తొలగింపు కార్మికుల సమస్యలపై చందుపట్ల కీర్తి రెడ్డి బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రశ్నించినందుకు గానూ కుట్రపూరితంగా అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం అక్రమ కేసులు బిజెపి నాయకులపై పెట్టడం జరిగింది . అందులో భాగంగా బుధవారం నాడు న్యాయస్థానానికి బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి , వెన్నంపల్లి పాపయ్య, కన్నం యోగేశ్వర్, దొంగల రాజేందర్, ఇచ్చేంతల విష్ణు, తుమ్మేటి రాంరెడ్డి, జాడిగట్టయ్య హాజరయ్యారు.

జీహెచ్ఎంసీకి రూ.3101.21 కోట్లు

నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి హర్షం

హైదరాబాద్ సిటీ, మార్చి19(జనంసాక్షి):

రాష్ట్ర బడ్జెట్ లో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కు రూ.3101.21 కోట్లు కేటాయించడంపై నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి జిహెచ్ఎంసి ఆర్థిక ఇబ్బందులు గట్టెక్కించేందుకు కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి వర్యులకు కృతజ్ఞతలు తెలిపారు.గతంలో జిహెచ్ఎంసి ఉద్యోగుల జీతభత్యాలు చెల్లించడం కష్టంగా ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బడ్జెట్ లో రూ.10 వేల కోట్లు కేటాయించడం జరిగిందని, ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వ హామీ అమలు చేసినట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ద్వారా జిహెచ్ఎంసి కి రావాల్సిన రూ.3030 కోట్లు విడుదల చేసినట్లు మేయర్ వెల్లడించారు. ఇట్టి నిధులతో ఉద్యోగుల వేతనాలు మొదటి తేదీన జీతాలు చెల్లింపుతో పాటుగా మౌలిక సదుపాయాలు కల్పించడం, ప్రతి జోన్ కు రూ.25 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు మేయర్ వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం జిహెచ్ఎంసికి ఈ ఆర్థిక సంవత్సరంలో కేటాయింపు చేసిన నిధులతో పాటుగా నగర వ్యాప్తంగా ట్రాఫిక్ సమస్యను అధిగమించడానికి హెచ్ సిటీ ద్వారా రూ.7032 కోట్ల అంచనా వ్యయంతో సుమారు 40 పనులు రోడ్డు వెడల్పు, ఆర్ ఓ బి లు, అండర్ పాసులు, ఫ్లైఓవర్ పనులు చేపట్టి హైదరాబాద్ ను గ్లోబల్ సిటీగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తున్నట్లు మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. నగర సుందరీకరణ కు రూ.150 కోట్లు, వాటర్ హెూల్డింగ్ స్ట్రక్చర్ నిర్మాణాలకు రూ.100 కోట్లు, నాలాల అభివృద్ధికి రూ.585 కోట్ల నిధులు మంజూరు చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుంతుందని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పేర్కొన్నారు.

ఇంటి వద్దకే

భద్రాద్రి శ్రీ సీతారామ కళ్యాణ తలంబ్రాలు

ములుగు ప్రతినిధి, మార్చి 19(జనంసాక్షి) :

తెలంగాణ ఆర్టీసీ వరంగల్ టూ డిపో లాజిస్టిక్ ద్వారా భక్తుల ఇంటి వద్దకే సీతారాముల కళ్యాణ తలంబ్రాలు బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించినట్టు బుధవారం వరంగల్ -2 డిపో మేనేజర్ వి.జ్యోత్స్న తెలిపారు. భక్తులు తలంబ్రాల బుకింగ్ కోసం ములుగు బస్టాండ్ కార్గో లాజిస్టిక్స్ ఆఫీస్ లో, బస్టాండ్ కంట్రోలర్ బి మోహన్ 9059662555 వద్ద నెంబరు బుక్ చేసుకుని 151 రూపాయలు చెల్లించి బుకింగ్ రసీదు తీసుకోగలరని తెలిపారు.శ్రీ సీతారాముల కళ్యాణం అనంతరం ఇంటి వద్దకు కార్గో ఏజెంట్ ద్వారా తలంబ్రాలు పంపిణీ చేస్తామని తెలిపారు. భద్రాచలంలోని శ్రీ సీతారాముల కల్యాణానికి వెళ్లలేని భక్తులు ఇట్టి సదా అవకాశాన్ని వినియోగించుకొని శ్రీరాముని ఆశీస్సులు పొందగలరని తెలిపారు.

నిషేధిత గుట్కాలు అమ్ముతున్న వ్యక్తుల అరెస్ట్..

పాలకుర్తి, మార్చి 19 (జనంసాక్షి)

జనగామ జిల్లా, పాలకుర్తి మండల కేంద్రంలోని గుల్ల రమేష్ కిరాణా షాప్ లో ప్రభుత్వ నిషేధిత గుట్కాలు, ఆర్ఆర్ టూబాకో, అంబర్, జీకే అంబర్ వీఐ టుబాకో, విమల్ గుట్కాను సరఫరా చేస్తుండగా, బుధవారం పాలకుర్తి ఎస్సై దూలం పవన్ కుమార్ గౌడ్, తన యొక్క సిబ్బందితో పట్టుకోవడం జరిగింది. ప్రభుత్వ నిషేధిత వస్తువులను సరఫరా చేస్తున్న జనగాం జిల్లా చిల్పూరు మండలం దేశాయి తండకు చెందిన భూక్య సుమన్ హైదరాబాదుకు చెందిన గుర్తుతెలియని వ్యక్తుల నుండి తక్కువ ధరకు ప్రభుత్వ నిషేధిత వస్తువులను కొనుగోలు చేసి పాలకుర్తి మండల కేంద్రంలోని కిరాణా షాపులలో ఎక్కువ ధరకు అమ్ముతుండగా, పాలకుర్తి ఎస్సై పవన్ కుమార్ తన యొక్క సిబ్బందితో పట్టుకోవడం జరిగింది. సుమారు నిషేధిత వస్తువుల విలువ 21వేల రూపాయలు ఉంటుందని ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.ప్రభుత్వ నిషేధిత వస్తువులను కొనుగోలు చేసి అమ్ముతున్న పై ఇరువురు వ్యక్తులపై చట్టారీత్యా చర్య తీసుకుని కేసులు నమోదు చేస్తామని ఎస్సై తెలిపారు.

మైనార్టీ డిక్లరేషన్‌కు గోరి కట్టిన కాంగ్రెస్

హైదరాబాద్ (జనంసాక్షి)

రాష్ట్ర బడ్జెట్ లో మైనార్టీలకు మొండి చెయ్యి

క్రిస్టియన్ జనాభా కులగణనలో ఎందుకు చెప్పలేదు

తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్

: కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన మైనార్టీ డిక్లరేషన్ కు గోరి కట్టిందని తెలంగాణ ఫుడ్స్ మాజీ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ మండిపడ్డారు. 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పి ఇప్పుడు వాటిని బొంద పెట్టారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ సర్కార్ అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ కేవలం అంకెల గారడీల మాత్రమే ఉందన్నారు. మైనార్టీలను ఎన్నికల ఓట్ల కోసం వాడుకుని ఓడ ఎక్కే దాకా ఓడ మల్లన్న ఓడ దిగినాక బోడ మల్లన్న అన్నట్లు వ్యవహరిస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటా నుంచి మైనార్టీల మీద సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని విమర్శించారు. 15 నెలలుగా అధికారంలో ఉన్న ఇప్పటీ వరకు మంత్రివర్గంలో మైనార్టీలకు ప్రాతినిధ్యం లేదన్నారు. మొన్నటి మొన్న ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ విషయంలోను మొండి చెయ్యి చూపిందన్నారు. ఇప్పుడు బడ్జెట్ లో సైతం మైనార్టీలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. మాటలు కోటలు దాటుతాయ్ కాళ్లు గడపలు దాటవన్నట్లు ఎన్నికల వేళ మైనార్టీలకు ఇచ్చిన హామీలకు అనుగుణంగా కాంగ్రెస్ బడ్జెట్ లలో కేటాయింపులు జరపలేదని విమర్శించారు. మైనార్టీ డిక్లరేషన్ లో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ మాదిరిగా మైనార్టీలకు రూ. 4 వేల కోట్లతో సబ్ ప్లాన్ చేస్తామని హామీ ఇచ్చి నేడు ఆ విషయాన్ని మర్చిపోయిందన్నారు. కుల గణనను చేపట్టి.. ఉద్యోగాలు, విద్య, ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో క్రిస్టియన్ మైనార్టీలకు న్యాయమైన రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పిన సర్కార్.. కుల గణనలో క్రిస్టియన్ శాతం ఎంతో చెప్పలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 2024-25 సంవత్సరానికి రూ. 3,003 కోట్లు మాత్రమే కేటాయించిందని తెలిపారు. అందులోను ఇప్పటి వరకు కేవలం రూ. 750 కోట్లు మాత్రమే ఖర్చు చేసిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 500 రోజులు అవుతున్న అమలు చేయడంలో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు.

పది పరీక్షలు పక్కడ్బందీగా నిర్వహించాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి, మార్చి 19 (జనంసాక్షి)

ఈ నెల 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పదవ తరగతి వార్షిక పరీక్షలను అధికారులు సమన్వయంతో పక్కడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం కలెక్టరేట్లో సంబంధిత శాఖల అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 పరీక్షలు నిర్వహిస్తారని, జిల్లాలో 49 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, 49 పంది ముఖ్య పర్యవేక్షకులు 49 మంది శాఖ అధికారులు, మూడు ఫ్లయింగ్ స్క్వాడ్లు , నలుగురు కస్టోడియన్లు 461 మంది ఇన్విజిలేటర్లను నియమించామని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు, 144 సెక్షన్ అమలు చేయాలని, పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచాలన్నారు. వేసవి దృష్ట్యా పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు తాగునీరు, నిరంతర విద్యుత్ కల్పించడంతోపాటు ఏఎన్ఎం, ఫస్ట్ ఎయిడ్, ఓఆర్ఎస్ తో అందుబాటులో ఉండాలని, ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. జిల్లాలో ఏర్పాటు చేసిన రూట్లలో ప్రశ్న, జవాబు పత్రాలు తరలింపు సమయంలో పోలీస్ అధికారులు తప్పనిసరిగా ఉండాలన్నారు. మాస్ కాపీయింగ్ జరగకుండా చూడాలని అన్నారు. విద్యార్థులు ఎలాంటి భయభ్రాంతులకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా చర్యలు తీసుకోవాలని కలె క్టర్ అధికారులను సూచించారు. ఈ సమా వేశంలో జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, డీఈఓ జ్ఞానేశ్వర్, జిల్లా పరీక్షల సహాయ కమిష్ నర్ కే అరుణ, డీఎంహెచ్ఓ డాక్టర్, ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గంగారం పెద్ద చెరువును దిగమింగుతుంటే హైడ్రా ఏం చేస్తుంది...?

ప్రశ్నించిన పిఎసి చైర్మన్ అరికపూడి

శేరిలింగంపల్లి, మార్చి 19 (జనంసాక్షి) :

ఎంతో గొప్ప లక్ష్యంతో రూపుదిద్దుకుందని, ఇక రాష్ట్రంలో ఎవరైనా కబ్జా చేయాలంటే వణికి తీరాల్సిందేనని ప్రగల్భాలు పలికిన హైడ్రా అధికారులు శేరిలింగంపల్లి నడిబొడ్డున 5 ఎకరాల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా అవుతుంటే ఏం చేస్తున్నారని రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపొడి గాంధీ ప్రశ్నించారు. ఈమేరకు మియాపూర్ డివిజన్ పరిధిలోని చెరువుల సుందరీకరణను పురస్కరించుకొని బుధవారం ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం గంగారం పెద్ద చెరువును కొందరు కబ్జా చేస్తున్నారని, వందల కోట్ల రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమి పట్టపగలే అన్యాక్రాంతమవుతున్న విషయం అధికారులకు తెలిసినప్పటికీ తెలియనట్టు వ్యవహరిస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. చెరువుల సుందరీకరణ ఓవైపు ఎంతో ప్రతిష్టాత్మకంగా కొనసాగుతుండగా ఇదే అదనుగా భావిస్తున్న కొంతమంది భూకబ్జాదారులు చెరువు శిఖం భూములలో మట్టిని పోసి యదేచ్ఛగా అబ్జర్వ్ చేయడానికి యత్నిస్తుండడం దుర్మార్గం అన్నారు. శేరిలింగంపల్లి నడిబొడ్డున ఉన్న గంగారం పెద్ద చెరువులో దాదాపు 5 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఇష్టానుసారంగా మట్టిని నింపుతున్నారని, ఎవరి అండదండలతో ఈ పనులు కొనసాగుతున్నాయో అధికారులు ప్రశ్నించలేరా అని ఆయన దుయ్యబట్టారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే సహించబోమని ఎంతో హంగు ఆర్భాటం ప్రదర్శించిన హైడ్రా అధికారులు ప్రస్తుతం ఏం చేస్తున్నారని, ఓవైపు జిహెచ్ఎంసి, రెవెన్యూ అధికారులు మరోవైపు నీటిపారుదల శాఖ అధికారులు సైతం నిద్రపోతున్నారా అని పిఎసి చైర్మన్ అరికెపూడి గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. గంగారం పెద్ద చెరువు పట్టపగలే బహిరంగంగా కబ్జాకు గురైతుంటే హైడ్రా అధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని, కబ్జాను నిరోధించకుంటే తాను రంగంలోకి దిగాల్సి వస్తుందని గాంధీ హెచ్చరికలు జారీ చేశారు.

సీఎస్కేపై మండిపడ్డ రోహిత్ శర్మ!

ఐపీఎల్ 2025 మార్చి 22 నుంచి అట్టహాసంగా ప్రారంభం కానుంది. ఓపెనింగ్ మ్యాచ్ కేకేఆర్ వర్సెస్ ఆర్సీబీ మధ్య జరగనుంది. ఆ తర్వాత మార్చిన 23న హైదరాబాద్ వేదికగా సన్‌రైజర్స్-రాజస్థాన్ చెన్నైలో సీఎస్కే-ముంబయి మ్యాచ్ జరగనుంది. అయితే వీటిలో మిగతా మ్యాచులతో పోలిస్తే ముంబయి వర్సెస్ సీఎస్కే మ్యాచ్‌కు ఉన్న క్రేజ్.. భారీ స్థాయిలో ఉంటుందన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే టికెట్లు కూడా ఆన్‌లైన్‌లో హాట్ కేకుల్లో అమ్ముడుపోయాయి. ఈ సందర్భంలో రోహిత్ శర్మ.. సీఎస్కేపై కోపంతో గాజు గ్లాసును పగులగొట్టిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మ్యాచులు ప్రారంభానికి ముందు బ్రాడ్‌కాస్టర్స్.. క్రికెట్ ఫ్యాన్స్‌లో మరింత జోష్ పెంచేందుకు సరికొత్త ప్రోమోలు కూడా విడుదల చేస్తున్నారు. అలా తాజాగా సీఎస్కే - ముంబయి ఇండియన్స్ మ్యాచ్ కు సంబంధించి ఓ సూపర్ ప్రోమో విడుదలై క్రికెట్ అభిమానులను తెగ ఆకట్టుకుంటోంది. ఈ ఫన్నీ ప్రోమోలో రోహిత్ శర్మ - హార్దిక్ పాండ్య కనిపించి ఫన్ క్రియేట్ చేశారు. మన మొదటి మ్యాచ్ ఎప్పుడు అని రోహిత్ అడగగా.. హార్దిక్ వెయిటర్ ను పిలిచి, అనంతరం సందే, సీఎస్కేతో ఉందని చెబుతాడు. దానికి వెంటనే రోహిత్ కోపంతో తన చేతిలో ఉన్న జ్యూస్ గ్లాస్ ను పగులగొట్టేస్తాడు. ఆ వెంటనే హార్దిక్, వెయిటర్ దీన్ని క్లీన్ చేయ్ అంటూ ప్రోమోను ముగించారు. ఇది క్రికెట్ ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంది. సీఎస్కే - ముంబయి మ్యాచ్‌కు సంబంధించిన టికెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేయగా అవి హాట్ కేకుల్లా అమ్ముడుపోయాయి.

బాల్ బాయ్ నుండి కెప్టెన్ వరకు

ఐపీఎల్ అరంగేట్ర సీజన్‌లో తాను బాల్ బాయ్‌గా వ్యవహరించానని పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తెలిపాడు. ఐపీఎల్ 2008 సీజన్‌లో వాంఖడే స్టేడియం వేదికగా ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) మధ్య జరిగిన మ్యాచ్‌ను బాల్‌బాయ్‌గా దగ్గరుండి చూశానని గుర్తు చేసుకున్నాడు. ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో ఓ ఇంటర్వ్యూలో ఈ విషయాన్ని చెప్పుకొచ్చాడు. ఆ మ్యాచ్‌లో ఆర్‌సీబీ తరఫున బరిలోకి దిగినరాస్ టేలర్‌తో మాట్లాడానని తెలిపాడు.'నేను గల్లీ క్రికెట్ ఆడుతూ పెరిగాను. ముంబై అండర్ 14కు ఆడుతున్న సమయంలో మా జట్టులోని అందరికి బాల్ బాయ్స్‌గా బాధ్యతలు అప్పగించారు. అదే నాకు ఐపీఎల్‌లో తొలి ఎంట్రీ. ఆ సమయంలో నేను కాస్త భయపడ్డాను. అప్పుడు నా స్నేహితులంతా ఆటగాళ్ల వద్దకు వెళ్లేందుకు ప్రయత్నించారు. నేను కూడా వారిని అనుసరించాను. అప్పట్లో రాస్ టేలర్ అంటే నాకు చాలా ఇష్టం. అతని దగ్గరకు వెళ్లి నేను మీ అభిమానినని చెప్పాను. అతను నాతో మాట్లాడాడు. నాకు థ్యాంక్స్ కూడా చెప్పాడు. అప్పట్లో ఆటగాళ్లు బ్యాట్ లేదా గ్లౌజ్‌లు ఇచ్చేవారు. నాకు కూడా వాటిని అడగాలని ఉన్నా..సిగ్గుతో అడగలేదు.అదే మ్యాచ్‌లో ఇర్ఫాన్ పఠాన్‌తో మాట్లాడే అవకాశం దక్కింది. లాంగాన్‌లో ఫీల్డింగ్ చేస్తున్న అతను మా పక్కన కూర్చొని మాట్లాడాడు. మ్యాచ్‌ను ఆస్వాదిస్తున్నారా? అని అడిగాడు. మేం చాలా ఎంజాయ్ చేస్తున్నామని, అతన్ని చూసి థ్రిల్ అవుతున్నామని చెప్పాం. ఆ సమయంలో ఇర్ఫాన్ పఠాన్‌కు చాలా క్రేజ్ ఉండేది. అప్పుడు పంజాబ్ జట్టులో యువరాజ్ సింగ్ కూడా ఉన్నాడు. ఇది జరిగి చాలా ఏళ్లు అవుతున్నా నాకు ఇంకా గుర్తుంది.'అని శ్రేయస్ అయ్యర్ చెప్పుకొచ్చాడు. 2015లో ఐపీఎల్‌లోకి అరంగేట్రం చేసిన శ్రేయస్ అయ్యర్.. ఇప్పటి వరకు 32.33 సగటుతో 3127 పరుగులు చేశాడు. ఇందులో 21 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్, కేకేఆర్‌కు ఆడిన అతను.. తాజా సీజన్‌లో పంజాబ్ కింగ్స్‌ను నడిపించబోతున్నాడు. ఐపీఎల్ 2024 సీజన్‌లో కెప్టెన్‌గా కేకేఆర్‌కు టైటిల్ అందించాడు. ఐపీఎల్ 2025 సీజన్‌కు మార్చి 22న తెరలేవనుండగా.. మార్చి 25న గుజరాత్ టైటాన్స్‌తో జరిగే తొలి మ్యాచ్‌తో పంజాబ్ కింగ్స్ టైటిల్ వేటను ప్రారంభించనుంది.

ఆ యాడ్స్ నిషేధం?!

- పలు స్పాన్సర్ షిప్‌లపై బోర్డు చర్చ
- సిగరెట్, క్రిప్టో కరెన్సీల ప్రకటనలకు దూరం

ఐపీఎల్ ప్రారంభం మరో ఐదు రోజుల్లోకి వచ్చిన నేపథ్యంలో ఈనెల 20న బీసీసీఐ అపెక్స్ కమిటీ సమావేశం కానుంది. కోల్ కతాలో ఈ సమావేశం జరుగనున్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ నేపథ్యంలో టోర్నీకి సంబంధించిన చర్చలు జరుపుతారని సమాచారం. ముఖ్యంగా లీగ్ సందర్భంగా సిగరెట్, క్రిప్టో కరెన్సీకి సంబంధించిన స్పాన్సర్ షిప్ పై చర్చించనట్లు తెలుస్తోంది. ఈనెల 22 నుంచి అధికారికంగా ఐపీఎల్ ప్రారంభమవుతుంది. డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగే మ్యాచ్‌తో మెగాటోర్నీ ప్రారంభమవుతుంది. ఈ నేపథ్యంలో అపెక్స్ కౌన్సిల్ సమావేశం కావడం ఆసక్తికరంగా మారింది. ఇక ప్రభుత్వ ఆదేశాల ప్రకారం లీగ్ లో వచ్చే కొన్ని యాడ్లపై కూడా నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. సిగరెట్ కన్సమ్షన్, మద్యపానం తదితర సిగరెట్ యాడ్లను ప్రసారం చేయకుండా చూడాలని బోర్డును కేంద్ర ఆరోగ్య శాఖ ఆదేశించిన నేపథ్యంలో దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశముంది. ఇక ఈ ఏడాది అక్టోబర్ లో మహిళా వన్డే ప్రపంచకప్ కు భారత్ ఆతిథ్యమిస్తోంది. అయితే ఈ టోర్నీకి సంబంధించిన వేదికలు, షెడ్యూలింగ్ ను ఏర్పాటు చేసేందుకు ఆర్గనైజింగ్ కమిటీనీ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ కమిటీ ద్వారా మెగా టోర్నీకి సంబంధించిన విధి విధానాల రూపకల్పన, కార్యాచరణను పూర్తి చేస్తారు. అలాగే ఈ ఏడాది వెస్టిండీస్, సౌతాఫ్రికాలతో టీమిండియా సొంత గడ్డపై ఆడనుంది. ఆ సిరీస్ లకు సంబంధించి వేదికల నిర్ణయం కూడా చర్చకు రానుంది. అలాగే షెడ్యూలింగ్ పై కూడా ఒక నిర్ణయానికి వచ్చే అవకాశముంది. బీసీసీఐ విధించిన పది పాయింట్ల ఫార్ములాలోని కుటుంబ సభ్యులపై ఆంక్షలను స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ వ్యతిరేకించిన సంగతి తెలిసిందే. విదేశీ పర్యటనలకు తమతోపాటు కుటుంబ సభ్యులను తీసుకెళ్తే బాగుంటుందని వ్యాఖ్యినించాడు. దీనికి లెజెండ్ కెప్టెన్ కపిల్ దేవ్ మద్దతునిచ్చాడు. ఆటగాళ్లకు అటు జట్టుతోపాటు, ఇటు ఫ్యామిలీ కూడా ముఖ్యమేనని తెలిపాడు. రెండు అంశాల మధ్య సమన్వాయం చేయాల్సిన అవసరం ఉందని తెలిపాడు. అలాగే ఆటగాళ్లకు ప్రైవేట్ భద్రత, డొమెస్టిక్ క్రికెట్ ఆడటం, లగేజీ విషయంలో కఠిన నిబంధనలు, అందరూ ఒకే బస్సులో ప్రయాణించడం, తదితర విషయాలపై ఆంక్షలను విధించింది. ఈ ఆంక్షల తర్వాత టీమ్ పనితీరు మెరుగుపడింది. తాజాగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీని కూడా కైవసం చేసుకుంది.

విశాఖలో ఢిల్లీ-లక్నో మ్యాచ్ అమ్ముడుపోని టికెట్లు

ఐపీఎల్ మ్యాచ్‌లపై క్రికెట్ అభిమానులకు ఆసక్తి తగ్గింది. ఆన్‌లైన్‌లో టికెట్ల విక్రయాలు ఊపందుకోవడం లేదు. సాధారణంగా క్రికెట్ మ్యాచ్ అంటే టికెట్లు హాట్ కేకుల్లో అమ్ముడవుతుంటాయి. ఈసారి పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. మరో ఆరు రోజుల్లో మ్యాచ్ జరగాల్సి ఉన్నా టికెట్ల విక్రయాలు మందకొడిగా సాగుతున్నాయి. ఐపీఎల్ 2025 సీజన్ 18 మార్చ్ 22 నుంచి ప్రారంభం కానుంది. మొదటి మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా కేకేఆర్ వర్సెస్ ఆర్సీబీ మధ్య జరగనుంది.దేశవ్యాప్తంగా మొత్తం 13 నగరాల్లో ఐపీఎల్ మ్యాచ్‌లు జరగనుండగా అందులో విశాఖపట్నం ఒకటి. విశాఖపట్నంను రెండవ హెూం టౌన్‌గా ఎంచుకోవడంతో ఢిల్లీ కేపిటల్స్ జట్టు తన తొలి మ్యాచ్ విశాఖపట్నంలో లక్నో సూపర్ జెయింట్స్ జట్టుతో ఆడనుంది.

చరిత్ర సృష్టించనున్న హార్దిక్, శ్రేయస్!

ఐపీఎల్ 2025 సీజన్ ముంగిట ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా, పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌లను అరుదైన రికార్డ్ ఊరిస్తోంది. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలోనే ఇప్పటి వరకు ఏ ఆటగాడు సాధించిన ఈ రికార్డ్ ఈ ఇద్దరిలో ఒకరి సొంతమవ్వనుంది. కెప్టెన్లుగా ఈ ఇద్దరిలో ఎవరు టైటిల్ గెలిస్తే వారికి ఈ అరుదైన రికార్డ్ దక్కుతుంది. ఐపీఎల్ 2022 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యా టైటిల్ అందుకున్న విషయం తెలిసిందే. ఐపీఎల్ 2023 సీజన్‌లోనూ గుజరాత్‌ను ఫైనల్ చేర్చిన హార్దిక్ పాండ్యా.. ఫైనల్లో చెన్నై సూపర్ కింగ్స్‌ను ఓడించలేక తృటిలో టైటిల్ కోల్పోయాడు. ఐపీఎల్ 2024 సీజన్‌కు ముందు ట్రేడింగ్ విండో ద్వారా ముంబై ఇండియన్స్‌లోకి వచ్చిన అతను.. రోహిత్ శర్మ వారసుడిగా ముంబై ఇండియన్స్ సారథ్య బాధ్యతలు అందుకున్నాడు. మరోవైపు ఢిల్లీ క్యాపిటల్స్‌తో తన ఐపీఎల్ ప్రయాణం కొనసాగించిన శ్రేయస్ అయ్యర్.. ఆ జట్టును ఫైనల్ చేర్చినా విజేతగా నిలబెట్టలేకపోయాడు. ఐపీఎల్ 2022 సీజన్ మెగా వేలంలో కేకేఆర్‌కు వెళ్లిన అతను ఆ జట్టు సారథిగా ఐపీఎల్ 2024 సీజన్ టైటిల్‌ను అందుకున్నాడు. అయితే ఐపీఎల్ 2025 సీజన్‌కు ముందు మెగా వేలంలోకి వచ్చిన అయ్యర్‌ను పంజాబ్ కింగ్స్ రూ. 26.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. అతనికే జట్టు సారథ్య బాధ్యతలు అప్పగించింది. గత 18 సీజన్లలో పంజాబ్ కింగ్స్ 17వ కెప్టెన్‌గా అయ్యర్ గుర్తింపు పొందాడు. హార్దిక్ పాండ్యా, శ్రేయస్ అయ్యర్‌లో ఎవరు టైటిల్ గెలిచినా.. ఐపీఎల్ చరిత్రలోనే రెండు ఫ్రాంచైజీల తరఫున టైటిల్ అందుకున్న తొలి కెప్టెన్‌గా నిలవనున్నారు. 17 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ఇప్పటి వరకు 9 మంది కెప్టెన్లు ఐపీఎల్ టైటిల్‌ను ముద్దాడారు. ఇందులో ఆరుగురు భారత ఆటగాళ్లు ఉండగా.. మరో మరో ముగ్గురు ఆస్ట్రేలియా ప్లేయర్లు ఉన్నారు. కానీ ఎవరూ కూడా రెండు జట్ల తరఫున టైటిల్ ముద్దాడలేదు. ఇక టైటిల్ అందించిన కెప్టెన్‌ను వదిలేసిన ఫ్రాంచైజీగా కేకేఆర్.. జట్టు నుంచి తప్పుకున్న ఆటగాడిగా అయ్యర్ గుర్తింపు పొందారు.

చాహల్, ధనశ్రీ వర్మ విడాకులు మంజూరు!



ముంబై టీమిండియా క్రికెటర్ యుజువేంద్ర చాహల్, ధనశ్రీ వర్మలు విడాకులు తీసుకోవడం కన్మామ్ అయింది. గత కొన్ని నెలలుగా వీరి విడాకులపై సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొట్టాయి. ఈ క్రమంలో చాహల్, ధనశ్రీ వర్మ విడాకులు తీసుకుంటున్నారని తేలిపోయింది. ముంబై ఫ్యామిలీ కోర్టును వీరి విడాకుల అంశంపై తేల్చాలని బాంబే హైకోర్టు సూచించింది. క్రికెటర్ చాహల్, ధనశ్రీ వర్మ రెండున్నరేళ్ల నుంచి వేర్వేరుగా ఉంటున్నారు. ఫిబ్రవరి 5, 2025న చాహల్, ధనశ్రీ వర్మ విడాకుల కోసం కోర్టు మెట్లు ఎక్కారు. అయితే తమకు ఆరు నెలల గడువు వద్దని, ఇద్దరం పరస్పర అంగీకారంతోనే విడిపోవాలని నిర్ణయం తీసుకున్నట్లు ఫ్యామిలీ కోర్టుకు తెలిపారు. డిసెంబర్ 2020లో కరోనా సమయంలో చాహల్, ధనశ్రీ వర్మ వివాహం చేసుకున్నారు. భేదాభిప్రాయాలు రావడం, తమ దారులు ఒకటి కాదని భావించిన ఈ జంట దాదాపు రెండున్నరేళ్లు నుంచి వేర్వేరుగా ఉంటున్నారు. విడాకుల సందర్భంగా భార్య ధనశ్రీ వర్మకు చాహల్ రూ. 4.75 కోట్లు భరణంగా ఇవ్వాలని కోర్టు నిర్ణయించగా క్రికెటర్ అంగీకరించాడు. ఇందులో ఇప్పటికే రూ.2.37 కోట్లు చెల్లించగా.. మిగిలిన మొత్తాన్ని చెల్లించాల్సి ఉంది. పరస్పర అంగీకారంతో విడిపోతున్నారని ఫ్యామిలీ కోర్టు వీరికి విడాకులు మంజూరు చేయనుంది. ఈ క్రమంలో వీరు విడాకులు తీసుకునేందుకు కోర్టును ఆశ్రయించడంతో విషయం కన్ఫామ్ అయింది. ఇక ఐపీఎల్‌లో చాహల్ పంజాబ్ కింగ్స్ తరఫున బరిలోకి దిగనున్నాడు. రూ.18 కోట్లతో పంజాబ్ మేనేజ మెంట్ గత ఏడాది చివర్లో జరిగిన మేగా వేలంలో చాహల్ ను కొనుగోలు చేసింది. మార్చి 22 నుంచి ఐపీఎల్ తాజా ఎడిషన్ ప్రారంభమవుతుంది.

కోల్‌కతా- లఖ్‌నవూ మ్యాచ్ రీ షెడ్యూల్!

2025 ఐపీఎల్‌కు మరో 3 రోజులే మిగిలి ఉంది. మార్చి 22న ఈ మెగా లీగ్ ప్రారంభం కానుంది. ఇప్పటికే ఫుల్ షెడ్యూల్ వచ్చేసింది. అన్ని ఫ్రాంచైజీలు టైటిల్ నెగ్గడమే లక్ష్యంగా బరిలోకి దిగనున్నాయి. అయితే ఏప్రిల్ 06న కోల్‌కతా నైట్‌రైడర్స్ - లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ మ్యాచ్? జరగాల్సి ఉంది. ఈ మ్యాచ్?కు కోల్?కతా ఈడెన్ గార్డెన్స్ వేదిక కానుంది. కానీ ఆ మ్యాచ్?ను రీ షెడ్యూల్ చేసే అవకాశం కనిపిస్తోంది. ఎందుకంటే? ఏప్రిల్ 06 ఆదివారం రోజున శ్రీ రామ నవమి ఉంది. ఈ పండగ సందర్భంగా ఆరోజు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఊరేగింపులు జరిగే అవకాశం ఉంది.

13 స్టేడియాల్లో ఐపీఎల్ ఓపెనింగ్ సెలబ్రేషన్స్

కొత్తగా ప్లాన్ చేస్తున్న బీసీసీఐ

2025 ఐపీఎల్‌కు మరో మూడు రోజుల్లో ప్రారంభం కానుంది. మార్చి 22న కోల్‌కతా- బెంగళూరు మ్యాచ్‌తో ఈ మెగా లీగ్‌కు తెర లేవనుంది. దీంతో బీసీసీఐ ఇప్పటికే ఈ టోర్నీ ఏర్పాట్లను చకచకా చేసేస్తోంది. ఈ క్రమంలోనే ఈసారి కూడా ఓపెనింగ్ సెర్మనీని బీసీసీఐ గ్రాండ్‌గా ప్లాన్ చేస్తోంది. మ్యూజిక్ కాన్సర్ట్, డ్యాన్స్ ఈవెంట్ ఉండనున్నాయి. ఈ ఈవెంట్‌లో బాలీవుడ్‌కు చెందిన ప్రముఖ తారలు హాజరై సందడి చేయనున్నారు. ఈసారి టోర్నీకి మొత్తం 13 స్టేడియాలు ఆతిథ్యం ఇవ్వనున్నా యి. అయితే ప్రతీ ఏడాది టోర్నీలో తొలి మ్యాచ్‌కు మాత్రమే ఓపెనింగ్ సెర్మనీ ఉంటుంది. కానీ, ఈసారి టోర్నీకి వేదిక కానున్న అన్ని స్టేడియాల్లో ఓపెనింగ్ సెర్మనీ నిర్వహించాలని బోర్డు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆయా స్టేడియాల్లో జరగనున్న తొలి మ్యాచ్‌లో ఈవెంట్ ఉంటుందని తెలిసింది. ఓపెనింగ్ మ్యాచ్‌కే కాకుండా ప్రతీ స్టేడియంలో ప్రేక్షకులు ఈ అనుభూతి పొందేందుకే ఈ నిర్ణయ తీసుకోనున్నట్లు సమాచారం. 'మార్చి 22న కోల్‌కతా వేదికగా కేకేఆర్- ఆర్సీబీ మ్యాచ్‌తో టోర్నీ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌కు ఓపెనింగ్ సెర్మనీ ఉంటుంది. ఈ ఈవెంట్‌కు బాలీవుడ్ సెలబ్రిటీలు పాల్గొని సందడి చేయనున్నారు. ఈసారి ప్రేక్షకులకు కొత్త అనుభూతి ఇచ్చేందుకు ప్రతీ స్టేడియంలో జరగనున్న తొలి మ్యాచ్‌లో ఈవెంట్ నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నాం. ఈ టోర్నీకి ఆతిథ్యమివ్వనున్న అన్ని స్టేడియాల్లో ఈ ఈవెంట్‌లు ఉంటాయి. ఇందులో సాంస్కృతిక, కల్చరల్ ఈవెంట్స్ ప్రదర్శన ఉంటుంది ' అని ఈవెంట్ ఆర్గనైజర్ ఒకరు స్టార్‌స్పోర్ట్స్‌తో చెప్పారు.

మనసేమో అక్కడ... మనిషేమో ఇక్కడ!

వివాదాస్పదమౌతున్న పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి వైఖరి

- కాంగ్రెస్‌లో చేరలేదు.. బీఆర్ఎస్‌లో ఉన్నానంటూ కోర్టుకు అఫిడవిట్
- గత జూలై నుంచి బీఆర్ఎస్ కార్యక్రమాల్లో ఎందుకు పాల్గొనలేదని నిలదీతలు!
- ఫేస్‌బుక్ పేజీ నిండా సీఎం, మంత్రులతో పోస్టులెందుకంటూ ప్రశ్నల వర్షం
- ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై 25న విచారణ నేపథ్యంలో ఉత్కంఠ

పార్టీ ఫిరాయింపుల అంశం ఎప్పుడు చర్చకొచ్చినా సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వార్తల్లో నిలుస్తున్నారు. బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన పది మందిలో ఏ ఎమ్మెల్యేకు రాని ఇబ్బందులు గూడెం మహిపాల్ రెడ్డి ఎదుర్కొంటున్నారు. తాజాగా కోర్టు విచారణ నేపథ్యంలో ఆయన వైఖరి మరోసారి చర్చనీయాంశంగా మారుతోంది. సుప్రీంకోర్టులో ఈ నెల 25న పార్టీ ఫిరాయింపుల అంశం, ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై విచారణ జరగనుంది. పార్టీ ఫిరాయించిన ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలు తమ వాదన చెప్పాలని సుప్రీం కోర్టు నోటీసులు జారీచేసింది. కోర్టు నోటిసులు అందుకున్న ఎమ్మెల్యే గూడెం స్పందిస్తూ.. తాను పార్టీ ఫిరాయించలేదని, కాంగ్రెస్ పార్టీలో చేరలేదని, ఇప్పటికీ బీఆర్ఎస్‌లో కొనసాగుతున్నానని సుప్రీం కోర్టుకు అఫిడవిట్ దాఖలు చేశారు.

చాడ వేణుగోపాల్ రెడ్డి (ప్రత్యేక ప్రతినిధి, జనంసాక్షి) :

బీఆర్ఎస్ నుంచి పటాన్‌చెరు ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజయం సాధించిన గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ 2024, జూలై 15న సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాడు. మహిపాల్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరినట్టు అన్ని మాధ్యమాల్లో, ప్రధాన మీడియా స్రవంతిలో వార్తలొచ్చాయి. పార్టీలో చేరినప్పటికీ పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన స్థానిక కాంగ్రెస్ నాయకులతో మహిపాల్ రెడ్డి సమన్వయ లోపంతో, పాత కొత్తలను కలుపుకోకపోవడం వల్ల అంతర్గత కుమ్ములాటలు మొదలయ్యాయి. పటాచ్‌చెరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ సీఎం కేసీఆర్ ఫోటో ఉండి, సీఎం రేవంత్ రెడ్డి ఫోటో లేదని జనవరి 23న కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఫర్నీచర్ ధ్వంసం చేసి సీఎం రేవంత్ రెడ్డి ఫోటోను క్యాంపు ఆఫీసులో పెట్టడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. మాజీ సీఎం కేసీఆర్ ఫోటోను బరాబర్ పెట్టుకుంటానని మహిపాల్ రెడ్డి చెప్పడంతో వివాదం మరింత ముదిరింది. దిద్దుబాటు చర్యల్లో భాగంగా పీసీసీ ఆధ్వర్యంలో పటాన్‌చెరు నియోజకవర్గ సంఘటనపై వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, వినోద్‌రెడ్డితో చర్చలకు కమిటీ వేసింది. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేతో సహా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుల అభిప్రాయలను విని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి నివేదిక సమర్పించింది.

ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ పార్టీలో గూడెం మహిపాల్ రెడ్డి ఇమడలేకపోతున్నదని, తన సొంత పార్టీ బీఆర్ఎస్‌లోకి తిరిగి వెళ్తాడని జోరుగా ప్రచారం జరుగుతోంది. తన తమ్ముడి కొడుకు పెళ్లికి రావాలని తెలంగాణ భవన్ వెళ్లి మరీ బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు మహిపాల్ రెడ్డి శుభలేఖ ఇచ్చారు. ఎవరూ ఊహించని విధంగా పెళ్లికి కేసీఆర్ వెళ్లలేదుగానీ.. ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించాడు. దీంతో గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్‌లోనే కొనసాగుతారని అనుకున్నా రు. సుప్రీం కోర్టు నోటీసులకు స్పందిస్తూ తాను బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నట్టు అఫిడవిట్‌లో చెప్పడంతో కథ మళ్లీ మొదటికొచ్చింది.

అయోమయంలో రెండు పార్టీల నాయకులు!

గూడెం మహిపాల్ రెడ్డి వ్యవహార శైలి అర్థంకాక పటాన్ చెరు, బీఆర్ఎస్ నాయకులు తలలు పట్టుకుంటున్నారు. గూడెం అసలు ఏ పార్టీలో ఉన్నాడో, భవిష్యత్తులో ఏ పార్టీలో కొనసాగుతాడో తెలియక అయోమయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ క్యాడర్ ఉన్నది. మరోవైపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ మీద ఈ నెల 25న సుప్రీం కోర్టులో విచారణ ఉన్న నేపథ్యంలో అనర్హత వేటు నుండి తప్పించుకోవడానికే గూడెం మహిపాల్ రెడ్డి కోర్టును కూడా తప్పుదోవ పట్టించేందుకు యత్నిస్తున్నట్టు కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. అందులో భాగంగానే పార్టీ ఫిరాయించలేదని, బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నానని కోర్టుకు అఫిడవిట్ ఇచ్చినట్టు చెబుతున్నారు. నిజంగా బీఆర్ఎస్‌లోనే ఉంటే గత జూలై నుండి బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన వివిధ కార్యక్రమాలకు, తెలంగాణ భవన్ జరిగిన సమావేశాలకు ఎందుకు హాజరుకాలేదో చెప్పాలని కాంగ్రెస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. కేవలం కోర్టు విచారణను తప్పించుకోవడానికి మాత్రమే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఇక పటాన్ చెరు బీఆర్ఎస్ నాయకులది మరో సమస్య..! మహిపాల్ రెడ్డి పార్టీలో ఉన్నారా, లేక తిరిగి బీఆర్ఎస్ పార్టీలోకి వచ్చి కార్యక్రమాల్లో పాల్గొంటారో తెలియక సతమతమౌతున్నారు. మొత్తానికి ఎమ్మెల్యే గూడెం రెండు పడవల మీద ప్రయాణం చివరికి ఏ మలుపు తిరిగి, ఏ దారికి చేరుతుందోనని కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులతో పాటు నియెజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు.

ఫేస్‌బుక్‌లో అన్నీ కాంగ్రెస్ పోస్టులే..

పార్టీ ఫిరాయించలేదని మహిపాల్ రెడ్డి చెబుతున్నా.. జిఎంఆర్ ఎమ్మెల్యే పటాన్‌చెరు పేరుతో ఉన్న అఫిషియల్ ఫేస్‌బుక్ పేజీలో కాంగ్రెస్ పార్టీలో చేరిన జూలై నుండి వివిధ సందర్భాల్లో ఆపార్టీ నేతలతో ఉన్న ఫోటోలను పోస్టు చేశారు. తాను పాల్గొన్న వివిధ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు మహిళా దినోత్సవం, భద్రతా దినోత్సవం, హోళీ మహా శివరాత్రి.. ఇలా అన్ని సందర్భాల్లో జాతీయ, రాష్ట్ర, జిల్లా, స్థానిక కాంగ్రెస్ నాయకులతో ఫోటోలు ఉన్న పోస్టులు పెట్టారు. గూడెం మహిపాల్ రెడ్డి అఫిషియల్ ఫేస్‌బుక్ పేజీతో పాటు ఇన్‌స్టా, వాట్సప్ గ్రూపుల్లో కూడా సీఎంతో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రొఫైల్ ఫోటోలు ఇప్పటికీ దర్శనమిస్తున్నాయి. పటాన్‌చెరుకు సంబంధించిన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ జాతీయ, రాష్ట్ర స్థాయిలో నేతల ఫోటోలతో కూడిన పోస్టులూ ఉన్నాయి.

నిమ్స్‌కు సోలార్ ప్యానెల్స్ అందజేసిన అకార్డియన్ సొల్యూషన్స్

అభినందించిన నిమ్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ నగరి భీరప్ప

ఖైరతాబాద్, మార్చి 19 (జనం సాక్షి) : హైదరాబాద్‌కు చెందిన అకార్డియన్ సొల్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ అక్కృతి, నిమ్స్ ఆసుపత్రికి నిర్మా ణ్ ఎన్జీఓ ద్వారా రూ.20 లక్షల విలువ చేసే సోలార్ ప్యానల్స్‌ను విరాళంగా అందచేశారు. అకార్డ్, నిర్మాన్ సంయుక్తంగా నిమ్స్‌లోని డయాలసిస్ కేంద్రానికి సౌర విద్యుత్తును అందించే 'ప్రాజెక్ట్ గ్రీన్ డయాలసిస్ ఇనిషియేటివ్' అనే సోలార్ ప్యానెల్ లను ఏర్పాటు చేసారు. ఇది 50 కిలోవాట్ల సామర్థ్యం గల సౌరవ్యవస్థ, ఇది రోజుకు 200 యూనిట్లను ఉత్పత్తి చేస్తుంది. నెలకు 65000 ఆదా అవుతుంది. (200 యూనిట్లు 30 రోజులు 6,000 యూనిట్లు, యూనిట్‌కు రూ.10.8. ఈ 200 యూనిట్ల సౌరశక్తిని 40 సెషన్ల డయాలసిస్‌కు ఉపయోగించొచ్

జనంసాక్షి
www.janamsakshi.org
గురువారం
20 మార్చి 2025

ఏపీ సీఎంకు మంత్రి కొండా సురేఖ కృతజ్ఞతలు

- తెలంగాణ చట్టసభ సభ్యులకి టీటీడీ దర్శనాలివ్వడంపై హర్షం

హైదరాబాద్ బ్యూరో (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై తిరుమల శ్రీవారి దర్శనం కల్పించేందుకు అనుమతించనున్నట్లుగా ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వెల్లడించిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ థ్యాంక్స్ చెప్పారు. ఈ మేరకు మంత్రి కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. తెలంగాణ నేతల సిఫార్సు లేఖలపై ఆదివారం, సోమవారం వీఐపీ బ్రేక్ దర్శనాలు ఉంటాయని టీటీడీ వెల్లడించింది. బుధవారం, గురువారం ప్రత్యేక ప్రవేశ దర్శనాలు(రూ.300) ఉంటాయని తిరుమల తిరుపతి దేవస్థానం తెలిపింది. నిర్దేశిత రోజుల్లో ప్రజాప్రతినిధులకు సంబంధించి ఒక లేఖ స్వీకరిస్తామని వెల్లడించింది. మార్చి 24 నుంచి అమలు చేయనున్నట్లు టీటీడీ వెల్లడించింది. ఒకరికి ఒక సిఫార్సు లేఖను మాత్రమే 6 మందికి మించకుండా స్వీకరించడం జరుగుతుందని టీటీడీ వెల్లడించింది. తిరుమలలో అందుబాటులో ఉన్న వసతి సౌకర్యాలను, ఇతర భక్తుల దర్శన సమయాలను దృష్టిలో ఉంచుకుని సుదీర్ఘంగా చర్చించి అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్న అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా టీటీడీ వెల్లడించింది. టీటీడీ తాజా ఉత్తర్వులపై ఏపీ సీఎం ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్యామలరావు, అడిషనల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకయ్య చౌదరిలకి సురేఖ ధన్యవాదాలు తెలిపారు. ఈ విషయంలో నిత్యం టీటీడీ ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరిపిన తెలంగాణ నుంచి టీటీడీ ఓఎస్డీగా ఉన్న గణేష్ కుమార్ కి మంత్రి అభినందనలు తెలిపారు.

బీసీ రిజర్వేషన్లు పెంచడం అభినందనీయం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సన్మానించిన బీసీ ఉద్యోగుల సంఘం
- బీసీ ఉద్యోగుల సంఘం డైరీని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 19 (జనంసాక్షి) : అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ పెంపు బిల్లును రాష్ట్ర శాసనసభ ఏర్పాటు పట్ల రాష్ట్ర బీసీ ఉద్యోగుల సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యం.చంద్రశేఖర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి రమాదేవి,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, అసోసియేట్ ప్రెసిడెంట్ రామరాజు వర్మ,సలహాదారులు సుంకరి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు నారాయణ, యాదగిరి, సుంకరి కృష్ణ, శేషాచారి,దొంతి ప్రసన్న కుమార్, సీతారాం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డిలను కలసి కృతజ్ఞతలు తెలిపారు. ఇదొక చారిత్రాత్మకమైన ఘట్టంగా వారు వర్ణిస్తూ ఇదే నిర్ణయాన్ని దేశ వ్యాప్తంగా అమలు పరిచేలా ఒత్తిడి తేవాలని వారు కోరారు. ఇవే రిజర్వేషన్లను ఉద్యోగ, ఉపాధ్యాయ పదోన్నతులలో కుడా అమలు పరచాలని వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరారు. ఈ సందర్భంగా బీసీ ఉద్యోగుల సంఘం రూపొందించిన 2025 డైరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి,పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ,పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సీనియర్ కాంగ్రెస్ నేత వి. హనుమంతరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

చెరువుల అభివృద్ధికి ఆటంకాలు లేకుండా చేస్తాం

- సీఎస్ ఆర్ నిధులతో సంస్థలు ముందుకు రావాలన్న హైడ్రా

హైదరాబాద్, మార్చి 19 (జనంసాక్షి) : ఔటర్ రింగు రోడ్డు పరిధిలో చెరువుల అభివృద్ధికి ఉన్న ఆటంకాలన్నీ తొలగిస్తామని, సిఎస్ ఆర్ నిధులతో కార్పొరేట్, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కోరారు. చెరువుల సుందరీకరణకే పరిమితం కారాదని, చెరువును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టాలని సంస్థలకు సూచించారు. చెరువుల అభివృద్ధికి సీఎస్ ఆర్ నిధులు వెచ్చిస్తున్న, వెచ్చించడానికి సిద్ధంగా ఉన్న దాదాపు 72 సంస్థల ప్రతినిధులతో హైడ్రా కమిషనర్ బుధవారం సమావేశమయ్యారు. జీహెచ్ఎంసీ లేక్స్ విభాగం అదనపు కమిషనర్ కిల్లు శివకుమార్‌నాయుడు, తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ సీఎస్ ఆర్ వింగ్ డైరెక్టర్ అర్చనా సురేష్‌తో పాటు.. హెచ్ఎండీఏ, జీహెచ్ ఎంసీ, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. మాదాపూర్‌లోని సున్నం చెరువు, తమ్మిడికుంట, కూకట్‌పల్లిలోని నల్ల చెరువు, ఉప్పల్‌లోని నల్లచెరువు, అంబర్‌పేటలోని బతుకమ్మకుంట, పాతబస్తీలోని బమ్కుర్దీన్ దౌలా చెరువులను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తున్నామని.. కమిషనర్ చెప్పారు. ఔటర్ రింగురోడ్డు పరిధిలో 1025 చెరువులుండగా.. ఇందులో 61 శాతం జాడ లేకుండా ఉన్నాయని.. ఉన్న 39 శాతం చెరువులను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని కమిషనర్ చెప్పారు. చెరువులను పరిరక్షించుకోకపోతే.. పర్యావరణ సమతుల్యత దెబ్బతిని.. భవిష్యత్ తరాల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందనే విషయాన్ని అందరూ గుర్తెరగాలన్నారు. చెరువుల్లో పూడిక తీయడం, చెరువులోకి మురుగు రాకుండా కాలువలను డైవర్ట్ చేయడం, ఎస్‌టీపీల ఏర్పాటుతో మంచినీటి చెరువులను తయారు చేయడం అందరి లక్ష్యం కావాలన్నారు. చెరువు అభివృద్ధితో ఆయా సంస్థలకు మంచిపేరు రావాలనేదే హైడ్రా ప్రయత్నం... కాని అక్కడ కొంత భూమిని సొంతం చేసుకోవాలనే ప్రయత్నాలను హైడ్రా అడ్డుకుంటుందని తెలిపారు. చెరువులు అభివృద్ధి చేస్తున్న సంస్థలకు క్షేత్ర స్థాయిలో ఎదురౌతున్న ఇబ్బందులను అడిగి ఈ సందర్భంగా కమిషనర్ తెలుసుకున్నారు. ఎఫ్‌టీఎల్ నిర్ధారణ, ఆక్రమణల తొలగింపు, మురుగు కాలువలను మళ్లించడం, అనుమతుల కోసం వివిధ శాఖల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు ఇబ్బందిగా పరిణమించాయని పలు సంస్థల ప్రతినిధులు కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. చెరువుల అభివృద్ధికి ఉన్న ఆటంకాలన్నీ తొలగిస్తాం... వివిధ శాఖల మధ్య సమన్వయ పాత్ర హైడ్రా పోషిస్తుంది.. సింగిల్ విండో మాదిరి అనుమతులు మంజూరయ్యేలా చూస్తాం.. మీరు పూర్తిస్థాయిలో చెరువులను తీర్చిదిద్దాలని ప్రతినిధులను కమిషనర్ కోరారు. మురుగు కాలువల మళ్లింపు, ఎస్‌టీపీల ఏర్పాటు, వరుసగా 5 ఏళ్లు నిర్వహణకు బాధ్యత పడాలన్నారు. చెరువుల నిర్వహణకు అవసరమైన నిధులు సమకూరేలా కూడా ఏర్పాట్లు చేయాలన్నారు. పెద్దచెరువుల అభివృద్ధికి నాలుగైదు సంస్థలు కలసి ముందుకు రావాలని, అప్పుడు నిధుల ఇబ్బందులుండవని సూచించారు. ఐటీ కారిడార్‌లోనే కాకుండా.. నగరం నలువైపులా ఉన్న చెరువుల అభివృద్ధికి సంస్థలు ముందుకు రావాలని కోరారు. చెరువుల బఫర్‌జోన్లో జులై 2024 కి ముందు నిర్మించి నివాసాలుంటున్న కట్టడాలతో పాటు.. అనుమతులు పొందిన నిర్మాణాలను తొలగించమని.. అక్కడ వాణిజ్య కార్యక్రమాలకోసం నిర్మించిన వాటిని తొలగిస్తామని కమిషనర్ స్పష్టం చేశారు. ఎన్ ఆర్ ఎస్‌సీ, సర్వే ఆఫ్ ఇండియా, రెవెన్యూ రికార్డులతో పాటు.. విలేజ్ మ్యాప్‌ల ఆధారంగా ఎఫ్‌టీఎల్ నిర్ధారణ కూడా మే నెల నాటికి పూర్తవుతుందని.. దీనిని ఎంతో పారదర్శకంగా చేస్తున్నామని చెప్పారు.

ప్రియుడితో కలసి భర్తను హత్య చేసిన భార్య

- ముక్కలుగా చేసి..డ్రమ్ములో వేసి సిమెంట్ పూత
- యూపిలో వెలుగు చూసిన దారుణ ఘటన

లక్నో, మార్చి19 (జనంసాక్షి) : తన కూతురు పుట్టిన రోజు వేడుకల కోసం విదేశాల నుంచి ఇంటికి వచ్చిన భర్తను.. తన ప్రియుడితో కలిసి భార్య హత్య చేసి.. ముక్కలుగా చేసి సిమెంట్ వేసి ప్యాక్ చేసింది. ఈ దారుణ ఘటన ఉత్తర్‌ప్రదేశ్‌లోని మీరట్‌లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మీరట్‌లోని బ్రహ్మపురి ఇంద్రానగర్ ఫేజ్ 2కి చెందిన సౌరభ్ కుమార్ 2016లో గౌరీపురానికి చెందిన ముస్కాన్ రస్తోగిని ప్రేమ వివాహం చేసుకున్నారు. అయితే తాను భార్యతో కలిసి ఉండటం కోసం తన మర్చెంట్ నేవీ ఉద్యోగాన్ని వదిలేశాడు సౌరభ్. ఈ విషయం అతని కుటుంబసభ్యులకు నచ్చకపోవడంతో సౌరభ్ తన భార్యతో కలిసి వేరే కాపురం పెట్టాడు. 2019లో వీరికి కూతురు పుట్టింది. అయితే అంతకు ముందే ముస్కాన్‌కి సాహిల్ శుక్లా అనే వ్యక్తితో అక్రమ సంబంధం ఉందని సౌరభ్‌కు తెలిసింది. దీంతో వీరిద్దరు విడాకుల వరకూ వెళ్లారు. కానీ, కూతురి భవిష్యత్తు గురించి ఆలోచించి సౌరభ్ మళ్లీ 2023లో మర్చెంట్ నేవీ ఉద్యోగంలో చేరాడు. ఈ క్రమంలో అతను దేశం వదలి వెళ్లాల్సిన పరిస్థితి వచ్చింది. కూతురి పుట్టిన రోజు కోసం ఫిబ్రవరి 24వ తేదీన సౌరభ్ భారత్‌కు వచ్చాడు. కానీ, అప్పటికే ప్రేమలో చాలా దూరం వెళ్లిన ముస్కాన్, సాహిల్.. సౌరభ్‌ను హత్య చేయాలని నిర్ణయించుకున్నారు. మార్చి 4వ తేదీన ముస్కాన్ సౌరభ్ తినే ఆహారంలో మత్తుమందు కలిపింది. దీంతో అతను గాఢనిద్రలోకి జారుకోగానే సాహిల్ కత్తితో హత్య చేశాడు. ఆ తర్వాత శరీరాన్ని 15 భాగాలుగా నరికి ఓ డ్రమ్ములో వేసి.. సిమెంట్‌తో దాన్ని సీల్ చేశారు. సౌరభ్ గురించి చుట్టుపక్కల వాళ్లు ప్రశ్నిస్తారని.. తన భర్తతో కలిసి టూర్‌కి వెళ్తున్నట్లు చెప్పి.. ప్రియుడితో కలిసి వెళ్లింది. అయితే ఎన్నిరోజులైన సౌరభ్ ఫోన్ ఎత్తకపోవడంతో కుటుంబసభ్యులకు అనుమానం వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ముస్కాన్, సాహిల్‌లను అదుపులోకి తీసుకొని విచారించగా.. వాళ్లు చేసిన దారుణాన్ని బయటపెట్టారు. పోలీసులు ఆ డ్రమ్‌లోని సిమెంట్‌ను బద్దలుగొట్టి సౌరభ్ శరీర భాగాలను బయటకు తీసి పోస్ట్ మార్టంకు తరలించారు. పోలీసులు ముస్కాన్, సాహిల్‌లను కోర్టులో ప్రవేశపెట్టనున్నారు.

రాచకొండ పోలీసుల భారీ ఆపరేషన్

- చిన్ని పిల్లల విక్రయ ముఠా అరెస్ట్

హైదరాబాద్, మార్చి19 (జనంసాక్షి) : చిన్నపిల్లల విక్రయాలకు సంబంధించి భారీ అంతరాష్ట్ర ముఠాను రాచకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఆపరేషన్‌లో మొత్తం 9 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు. అంతేకాకుండా, దత్తత తీసుకున్న 18 మంది పిల్లలను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఈ ముఠా పిల్లల అక్రమ విక్రయాల్లో కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల అనుసంధానంలో ముఠాలో ప్రధానంగా అమూల్య అనే మహిళ కీలకంగా వ్యవహరించినట్లు- నిర్ధారణ అయ్యింది. ఈ ముఠా 10 మంది చిన్నారులను అక్రమంగా విక్రయించింది. ఇంకా, అమూల్యతో పాటు- దీప్తి అనే మహిళ కలిసి మరో 8 మందిని అమ్మినట్లు పోలీసులు గుర్తించారు. మగ శిశువులను ...4లక్షలు,- ...6లక్షల మధ్య అమ్మకాలు జరిపారు.ఇప్పటివరకు 25 మంది శిశువుల అమ్మకాలు జరిగాయి. ఇందులో 16 మందిని ఇప్పటికే రెస్క్యూ చేయగా, ఇంకా 9 మంది చిన్నారులను కాపాడాల్సి ఉంది. ముఠాలో కీలక నిందితురాలిగా అమూల్య పేరు నిలిచింది. ఆమె అసలు ఆశా వర్కర్‌గా పనిచేస్తూ, ప్రస్తుతం ఆజంపురా యూపిహెచ్సీలో విధులు నిర్వహిస్తోంది. ఈ చిన్నారుల దత్తత లీగల్ ప్రాసెస్ ద్వారా జరగలేదు. చట్ట విరుద్ధంగా అక్రమ లావాదేవీల ద్వారా పిల్లలను విక్రయించారని పోలీసులు తెలిపారు. జువెనైల్ జస్టిస్ యాక్ట్ ప్రకారం, దత్తత ప్రక్రియ ఆన్‌లైన్లో నమోదు చేసి, ప్రభుత్వ అనుమతితో మాత్రమే జరగాలి. కానీ, ఈ ముఠా ఆ విధంగా కాకుండా అక్రమ మార్గాల్లో చిన్నారుల విక్రయాలను కొనసాగించింది. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌ల నుంచి చిన్నారులను సేకరించారు. తమిళనాడు, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో విక్రయించారు. ఈ కేసుపై పోలీసులు ఇంకా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. చిన్నారుల అక్రమ విక్రయాలకు పాల్పడుతున్న నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

4 కొత్త కార్మిక కోడ్‌లను ఉపసంహరించుకోవాలి

- మే 20న సార్వత్రిక సమ్మె

(ప్రత్యేక ప్రతినిధి/ జనం సాక్షి)

దేశంలోని 10 కేంద్ర కార్మిక సంస్థలు న్యూఢిల్లీలో జాతీయ కార్మికుల సదస్సును నిర్వహించాయి. ఈ సమావేశంలో మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సదస్సు జరిగింది. కొత్త నాలుగు కార్మిక కోడ్‌లను ఉపసంహరించుకోవాలని మరియు ఇతర డిమాండ్లను డిమాండ్ చేస్తూ మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహించాలని నిర్ణయించారు. ఐఎన్‌టియూసి, ఏఐటీయూసీ, సి ఐ టి యూ, ఎచ్ ఎం ఎస్, 10 కేంద్ర కార్మిక సంఘాల అధ్యక్షులు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. కార్మిక సంఘాల ప్రధాన కార్యదర్శులందరూ సమావేశంలో ప్రసంగించారు. కార్మిక వ్యతిరేక కార్పొరేట్ అనుకూల నాలుగు లేబర్ కోడ్ గురించి మాట్లాడారు. మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న కార్పొరేట్ అనుకూల నయా ఉదారవాద ఆర్థిక విధానాలను కూడా వారు విమర్శించారు.ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్లు దోచుకోవడానికి ఎలా అనుమతిస్తుందో ఒకరి తర్వాత ఒకరు వక్తలు వివరించారు. మోడీ ప్రభుత్వం కార్మికుల ట్రేడ్ యూనియన్ హక్కులను తగ్గించడాన్ని ఆయన ఖండించారు. నాలుగు పేజీల తీర్మానాన్ని సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించారు. కార్మిక వ్యతిరేక కార్పొరేట్ అనుకూల నాలుగు కార్మిక కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ/పెట్టుబడి ఉపసంహరణను వెంటనే నిలిపివేయాలని, కనీస వేతనం 26,000 రూపాయలు చెల్లించాలని, కార్మిక సంఘాలతో సదస్సును నిర్వహించాలని చార్టర్ ఆఫ్ డిమాండ్స్ కింద, 2025 మే 20న దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె నిర్వహించాలని సమావేశం ఏకగ్రీవంగా నిర్ణయించింది.

కాంగ్రెస్ అసమర్థతతో రైతులకు ఇబ్బందులు

- రేవంత్ కళ్లు తెపిరిపించేందుకు ఎండిపోయిన వరితో వచ్చాం : కేటీఆర్

హైదరాబాద్, మార్చి19 (జనంసాక్షి) : సీఎం రేవంత్‌రెడ్డి అసమర్థత పాలనతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. రుణమాఫీ కాక, రైతుబంధు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని కేటీఆర్ అన్నారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. గోదావరి, కృష్ణ నదిలో నీళ్ళు సక్రమంగా వాడుకోలేక పంటలు ఎండబెడుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం, రేవంత్ రెడ్డి కళ్ళు తెరిపించేందుకు ఎండిపోయిన వరితో నిరసన తెలుపుతున్నామన్నారు. సకాలంలో వర్షాలు పడ్డాయని.. కానీ ప్రాజెక్టుల్లో నీళ్లు నింపలేదని విమర్శించారు. మేడిగడ్డ ఎండబెట్టి సిగ్గులేకుండా ఇసుక అమ్మకాలు చేస్తోందని ఫైర్ అయ్యారు. 36 శాతం కృష్ణ జాలలు వాడుకోంది గత బీఆర్ఎస్ ప్రభుత్వం అని చెప్పుకొచ్చారు. కిందకి నీళ్లు వదిలి చంద్రబాబు మీద ప్రేమతో ఇక్కడ పంటలు ఎండబెట్టారని ఆరోపించారు. వరి చెళ్ళలో మేకలు గొర్రెలు మేస్తున్నాయన్నారు. దేవాదుల పంపులు ఆరు కోట్లు ఇస్తే నీళ్ళు వదిలే అవకాశం ఉండేదన్నారు. కానీ అందులో కమిషన్ రాదు కాబట్టి అవి ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతోందని వ్యాఖ్యలు చేశారు. కాలం తెచ్చిన కరువు కాదు ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు అంటూ విమర్శలు గుప్పించారు. ఎక్కడెక్కడ లక్షల పంటలు ఎండిపోయాయో ఆ రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. చెరువులు నింపలేని తెలివి తక్కువతనం, పాడైన బ్యారేజ్ రిపేర్ చేయకుండా తెలివి తక్కువతనంతో ప్రభుత్వం సిగ్గులేని చర్యలకు పాల్పడుతోందన్నారు. పంటలు ఎండిపోయిన ప్రాంతాల్లో తాము పర్యటిస్తామన్నారు. ఎకరానికి రూ.25 వేల నష్టపరిహారం ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

మునిగిన 727 కోట్ల సీఎంపిఎఫ్‌పై పార్లమెంటులో ప్రస్తావన

(ప్రత్యేక ప్రతినిధి/ జనం సాక్షి)

దివాన్ హౌజింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ లో మునిగిపోయిన 727.67 కోట్ల సీఎంపిఎఫ్ ఆర్గనైజేషన్ విషయాన్ని పార్లమెంటులో లేవనెత్తారు. మహారాష్ట్రలోని రాంటెక్ పార్లమెంటరీ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ ఎంపీ శ్యామ్‌కుమార్ దౌలత్ బార్వే ఈ అంశాన్ని లేవనెత్తారు. బొగ్గు మంత్రిని ఒక ప్రశ్న అడుగుతూ, "2014-15లో, సీఎంపిఎఫ్ డిఎచ్ ఎఫ్ ఎల్ లో 1390 కోట్లు పెట్టుబడి పెట్టింది. 663 కోట్లు తిరిగి వచ్చాయి. 727 కోట్లు మునిగిపోయాయి. కాగ్ తన నివేదికలో దీని గురించి రాసింది. అయినప్పటికీ, బొగ్గు కార్మికుల కష్టపడి సంపాదించిన డబ్బును ముంచిన సీఎంపిఎఫ్ అధికారులపై ఎటువంటి చర్య తీసుకోలేదు" అని అన్నారు.

ఇదీ కేసు!

నిర్లక్ష్యం కారణంగా డీఎచ్ ఎఫ్ లో సీఎంపిఎఫ్ రూ. 727.67 కోట్లు నష్టపోయింది. డిఎచ్ ఎఫ్ ఎల్ రేటింగ్ క్షీణిస్తున్న నేపథ్యంలో, ఫండ్ మేనేజర్లు మార్చి 2020లో రిడెంప్షన్ నిబంధన కింద పెట్టుబడి పెట్టిన మొత్తాన్ని ఉపసంహరించుకోవడానికి సీఎంపిఎఫ్ నుండి అనుమతి కోరింది. సీఎంపిఎఫ్ కమిషనర్ దీనిని ఎజెండాలో చేర్చిన తర్వాత కూడా, 26 మార్చి 2020న జరగిన బి ఓ టి సమావేశం యొక్క ఎజెండాలో దీనిని చేర్చలేదు. పరిస్థితి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని, సిఎంపిఎఫ్ఓ బిఓటి సమావేశాన్ని పిలవాలని మంత్రిత్వ శాఖకు లేఖ తర్వాత లేఖ రాస్తూనే ఉంది. కానీ సమావేశం పిలవాల్సిన అవసరం లేదని మంత్రిత్వ శాఖ భావించింది. డిసెంబర్ 2020లో బి ఓ టి సమావేశం జరిగింది, డి ఎచ్ ఎఫ్ ఎల్ నుండి డబ్బును ఉపసంహరించుకోవడానికి అనుమతి ఇవ్వబడింది. అప్పటికి డి ఎచ్ ఎఫ్ ఎల్ దివాలా తీసినట్లు ప్రకటించబడింది. కాగ్ తన నివేదికలో దీనిని ప్రస్తావించింది.

ఇప్పటివరకు ఏం జరిగింది?

డబ్బు మునిగిపోయిన విషయం సోషల్ మీడియాలో వైరల్ అయిన తర్వాత, బొగ్గు మంత్రిత్వ శాఖ విజిలెన్స్ దర్యాప్తు నిర్వహించింది. డిసెంబర్ 2023లో జరిగిన బి ఓ టి సమావేశంలో, బి ఓ టి చైర్మన్ కమ్ బొగ్గు కార్యదర్శి దర్యాప్తు పూర్తయిందని, దర్యాప్తులో బాధ్యత నిర్ణయించబడిందని, శిక్షకు సంబంధించి సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్ నుండి సలహా అందిందని చెప్పారు. మంత్రిత్వ శాఖ చర్యలు తీసుకుంటోంది. కానీ ఇప్పటివరకు దోషి ఎవరు, అతనికి ఏ శిక్ష విధించబడిందో ఎవరికీ తెలియదు. దర్యాప్తులో బాధ్యత వహించిన వ్యక్తి తనను శిక్షిస్తే మొత్తం నిజాన్ని బహిరంగంగా వెల్లడిస్తానని బెదిరిస్తున్నాడని వర్గాలు వెల్లడిస్తున్నాయి. ఇందులో ఎంత నిజం ఉందో, రాబోయే కాలంలో మాత్రమే తెలుస్తుంది.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370